ట్రైనెట్ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

సంపుటి:01 సంచిక:86 ఎడిటర్: వెంకటేశ్వర్లు రాపోలు ఆదివారం, నవంబర్ 1, 2026 పేజీలు:12 వెల:10రూ/-

ఖైబర్ పఖ్తుంఖ్వాపై పాక్ సైన్యం కన్ను..

ఢిల్లీ,ట్రైనెట్ న్యూస్: పాకిస్థాన్ సైన్యం అనుసరిస్తున్న కఠిన వైఖరి, ముఖ్యంగా ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లో జరుగుతున్న పరిణామాలు తీవ్ర ఆందోళనలకు దారితీస్తున్నాయి. బలప్రయోగంతోనే తిరుగుబాట్లను అణచివేయవచ్చనే ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ 'హార్డ్-స్టేట్' సిద్ధాంతం ఇప్పుడు ఈ ప్రావిన్స్‌లో పరీక్షకు నిలిచింది. అయితే, ఈ చర్యల వెనుక అసలు లక్ష్యం ప్రావిన్స్‌లోని అపారమైన ఖనిజ సంపదను చేజిక్కించుకోవడమేనని అంతర్జాతీయ నివేదికలు అనుమానం వ్యక్తం చేస్తున్నాయి.'గ్రీక్ సిటీ టైమ్స్' ప్రచురించిన ఒక కథనం ప్రకారం.. ఖైబర్ పఖ్తుంఖ్వాలో ఎన్నికైన ప్రభుత్వాన్ని అకస్మాత్తుగా రద్దు చేసి, ఎమర్జెన్సీ విధించడం వెనుక పెద్ద వ్యూహం ఉందని తెలుస్తోంది. అక్టోబర్ 11న రాజ్యాంగంలోని ఆర్టికల్ 232, 234 కింద అత్యవసర అధికారాలను ఉపయోగించి ఫెడరల్ ప్రభుత్వం ప్రావిన్స్‌లో గవర్నర్ పాలన

ఉక్కుపాదంతో అణిచేస్తాం

- పాఠశాల తరగతి గదిలో విద్యార్థినిపై రంపంతో దాడి చేసిన ఉన్మాది
- ధర్మవరం సమీపంలో నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- ఘటనపై సీఎం చంద్రబాబు, మంత్రులు దిగ్భ్రాంతి, కఠిన చర్యలకు ఆదేశాలు
- "చిన్నారి చెల్లిని క్లాస్ రూములో నెత్తుటి మడుగులో చూశాక కన్నీళ్లు ఆగడం లేదు.

అమరావతి, ట్రైనెట్ న్యూస్:అనంతపురం జిల్లా రాప్తాడులో పదో తరగతి విద్యార్థినిపై జరిగిన అమానుష దాడిపై రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా స్పందించారు. ఈ ఘటన తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని, గుండె బరువెక్కిందని ఆవేదన వ్యక్తం చేశారు. "చిన్నారి చెల్లిని క్లాస్ రూములో నెత్తుటి మడుగులో చూశాక కన్నీళ్లు ఆగడం లేదు. ఉన్మాది ఘాతుకం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది," అని ఆయన అన్నారు. ఆడపిల్లలు, మహిళల భద్రత విషయంలో ప్రభుత్వం ఎలాంటి రాజీ పడబోదని, ఉన్మాదులను ఉక్కుపాదంతో అణిచివేస్తామని లోకేశ్ తీవ్ర స్వరంతో హెచ్చరించారు. మహిళల వైపు కన్నెత్తి చూడాలంటేనే భయపడే వాతావరణం సృష్టిస్తామని ఆయన స్పష్టం చేశారు. పిల్లల భద్రత విషయంలో నిర్లక్ష్యం వహించేవారు ఎంతటివారైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

మిగతాది 2లో

ప్రభుత్వ బ్యాంకును ప్రైవేటుకు అప్పగిస్తారా?

ఐడీబీఐ డీల్‌పై కేటీఆర్ ఫైర్

- బ్యాంకు ఆస్తుల విలువను ఉద్దేశపూర్వకంగా తగ్గిస్తున్నారని ఆరోపణ
- రిజర్వ్ ధర కంటే తక్కువకు బిడ్లు వస్తే నిబంధనలు మార్చడంపై ప్రశ్నలు
- ఉద్యోగుల ఆందోళనలను కేంద్రం ఎందుకు పట్టించుకోవడం లేదని మండిపాటు

అమరావతి, ట్రైనెట్ న్యూస్:ఐడీబీఐ బ్యాంకు ప్రైవేటీకరణ ప్రతిపాదనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలు, బ్యాంకులు జాతి సంపదని, వాటి విలువను ఉద్దేశపూర్వకంగా తక్కువ చేసి అమ్మజూపడంపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పలు కీలక ప్రశ్నలు సంధించారు."ఐడీబీఐ బ్యాంకు విలువను తక్కువగా అంచనా వేస్తున్నారనే నివేదికలు ఆందోళన కలిగిస్తున్నాయి. రిజర్వ్ ధర కంటే తక్కువకు బిడ్లు వచ్చినప్పుడు నిబంధనలు, మదింపు పద్ధతులను ఎందుకు మార్చారు? ఐడీబీఐ ఉద్యోగులు లేవనెత్తుతున్న ఆందోళనలను ఎందుకు పట్టించుకోవడం లేదు?" అని కేటీఆర్ ప్రశ్నించారు. హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రధాన నగరాల్లో బ్యాంకుకు అత్యంత విలువైన భూములు, స్థిరాస్తులు ఉన్నాయని, వాటి విలువను సరిగ్గా లెక్కించారా? లేదా? అని నిలదీశారు. "ప్రతిష్ఠాత్మకమైన ప్రభుత్వ రంగ బ్యాంకును ప్రైవేటుపరం చేసే ముందు కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలకు స్పష్టమైన సమాధానాలు

చనిపోయిన వారి ఓట్లు తొలగించాలా? వద్దా

- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్,ట్రైనెట్ న్యూస్: దేశంలో 13కోట్ల మంది ఓట్లను తొలగించారని చెబుతున్న కాంగ్రెస్.. వాస్తవాలు ఎందుకు చెప్పడంలేదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు. అందులో 2.8 కోట్ల మంది ఓటర్లు చనిపోయారు, వాటిని తొలగించాలా?వద్దా? అని ప్రశ్నించారు. దేశంలో 6.30 కోట్ల ఓటర్లు శాశ్వతంగా వలస వెళ్లారని, ఎక్కడున్నారో తెలియదని.. వాళ్లకు ఎన్నికల సంఘం నోటీసులిచ్చినా స్పందించడం లేదని తెలిపారు. కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉంటే 6.30 కోట్ల ఓటర్ల ఆచూకీ కనిపెట్టి ఆధారాలు సమర్పించాలని డిమాండ్ చేశారు. మరణించిన వాళ్లను, దొంగ ఓట్లను, ఆచూకీ లేని వలస ఓట్లను ఓటర్ జాబితాలో చేర్చాలని కాంగ్రెస్ ధర్నాలు చేస్తోందా? అని కిషన్ రెడ్డి మండిపడ్డారు. పాతబస్తీ, మహేశ్వరం నియోజకవర్గాల్లో 2014కు ముందు పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్ సహా విదేశాల నుంచి అక్రమంగా వలస వచ్చిన వేల మంది ఓట్లున్నాయని, వాటిని తొలగించాలా? వద్దా? ప్రజలే ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 2004లో చనిపోతే ఆయన ఓటు ఇంకా ఉందని, ఆ ఓటును తొలగించాలా వద్దా అని మరో కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. ఓడిపోతే ఈవీఎంలపైనా విష ప్రచారం చేయడం కాంగ్రెస్‌కే చెల్లిందని దుయ్యబట్టారు.

ఏపీకి మరో తుపాను ముప్పు

- ఆగ్నేయ దిశలో 1200 కి.మీ. దూరంలో కేంద్రీకృతం

అమరావతి, ట్రైనెట్ న్యూస్:అర్నబ్ తుపాను నష్టం నుంచి కోలుకోక ముందే ఆంధ్రప్రదేశ్‌కు మరో తుపాను ముప్పు పొంచి ఉంది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా బలపడింది. ఆగ్నేయ బంగాళాఖాతం, అండమాన్ సముద్ర ప్రాంతాల్లో ఇది కేంద్రీకృతమైంది. రానున్న 12 గంటల్లో ఇది తీవ్ర వాయుగుండంగా బలపడే అవకాశముంది. రేపు సాయంత్రానికి తుపానుగా మారి.. ఎల్లుండి సాయంత్రానికి తీర ప్రాంతానికి చేరుకునే అవకాశం ఉందని వాతావరణశాఖ అంచనావేస్తోంది. మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

పలు జిల్లాల్లో భారీ వర్షాలు...

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రస్తుతం శ్రీవిజయపురానికి 330 కి.మీ, నికోబార్‌కు 300 కి.మీ, చెన్నైకి తూర్పు-ఆగ్నేయ దిశలో 1140 కి.మీ, మచిలీపట్నానికి ఆగ్నేయ దిశలో 1200 కి.మీ. దూరంలో కేంద్రీకృతమైంది. దీని ప్రభావంతో వచ్చే మూడు రోజులు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ తెలిపింది. ఆదివారం కృష్ణా, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, మార్కాపురం, నెల్లూరు జిల్లాల్లో అక్కడక్కడ ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు, మిగతా జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. సోమవారం ఏలూరు, పశ్చిమగోదావరి, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, మార్కాపురం, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు, తూర్పుగోదావరి, కోనసీమ, నంద్యాల, కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో కొన్నిచోట్ల భారీ వర్షాలు

మిగతాది 2లో

రాప్తాడు ఘటన.. బాధితురాలి తల్లికి చంద్రబాబు ఫోన్

- పదో తరగతి విద్యార్థినిపై ఉన్మాది దాడి
- విద్యార్థిని తల్లితో ఫోన్‌లో మాట్లాడిన సీఎం చంద్రబాబు
- ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని, ధైర్యంగా ఉండాలని భరోసా
- నిందితుడిని పట్టుకుని కఠినంగా శిక్షిస్తామని హామీ

మిగతాది 2లో

ఆ ప్రచారం నమ్మొద్దు..

- ప్రభుత్వం క్రాప్ హాలిడే ప్రకటించలేదు:

మంత్రి తుమ్మల

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్: తెలంగాణ ప్రభుత్వం క్రాప్ హాలిడే ప్రకటించిందని ప్రచారం జరగుతున్న వేళ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దీనిపై క్లారిటీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి క్రాప్ హాలిడే ప్రకటన చేయలేదని, ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాన్ని రైతులు నమ్మొద్దని స్పష్టం చేశారు. ఎల్‌నినో ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపుతున్న విపత్తు అని పేర్కొన్నారు. ఎల్‌నినో దృష్ట్యా ఆరుతడి పంటల సాగును ప్రోత్సహిస్తున్నట్లు మంత్రి వివరించారు. ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను రాయితీపై అందజేస్తున్నట్టు తెలిపారు. ఆరు నెలలుగా ఎల్‌నినోపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని.. వారు నష్టపోకుండా ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందని చెప్పారు.

నిందితుడిని కఠినంగా శిక్షించాలి

- రాప్తాడులో విద్యార్థినిపై దాడి ఘటనపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర ఆవేదన
- నిందితుడిని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని పోలీసులకు ఆదేశం

మిగతాది 2లో

మిగతాది 2లో

లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న గవర్నర్ దంపతులు..

విద్యుత్ పునరుద్ధరణ పనులకు సిబ్బందిని పంపాలి

- తమిళనాడును కోరిన ఏపీ
- అర్నాబ్ తుపాను నష్టంపై తమిళనాడుకు వివరించిన మంత్రి గొట్టిపాటి రవి

'రెడ్ బుక్' పాలనకే ప్రాధాన్యం:జగన్

రాప్తాడు పాఠశాలలో పదో తరగతి విద్యార్థినిపై కిరాతక దాడి

- రాప్తాడు ఘటనే నిదర్శనం: జగన్
- టీడీపీ పాలనలో శాంతిభద్రతలు పూర్తిగా విఫలమయ్యాయన్న మాజీ సీఎం జగన్

మిగతాది 2లో

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

ఆదివారం, నవంబర్ 1, 2026

www.trinetnews.com

ఉక్కుపాదంతో అణిచేస్తాం

మొదటి పేజీ తరువాయి

అసలేం జరిగిందంటే..

రాప్తాడు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఉదయం ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. ఓ వ్యక్తి నేరుగా పదో తరగతి గదిలోకి ప్రవేశించి, అక్కడ ఉన్న విద్యార్థినిపై చెట్ల కొమ్మలు నరికే రంపంతో విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డాడు. ఈ దాడిలో బాలిక ముఖం, తల, వీపు భాగాల్లో తీవ్ర గాయాలయ్యాయి. ఆమెను రక్షించేందుకు ప్రయత్నించిన మరో విద్యార్థినిపై కూడా దుండగుడు దాడి చేసి గాయపరిచాడు. ఈ ఘటనతో పాఠశాలలో ఒక్కసారిగా భయాందోళనలు నెలకొన్నాయి. ఉపాధ్యాయులు వెంటనే పోలీసులకు సమాచారం అందించి, తీవ్రంగా గాయపడిన బాలికను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

పోలీసుల అదుపులో నిందితుడు

ఘటన జరిగిన వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు నిందితుడి కోసం గాలింపు ముమ్మరం చేశారు. ధర్మవరం వైపు పారిపోతుండగా అతడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు ధర్మవరం మండలానికి చెందిన యువకుడిగా గుర్తించారు. బాధితురాలికి అతను దగ్గరి బంధువేనని స్థానికులు చెబుతున్నారు. వ్యక్తిగత కక్షల కారణంగానే ఈ దాడి జరిగి ఉండవచ్చని పోలీసులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు.
ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆవేదన, దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇది అత్యంత అమానుషమైన చర్య అని పేర్కొన్నారు. బాధితురాలికి మెరుగైన వైద్యం అందించాలని, ఆమె ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.

విద్యుత్ పునరుద్ధరణ పనులకు సిబ్బందిని పంపాలి

మొదటి పేజీ తరువాయి

- ఏపీకి సాయం చేసేందుకు తమిళనాడు సానుకూలత
- సీఎం చంద్రబాబు ఆదేశాలతో తమిళనాడు మంత్రితో మాట్లాడిన గొట్టిపాటి
- ఇప్పటికే తెలంగాణ నుంచి విద్యుత్ సిబ్బంది సాయం పొందుతున్న ఏపీ

అమరావతి, ట్రైనెట్ న్యూస్:'అర్నాబ్' తుపాను ధాటికి కుదేలైన ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ పునరుద్ధరణ పనులను వేగవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముమ్మర చర్యలు చేపట్టింది. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం నుంచి అందుతున్న సహాయానికి తోడు, తాజాగా తమిళనాడు సహకారాన్ని కూడా ఏపీ ప్రభుత్వం కోరింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, తమిళనాడు విద్యుత్ శాఖ మంత్రి సి.టి.ఆర్. నిర్మల్ కుమార్‌తో ఫోన్లో మాట్లాడారు. తుపాను కారణంగా రాష్ట్రంలో, ప్రధానంగా విద్యుత్ రంగానికి సంభవించిన అపార నష్టాన్ని గొట్టిపాటి రవికుమార్ ఈ సందర్భంగా తమిళనాడు మంత్రికి వివరించారు. ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించేందుకు అదనపు సిబ్బంది అవసరముందని పేర్కొన్నారు. ఈ క్లిష్ట సమయంలో తగినంత మంది విద్యుత్ సిబ్బందితో పాటు అవసరమైన పరికరాలను పంపి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మంత్రి గొట్టిపాటి విజ్ఞప్తికి తమిళనాడు మంత్రి నిర్మల్ కుమార్ సానుకూలంగా స్పందించారు.

బాలికపై దాడికి పాల్పడటం అత్యంత దారుణం

- కఠిన చర్యలకు ఆదేశం
- అనంతపురం జిల్లా రాప్తాడులో విద్యార్థినిపై దాడి
- ఘటనపై తీవ్ర ఆవేదన, దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు
- తరగతి గదిలో రంపంతో బాలికపై ఉన్మాది అమానుష దాడి
- నిందితుడిని పట్టుకుని కఠినంగా శిక్షించాలని పోలీసులకు ఆదేశం
- బాధితురాలి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ముఖ్యమంత్రి

అమరావతి, ట్రైనెట్ న్యూస్:అనంతపురం జిల్లా రాప్తాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థినిపై జరిగిన అమానుష దాడి పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి, ఆవేదన వ్యక్తం చేశారు. తరగతి గదిలోనే ఓ ఉన్మాది రంపంతో బాలికపై దాడికి పాల్పడటం అత్యంత దారుణమని అన్నారు. ఈ ఘటన తెలిసిన వెంటనే ఆయన అధికారులతో మాట్లాడారు. దాడిలో తీవ్రంగా గాయపడిన విద్యార్థిని ఆరోగ్య పరిస్థితిని, ఆమెకు అందుతున్న చికిత్స వివరాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. బాధితురాలికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు సూచించారు. ఈ అమానుష ఘటనకు పాల్పడిన నిందితుడిని తక్షణమే అరెస్ట్ చేసి, కఠినంగా శిక్షించాలని పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, నిందితుడికి చట్టపరంగా కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

యాదాద్రి లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న గవర్నర్ దంపతులు..

మొదటి పేజీ తరువాయి

అమరావతి, ట్రైనెట్ న్యూస్:ఆయన సతీమణి జానకి శుక్లా దర్శించుకున్నారు. శ్రీ జనార్దనానంద సరస్వతి స్వామి సంస్కృతి ట్రస్ట్ ఆధ్వర్యంలో అక్టోబర్ 28 నుంచి దేవస్థానంలో తెలంగాణ వేద విద్వన్మహాసభలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి నేడు (శనివారం) గవర్నర్ దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్టపై ఉన్న అతిథి గృహం వద్దకు చేరుకున్న గవర్నర్‌కు మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఘనస్వాగతం పలికారు. అనంతరం గవర్నర్ దంపతులు శ్రీ లక్ష్మీనరసింహస్వామివారిని దర్శించుకోగా.. అర్చకులు వేదమంత్రాలతో వేదాశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి భవానీ శంకర్ స్వామివారి జ్ఞాపికతో పాటు ప్రసాదాలను గవర్నర్‌కు అందజేశారు. అనంతరం దేవస్థానం రూపొందించిన 2027 నూతన వార్షిక క్యాలెండర్‌ను శివ ప్రతాప్ శుక్లా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.దాన కిషోర్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, దేవస్థాన కార్యనిర్వహణాధికారి భవానీ శంకర్, జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్, యాదగిరిగుట్ట దేవస్థానం బోర్డు సభ్యుడు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఏపీకి ఎస్‌బీఐ ఆపన్నహస్తం.. రూ. 5 కోట్ల భారీ విరాళం

- అర్నబ్ తుపాను బాధితుల కోసం ఎస్‌బీఐ భారీ విరాళం
- ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ. 5.01 కోట్లు అందజేత
- సీఎం చంద్రబాబుకు చెక్ అందించిన ఎస్‌బీఐ ప్రతినిధులు
- విరాళంపై ఎస్‌బీఐకి కృతజ్ఞతలు తెలిపిన ముఖ్యమంత్రి

అమరావతి, ట్రైనెట్ న్యూస్:అర్నబ్ తుపాను కారణంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌ను ఆదుకునేందుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) ముందుకు వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సహాయక చర్యలకు తమ వంతు మద్దతుగా ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ. 5 కోట్ల 1 లక్ష రూపాయల భారీ విరాళాన్ని అందించింది. నేడు అమరావతిలోని క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఎస్‌బీఐ ప్రతినిధి బృందం కలిసింది. ఈ సందర్భంగా ఎస్‌బీఐ మేనేజింగ్ డైరెక్టర్ అమర రామ్మోహన్ రావు విరాళానికి సంబంధించిన చెక్కును ముఖ్యమంత్రికి అందజేశారు. తుపాను బాధితులను ఆదుకునేందుకు ఉదారంగా స్పందించి, భారీ విరాళం అందించినందుకు ఎస్‌బీఐ యాజమాన్యానికి సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. సీఎంను కలిసిన వారిలో ఎస్‌బీఐ

ఏపీకి మరో తుపాను ముప్పు

మొదటి పేజీ తరువాయి

కురిసే అవకాశముందని తెలిపారు. మంగళవారం.. విశాఖపట్నం, అనకాపల్లి, విజయనగరం, కర్నూలు, నంద్యాల, కడప, అన్నమయ్య, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ అతిభారీ వర్షాలు, కోనసీమ, కాకినాడ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, మార్కాపురం, ప్రకాశం జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశముందని వెల్లడించారు.

అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష

ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం రేపటికి తుపానుగా బలపడే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ అధికారులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించారు. సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ కేంద్రంలో ఉన్నతాధికారులతో వాతావరణ పరిస్థితులు, ఆర్నబ్ తుపాను అనంతరం కొనసాగుతున్న పునరుద్ధరణ పనులపై సీఎం సమీక్షించారు. మరో తుపాను ప్రభావంతో గుంటూరు దిగువన ఉన్న దక్షిణ కోస్తా జిల్లాలతో పాటు రాయలసీమలో వర్షాలు కురిసే అవకాశముందని అధికారులు తెలిపారు. నవంబరు 2, 3, 4 తేదీల్లో పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే సూచనలున్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని చంద్రబాబు ఆదేశించారు. ఉపగ్రహ చిత్రాలు, డాప్లర్ రాడార్ల ద్వారా తుపాను గమనాన్ని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమీక్షలో ఐటీ కార్యదర్శి కాటమనేని భాస్కర్‌తో పాటు విద్యుత్, విపత్తుల నిర్వహణ శాఖల అధికారులు, వివిధ టెలికాం సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

రాప్తాడు ఘటన.. బాధితురాలి తల్లికి చంద్రబాబు ఫోన్

మొదటి పేజీ తరువాయి

- చికిత్స వివరాలపై ఎమ్మెల్యే పరిటాల సునీతతో సమీక్ష
- గాయపడిన మరో విద్యార్థినికి కూడా మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం

అమరావతి, ట్రైనెట్ న్యూస్:అనంతపురం జిల్లాలోని రాప్తాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్మాది దాడిలో తీవ్రంగా గాయపడిన పదో తరగతి విద్యార్థిని తల్లితో ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోన్‌లో మాట్లాడారు. ఈ కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. నిందితుడిని కఠినంగా శిక్షిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "మీరు ధైర్యంగా ఉండండి. మీ కుమార్తెను కాపాడుకునేందుకు అవసరమైన అన్ని ప్రయత్నాలు చేద్దాం. ప్రభుత్వం మీకు అండగా నిలుస్తుంది" అని భరోసా ఇచ్చారు. ఈ దారుణానికి పాల్పడిన నిందితుడిని తక్షణమే పట్టుకుని చట్ట ప్రకారం కఠినంగా శిక్షిస్తామని ఆయన స్పష్టం చేశారు. అనంతరం, విద్యార్థినికి అందుతున్న వైద్య సేవలు, ఆరోగ్య పరిస్థితిపై ముఖ్యమంత్రి స్థానిక ఎమ్మెల్యే పరిటాల సునీతతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించడంలో ఎలాంటి లోటుపాట్లు ఉండకూడదని సూచించారు. ఇదే ఘటనలో గాయపడిన మరో విద్యార్థినికి కూడా అత్యుత్తమ చికిత్స అందించాలని సంబంధిత అధికారులను సీఎం ఆదేశించారు. పాఠశాలలో జరిగిన ఈ ఘటనపై ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

నిందితుడిని కఠినంగా శిక్షించాలి

మొదటి పేజీ తరువాయి

- బాధితురాలి ఆరోగ్య పరిస్థితిపై అనంతపురం కలెక్టర్‌తో ఆరా
- విద్యార్థిని కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా

అమరావతి, జననాడి:అనంతపురం జిల్లా రాప్తాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థినిపై జరిగిన దాడి ఘటనపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్రంగా స్పందించారు. తరగతి గదిలోకి చొరబడి ఓ ఉన్మాది విద్యార్థినిపై దాడికి పాల్పడటాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన ఆయన, ఇలాంటి అమానుష ఘటనలకు సమాజంలో చోటు లేదని స్పష్టం చేశారు. ఈ ఘటన గురించి తెలిసిన వెంటనే పవన్ కల్యాణ్.. అనంతపురం జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిందితుడిని తక్షణమే అరెస్టు చేసి, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులకు దిశానిర్దేశం చేశారు. బాధితురాలి ఆరోగ్య పరిస్థితి గురించి ఆయన ఆరా తీశారు. దాడిలో గాయపడిన విద్యార్థినికి సాధ్యమైనంత మెరుగైన వైద్య సహాయం అందించాలని అధికారులను ఆదేశించారు. అదే ఘటనలో గాయపడిన మరో విద్యార్థినికి కూడా మెరుగైన చికిత్స అందేలా చూడాలని సూచించారు. బాధితురాలి కుటుంబానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని పవన్ కల్యాణ్ భరోసా ఇచ్చారు. ఈ దారుణ ఘటనపై తక్షణమే స్పందించి, కఠినమైన చర్యలకు ఉపక్రమించాలని ఆయన అధికారులకు స్పష్టం చేశారు.

'రెడ్ బుక్' పాలనకే ప్రాధాన్యం

మొదటి పేజీ తరువాయి

- ఘటనపై విస్తృత దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు, నిందితుడి కోసం గాలింపు

అమరావతి, ట్రైనెట్ న్యూస్:ఆంధ్రప్రదేశ్‌లో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, రాష్ట్రంలో 'జంగిల్ రాజ్' నడుస్తోందని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాప్తాడులో పదో తరగతి విద్యార్థినిపై జరిగిన కిరాతక దాడి ఘటన, టీడీపీ కూటమి పాలనలో నెలకొన్న అరాచక పరిస్థితులకు అద్దం పడుతోందని ఆయన అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. "రాప్తాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, తరగతి గదిలోనే ఒక విద్యార్థినిపై రంపంతో జరిగిన కిరాతక దాడి.. టీడీపీ కూటమి పాలనలో శాంతిభద్రతలు ఎంతగా విఫలమయ్యాయో స్పష్టం చేస్తోంది. ఒక ప్రభుత్వ పాఠశాలలోకి దుండగుడు స్వేచ్ఛగా ఎలా ప్రవేశించి, ఒక బాలికపై ఇంత దారుణంగా దాడి చేయగలిగాడు? విద్యాసంస్థల్లో కూడా పిల్లలకు భద్రత కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది" అని జగన్ పేర్కొన్నారు. బాధితురాలిని కాపాడే ప్రయత్నంలో మరో విద్యార్థిని కూడా గాయపడటం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పాలనను పక్కనపెట్టి, రాజకీయ కక్ష సాధింపులు, 'రెడ్ బుక్' పాలనకే ప్రాధాన్యం ఇస్తోందని, దీనివల్లే నేరస్థులు చట్టమంటే భయం లేకుండా రెచ్చిపోతున్నారని జగన్ ఆరోపించారు. గాయపడిన విద్యార్థినులకు తక్షణమే అత్యుత్తమ వైద్యం అందించాలని, వారి కుటుంబాలకు ప్రభుత్వం ధైర్యం చెప్పాలని డిమాండ్ చేశారు. నిందితుడిని వెంటనే అరెస్ట్ చేసి, పారదర్శక విచారణ ద్వారా కఠినంగా శిక్షించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో భద్రతా ప్రమాణాలపై తక్షణమే సమీక్ష జరపాలని, ఈ ఘటనకు ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేశ్ పూర్తి బాధ్యత వహించాలని జగన్ అన్నారు.

ఘటన వివరాలు, ప్రభుత్వ స్పందన

రాప్తాడులోని ఓ పాఠశాలలో శనివారం ఓ దుండగుడు తరగతి గదిలోకి ప్రవేశించి పదో తరగతి విద్యార్థినిపై ఎలోక్ట్రిక్ రంపంతో దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనలో విద్యార్థిని ముఖం, తల, గొంతు భాగాల్లో తీవ్ర గాయాలయ్యాయి. ఆమె కుడి చేయి దాదాపు తెగిపోయినట్లు సమాచారం. ఆమెను కాపాడబోయిన మరో విద్యార్థిని కూడా తీవ్రంగా గాయపడింది. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండటంతో, వారిని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి అత్యవసర చికిత్స అందిస్తున్నారు. మరోవైపు, ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధితురాలి ఆరోగ్య పరిస్థితిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆమె కోలుకునే ప్రక్రియను స్వయంగా పర్యవేక్షిస్తున్నానని, అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని వైద్య బృందాన్ని ఆదేశించానని తెలిపారు. "ఈ ఘాతుకానికి పాల్పడిన మృగాడిని పట్టుకుని, చట్టపరంగా కఠిన శిక్ష పడేలా చూడాలని పోలీసులను ఆదేశించాను" అని చంద్రబాబు స్పష్టం చేశారు. అనంతరం ఆయన బాధితురాలి తల్లితో ఫోన్‌లో మాట్లాడి ధైర్యం చెప్పారు. నిందితుడిని కఠినంగా శిక్షిస్తామని, ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గాయపడిన మరో విద్యార్థిని ఆరోగ్య పరిస్థితి గురించి కూడా ఆయన ఆరా తీశారు. ఈ ఘటనను నారా లోకేశ్ కూడా తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనపై పోలీసులు విస్తృత స్థాయి దర్యాప్తు ప్రారంభించారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

ఆదివారం , నవంబర్ ,01, 2026

www.trinetnews.com

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యతా దినోత్సవం

నల్లగొండ జిల్లా ఇన్‌చార్జ్: విశ్వనాథ్

హాలియా: భారతదేశ ఉక్కు మనిషి, స్వాతంత్ర్య సమరయోధుడు, దేశ తొలి ఉప ప్రధానమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని హాలియా మున్సిపల్ కార్యాలయంలో రాష్ట్రీయ ఏక్తా దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్ సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జాతీయ ఐక్యత, సమగ్రత, సమైక్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, పటేల్ చూపిన మార్గంలో నడుస్తామని ప్రతిజ్ఞ చేశారు.

దేశ ఐక్యత, సమగ్రత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన

సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చేరుపల్లి ముత్యాలు, బొంగరాల యేసురాజు, దీపావత్ ప్రసాద్ నాయక్, కౌన్సిలర్ల సలహాదారులు చిట్టిపోలు కరుణాసాగర్, ఎడవల్లి రంజిత్, కోఆప్షన్ సభ్యులు వర్కాల శేఖర్ రెడ్డి, ఎండీ రషీద్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ చేయించిన కేంద్ర మంత్రి జేపీ నడ్డా

సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 31:

సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని జాతీయ ఐక్యతా దినోత్సవం సందర్భంగా కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జేపీ నడ్డా అధికారులతో జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ చేయించారు. న్యూఢిల్లీలోని కర్తవ్య భవన్--1లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖతోపాటు రసాయనాలు, ఎరువుల మంత్రిత్వ శాఖకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

దేశ సమైక్యతకు, సమగ్రతకు సర్దార్ వల్లభభాయ్ పటేల్ అందించిన విశిష్ట సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. దేశ ఐక్యత, సమగ్రత, భద్రతను కాపాడేందుకు కట్టుబడి ఉంటామని అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. దేశ ఏకీకరణలో పటేల్ పోషించిన పాత్ర తరతరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని కార్యక్రమం చాటిచెప్పింది.

ఈ కార్యక్రమంలో ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి పుణ్య సలిలా శ్రీవాస్తవ, ఎరువుల శాఖ కార్యదర్శి రజత్ కుమార్ మిశ్రా, రసాయనాలు, పెట్రోకెమికల్స్ శాఖ కార్యదర్శి తేజ్‌వీర్ సింగ్, ఆరోగ్య పరిశోధన శాఖ కార్యదర్శి,

భారత వైద్య పరిశోధన మండలి డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాజీవ్ బహల్, ఆరోగ్య సేవల డైరెక్టర్ జనరల్ డాక్టర్ లవ్‌నీష్ జి. కృష్ణ, జాతీయ ఆరోగ్య ప్రాధికార సంస్థ సీఈవో సునీల్ కుమార్ బర్న్‌వాల్‌తోపాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

సర్దార్ వల్లభభాయ్ పటేల్ సేవలకు గుర్తుగా ప్రతి ఏడాది అక్టోబర్ 31న జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. దేశ ప్రజల్లో ఐక్యత, సంఘీభావాన్ని పెంపొందించడంతోపాటు జాతీయ సమగ్రత పరిరక్షణలో ప్రతి ఒక్కరి బాధ్యతను గుర్తుచేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం.

భారత్ పర్వ్‌లో సీసీఐసీ పెవిలియన్‌ను సందర్శించిన ప్రధాని

భారతీయ చేనేత, హస్తకళా వైభవాన్ని చాటుతున్న ప్రదర్శన

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 31:

గుజరాత్‌లోని కేవడియా ఏక్తా నగర్‌లో జరుగుతున్న భారత్ పర్వ్--2026లో ఏర్పాటు చేసిన సెంట్రల్ కాటేజ్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (సీసీఐసీ) పెవిలియన్‌ను ప్రధానమంత్రి అక్టోబర్ 30న సందర్శించారు. కేంద్ర జౌళి మంత్రిత్వ శాఖ పరిధిలోని ప్రభుత్వ రంగ సంస్థ సీసీఐసీ ఈ ప్రదర్శనలో భారతీయ చేనేత, హస్తకళల గొప్ప వారసత్వాన్ని పరిచయం చేస్తోంది.

సంప్రదాయ కళలను ప్రోత్సహించడంలో సంస్థ ప్రస్థానం, కళాకారులు, చేనేత కార్మికులతో కొనసాగిస్తున్న సుదీర్ఘ అనుబంధాన్ని ప్రధానికి తెలియజేసేందుకు ఈ సందర్శన అవకాశంకల్పించింది.కళాకారు ఉత్పత్తులకు మెరుగైన మార్కెట్ సదుపాయాలు, స్థిరమైన జీవనోపాధి అవకాశాలు కల్పించేందుకు చేపడుతున్న కార్యక్రమాలను పెవిలియన్‌లో ప్రదర్శిస్తున్నారు.

'వోకల్ ఫర్ లోకల్', 'లోకల్ టు గ్లోబల్' లక్ష్యాలకు అనుగుణంగా దేశీయ సంప్రదాయ కళా ఉత్పత్తులను విస్తృతమైన దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లకు చేరువ చేసేందుకు సీసీఐసీ కృషి చేస్తోంది. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన కళాకారుల నైపుణ్యం, సృజనాత్మకతను ప్రతిబింబించే చేనేత వస్త్రాలు, చేతితో రూపొందించిన విభిన్న ఉత్పత్తులు సందర్శకులకు భారతీయ కళా వైవిధ్యాన్ని పరిచయం చేస్తున్నాయి.

ప్రధాని సందర్శన సందర్భంగా సీసీఐసీ మేనేజింగ్ డైరెక్టర్ బిమల్ గోపాలాచారి, సంస్థ అధికారులు, కళాకారులు, చేనేత కార్మికులు పెవిలియన్‌లో ఉన్నారు. గుజరాత్‌కు చెందిన కళాకారులు అగేట్ రాళ్లు, అర్ధ విలువైన రాళ్లతో రూపొందించే సంప్రదాయ కళాకృతులు, సునిశితమైన అప్లికే పనితనాన్ని ప్రదర్శిస్తున్నారు.భారతీయ సంస్కృతి, స్థానిక కళారూపాల సౌందర్యాన్ని చాటడంతోపాటు వాటిని రూపొందించే కళాకారులకు విస్తృత గుర్తింపు, మార్కెట్ అవకాశాలు కల్పించే వేదికగా ఈ పెవిలియన్ నిలుస్తోంది.

సర్దార్ పటేల్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నివాళి

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 31:

సర్దార్ వల్లభభాయ్ పటేల్ 151వ జయంతిని పురస్కరించుకుని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శనివారం ఆయనకు పుష్పాంజలి ఘటించారు. రాష్ట్రపతి భవన్‌లో పటేల్‌కు పూలు సమర్పించి నివాళులర్పించారు. అంతకుముందు న్యూఢిల్లీలోని సర్దార్ పటేల్ చౌక్‌ను రాష్ట్రపతి సందర్శించారు. అక్కడి సర్దార్ వల్లభభాయ్ పటేల్ విగ్రహానికి పుష్పాంజలి సమర్పించి గౌరవ నివాళు లర్పించారు.

ఐక్యతకు యోగా.. ఆరోగ్య భారత్‌కు బాట

'యోగా ఫర్ యూనిటీ' సందేశాన్ని ప్రోత్సహిస్తున్న ఆయుష్ మంత్రిత్వ శాఖ

నిత్య సాధనకు 'యోగా 365'తో ప్రోత్సాహం

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 31:

సర్దార్ వల్లభభాయ్ పటేల్ 151వ జయంతిని పురస్కరించుకుని జాతీయ ఐక్యతా దినోత్సవం సందర్భంగా కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ 'యోగా ఫర్ యూనిటీ' సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళుతోంది. జాతీయ సమైక్యత, సామాజిక సామరస్యం, సమష్టి శ్రేయస్సును పెంపొందించడంలో యోగా పాత్రను తెలియజేస్తూ ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తోంది. 'యోగా 365' కార్యక్రమంతో అనుసంధానించిన ఈ ప్రచారం ద్వారా యోగాను ప్రజల దైనందిన జీవితంలో భాగం చేయాలని మంత్రిత్వ శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. ఆరోగ్యం పట్ల ఉమ్మడి బాధ్యతను పెంపొందించడంతోపాటు కలిసికట్టుగా జీవించే స్ఫూర్తిని బలోపేతం చేయనుంది. దేశవ్యాప్తంగా తన పరిధిలోని యోగా, ప్రకృతి చికిత్స సంస్థలు ఈ సందేశాన్ని సమాజంలోని అన్ని వర్గాలకు చేరవేసే కార్యక్రమాలు చేపట్టాలని ప్రోత్సహిస్తోంది.

కేంద్ర ఆయుష్ శాఖ సహాయ మంత్రి స్వతంత్ర హోదా, ఆరోగ్య--కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి ప్రతాప్‌రావు జాధవ్ మాట్లాడుతూ.. సర్దార్ వల్లభభాయ్ పటేల్ తన దూరదృష్టి, దృఢ సంకల్పంతో దేశాన్ని ఏకం చేశారని పేర్కొన్నారు. సమష్టి కార్యాచరణ ద్వారా ఆయన ఐక్యతా సందేశాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. వయస్సు, ప్రాంతం, నేపథ్య భేదాలకు అతీతంగా యోగా ప్రజలను ఒక్కటిగా కలుపుతుందని, శారీరక--మానసిక ఆరోగ్యానికి దోహదపడుతుందని తెలిపారు. ప్రతి పౌరుడు నిత్యం యోగా సాధన చేసి ఆరోగ్యవంతమైన, ఐక్య భారత నిర్మాణంలో భాగస్వామి కావాలని కోరారు.

ఆయుష్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి వైద్య రాజేశ్ కొటేచా మాట్లాడుతూ.. శారీరక, మానసిక శ్రేయస్సును మెరుగుపరచుకునేందుకు యోగా సులభమైన, అందరికీ అందుబాటులో ఉండే సాధనమని అన్నారు. వ్యక్తులు, సమాజాల మధ్య అనుబంధాన్ని పెంపొందించడంలోనూ ఇది ఉపయోగపడుతుందని వివరించారు. ఏడాది పొడవునా యోగా సాధనను ప్రోత్సహించే 'యోగా 365' ద్వారా వ్యాధి నివారణకు తోడ్పడే ఆరోగ్య అలవాట్లను రోజువారీ జీవితంలో భాగం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.

యోగా సాధనను ప్రత్యేక రోజులు, వేడుకలకే పరిమితం చేయకుండా నిరంతర అలవాటుగా కొనసాగించాలని ఈ ప్రచారం సూచిస్తోంది. సామూహిక యోగా కార్యక్రమాలు, ప్రజల భాగస్వామ్యం ద్వారా జాతీయ ఐక్యతా స్ఫూర్తిని ఆరోగ్యకర జీవన విధానంతో అనుసంధానించనున్నారు. ఇందులో భాగంగా క్రమం తప్పకుండా యోగా సాధన, దాని ప్రయోజనాలపై అవగాహన, సామాజిక భాగస్వామ్యాన్ని పెంచే కార్యక్రమాల నిర్వహణకు ఆయుష్ సంస్థలను ప్రోత్సహిస్తున్నారు.

పటేల్ ఆకాంక్షించిన జాతీయ సమైక్యతా స్ఫూర్తిని కొనసాగిస్తూ, ఆరోగ్యకర జీవనం, సమష్టి శ్రేయస్సు కోసం యోగాను ప్రజలకు మరింత చేరువ చేయాలన్న తమ నిబద్ధతను ఆయుష్ మంత్రిత్వ శాఖ పునరుద్ఘాటించింది.

చీడకు 'కంది'పోకుండా రైతులు జాగ్రత్తవహించాలి

పంట మొగ్గ దశ నుండే రైతులు అప్రమత్తం కావాలి!

-సమగ్ర చీడపీడల యాజమాన్యంతోనే అధిక దిగుబడులు

యాదాద్రి భువనగిరి, అక్టోబరు31/ట్రైనెట్ న్యూస్:

వాతావరణ పరిస్థితుల్లో మార్పులు, ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతంలోటు నేపథ్యంలో ఈ వానాకాలంలో వ్యవసాయశాఖ క్షేత్రస్థాయిలో ఆరుతడి పంటల సాగుపై రైతులకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది, ప్రభుత్వం జాతీయ ఆహార భద్రతా పథకం ద్వారా డబ్ల్యు.ఆర్.జిఇ -255, పి.ఆర్.జి-176 కంది విత్తనాలను రైతులకు సబ్సిడీపై ఇవ్వడం జరిగింది. తదనుగుణంగా కొంత వరకు రైతులు కంది సాగుకు మొగ్గు చూపారు. ప్రస్తుతం కంది పంట మొగ్గ నుండి పూత దశకు చేరుకుంటుండటంతో రైతులు చీడపీడల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలి. ఈ దశ నుంచి పూత, కాయల అభివృద్ధి దశ వరకు పంటను క్రమం తప్పకుండా పరిశీలిస్తూ, పురుగుల ఉనికిని ముందుగానే గుర్తించి తగిన చర్యలు చేపడితే దిగుబడి నష్టాలను తగ్గించుకోవచ్చని వ్యవసాయ విస్తరణ అధికారులు ముప్పిడి అశోక్ కుమార్,బి రాజశేఖర్ లు తెలిపారు.

క్రమంతప్పకుండా పర్యావేక్షణ అవసరం: కంది పంటలో మొగ్గ, పూత, కాయల దశలు అత్యంత కీలకమైనవి. ముఖ్యంగా కందిలో మారుకా మచ్చల పురుగు, శనగ పచ్చ పురుగు, కాయ ఈగ వంటి చీడలు పంట దిగుబడిపై ప్రభావం చూపుతాయి. మొగ్గలు, పూతలను పురుగులు ఆశించడం ప్రారంభిస్తే కాయలు ఏర్పడే సమయంలో నష్టం మరింత పెరిగే అవకాశం ఉంది. అందువల్ల రైతులు వారానికి కనీసం రెండుసార్లు పొలాన్ని పరిశీలిస్తూ మొగ్గలు, ఆకులు, పూత, లేత కాయలపై పురుగుల లక్షణాలను గమనించాలి.

మారుకా మచ్చల పురుగుతో మొగ్గలు,పూతకు నష్టం :

దీనినే బూజు పురుగు అని అంటారు,సరియైన సమయంలో నివారణ చర్యలు చేపట్టకపోతే దీనివలన సుమారు 80% దిగుబడి నష్టపోయే ప్రమాదం ఉంది.ఈ పురుగు లార్వాలు మొగ్గలు, పూతలను ఒకదానితో ఒకటి కలిపి జాలంలా అల్లి లోపల ఉండి తింటాయి. పూతలు అతుక్కొని ఎండిపోవడం, మొగ్గలు దెబ్బతినడం దీని ప్రధాన లక్షణాలు.పూత ప్రారంభ దశలోనే వేపనూనే ఏ5మీ.లి/లీ నీటికి కలిపి పిచికారీ చేసుకోవడం వలన రెక్కలపురుగు గుడ్లను పెట్టకుండా నివారించవచ్చు. చీడ లార్వాలు కనిపించినట్లయితే వెంటనే

క్లోరిపైరిపాస్‌ఏ2.5మీ.లి లేదా ఎసిఫెట్‌ఏ1.5గ్రా లీ.నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి. ఒకవేళ పురుగు ఉధృతి అధికంగా ఉన్నట్లయితే వెంటనే స్పైనోసాడ్‌ఏ0.3 మీ.లి లేదా ఇమామేక్టిన్ బెంజోయేట్ ఏ0.4గ్రా క్లోరాంట్రానిలిప్రోల్ ఏ0.3 మీ.లి లేదా ల్యాండా సైహలోత్రిన్‌ఏ1.0 మీ.లి ఒక లీటర్ నీటికి కలిపి పిచికారీ చెయాలి.

శనగ పచ్చ పురుగుతో కాయ తొలిచే ప్రమాదం :

శనగ పచ్చ పురుగు కంది పూత, లేత కాయల దశలో తీవ్ర నష్టం కలిగించగలదు. చిన్న లార్వాలు పూతను తినగా, పెరిగిన లార్వాలు కాయలకు రంధ్రాలు చేసి లోపలి గింజలను తింటాయి. పంటలో గుడ్లు, లార్వాల ఉనికిని గుర్తిస్తూ పర్యవేక్షణ చేయాలి. పురుగుల సహజ శత్రువులను కాపాడటం, ఎకరాకు 12-15 పక్షి స్థావరాలను ఏర్పాటు చేయడం,10-12 లింగాకర్షక బుట్టలతో పురుగుల ఉనికిని పర్యవేక్షించడం వంటి చర్యలు చేపట్టాలి.ఉధృతి ఎక్కువ ఉన్నపుడు క్లోరాంట్రానిలిప్రోల్ ఏ60మీ.లి లేదా స్పైనోసాడ్ ఏ60మీ.లి/ఎకరా ఏదోఒకటి పిచికారీ చెయ్యాలి.

కాయ ఈగతో గింజల నాణ్యతకు దెబ్బ :

కాయ ఈగ ఎక్కువగా దీర్ఘకాలిక రకాలను సాగుచేస్తున్నప్పుడు,బెట్ట పరిస్థితుల్లో ఉధృతి ఎక్కువ ఉంటుంది.కాయ ఈగ ఆశించినప్పుడు దాని లార్వాలు కాయల లోపలికి చేరి గింజలను దెబ్బతీస్తాయి. కావున పిందే దశలోనే వేపనూనెఏ5మీ.లి/లి నీటికి కలిపి పిచికారీ చేసుకున్నట్లయితే తల్లి పురుగులు గుడ్లుపెట్టకుండా నివారించవచ్చు.దీని నివారణకు గింజగట్టిపడే దశలో ప్రొఫినోఫాస్‌ఏ2.0మీ.లి లేదా ఎసిఫెట్ ఏ 1.5 గ్రా/లి లేదా డైనో టెఫ్యురాన్ ఏ0.2మీ.లి/లి నీటికి కలిపి 15 రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారీ చేసుకుంటే నష్టాన్ని తగ్గించవచ్చు.

సమగ్ర యాజమాన్యమే పంట దిగుబడికి శ్రీరామరక్ష:

రైతులు చేనులో చీడపురుగుల గుడ్లు,లార్వాలను గుర్తించి నాశనం చేయాలి,అలాగే ఎకరాకు 12--15 పక్షి స్థావరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా పక్షులు పురుగుల గుడ్లు,లార్వాలు తినడం ద్వారా వాటి ఉధృతి/నష్టశాతంను కొంతవరకు తగ్గించుకోవచ్చు. అలాగే ఎకరాకు 10--12 లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేయడం ద్వారా పురుగుల ఉనికిని గమనించవచ్చు,బుట్టల్లో చిక్కే పురుగుల సంఖ్య,పంట చీడ నష్టం ఆర్థిక పరిమిత స్థాయి దాటినా తరువాతే రసాయన మందులు పిచికారీ చేసుకోవాలి.

ముగింపు:

ప్రస్తుతం మొగ్గదశ నుండి పూత దశలో ఉన్న కంది పంటలో చీడపీడలపై ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటునే, మొగ్గదశలో మరియు కాయ అభివృద్ధి దశలో రైతులు చేనుకి తగిన తేమ ఉండేలా తడులు ఇవ్వాలి,ఎట్టి పరిస్థితుల్లో పుతాదశలో అధిక తడులు ఇవ్వకూడదు,నేలలోని అధిక తేమ కారణంగా పూత రాలిపోయే ప్రమాదం ఉంది. రైతులు స్థానిక వ్యవసాయ అధికారులను సంప్రదించి పురుగు లక్షణాలకు అనుగుణంగా సిఫారసులు పొందాలి. సరైన సమయంలో తీసుకునే జాగ్రత్తలే కంది పంటలో పెట్టుబడిని కాపాడి, మెరుగైన దిగుబడికి బాటలు వేస్తాయి.

గవర్నర్ శివప్రతాప్ శుక్లా యాదగిరిగుట్ట పర్యటన సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్

యాదాద్రి భువనగిరి, అక్టోబరు31/ట్రైనెట్ న్యూస్:

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానాన్ని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న గవర్నర్ కి ఆలయ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు.ముందుగా గవర్నర్ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని వేద పాఠశాలను సందర్శించి, అక్కడ నిర్వహించిన 26వ వేద విద్వన్మహాసభల్లో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం భోజనం స్వీకరించి తిరుగు ప్రయాణమయ్యారు.గవర్నర్ పర్యటన నేపథ్యంలో జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ ప్రోటోకాల్ నిబంధనలకు అనుగుణంగా పర్యటన ప్రారంభం నుంచి ముగిసే వరకు పటిష్టమైన పోలీసు బందోబస్తు, భద్రతా ఏర్పాట్లు

పర్యవేక్షించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు అధికారులు, సిబ్బందికి తగిన సూచనలు చేస్తూ బందోబస్తు నిర్వహించారు.ఈ పర్యటనలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, దేవాదాయ శాఖ కమిషనర్ ఎం. హనుమంతరావు, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఐఏఎస్,ఆలయ ఈఓ భవానీ

శంకర్,అదనపు ఎస్పీ లక్ష్మినారాయణ,వినోద్ కుమార్ డీఎస్పీలు శ్రీనివాస్ నాయుడు, సురేష్, ప్రసాద్,సీఐలు, ఆర్ఐలు,ఎస్ఐలు ఇతరపోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.గవర్నర్ పర్యటన ప్రశాంతంగా, సజావుగా ముగిసేలా యాదాద్రి భువనగిరి జిల్లా పోలీస్ శాఖ సమన్వయంతో బందోబస్తు విధులు నిర్వహించింది.

490 మంది సిబ్బందికి 'కేంద్రీయ గృహమంత్రి దక్షతా పతకం'
విధుల్లో అత్యుత్తమ ప్రతిభకు గుర్తింపు

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 31:
విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, కేంద్ర సాయుధ పోలీసు బలగాలు, కేంద్ర పోలీసు సంస్థలకు చెందిన 490 మంది సిబ్బందికి 2026 సంవత్సరానికి 'కేంద్రీయ గృహమంత్రి దక్షతా పతకం' ప్రకటించారు. సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని ఈ పురస్కారాలను వెల్లడించారు. అధికారులు, సిబ్బంది అందించిన విశిష్ట సేవలను గుర్తించడం, వృత్తిపరమైన ఉన్నత ప్రమాణాలను ప్రోత్సహించడం, వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడం ఈ పతకం ప్రధాన ఉద్దేశం. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, కేంద్ర హోం, సహకార శాఖల మంత్రి అమిత్ షా మార్గదర్శకత్వంలో ప్రవేశపెట్టిన ఈ పురస్కారం పోలీసు సిబ్బందికి మరింత ప్రోత్సాహాన్ని అందిస్తుందని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పేర్కొంది.
కేంద్ర హోం మంత్రిత్వ శాఖ 2024 ఫిబ్రవరి 1న జారీ చేసిన నోటిఫికేషన్ ద్వారా ఈ పతకాన్ని ఏర్పాటు చేసింది. ప్రత్యేక ఆపరేషన్లలో అత్యుత్తమ పనితీరు, దర్యాప్తులో విశిష్ట సేవలు, అసాధారణ ప్రతిభ, ధైర్యసాహసాలతో కూడిన నిఘా సేవలు, ఫోరెన్సిక్ సైన్స్ రంగంలో ప్రభుత్వ శాస్త్రవేత్తలు చేసిన ప్రతిభావంతమైన కృషికి గుర్తింపుగా దీనిని ప్రదానం చేస్తారు.
రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పోలీసు బలగాలు, భద్రతా సంస్థలు, నిఘా విభాగాలు, ప్రత్యేక శాఖలు, కేంద్ర పోలీసు సంస్థలు, కేంద్ర సాయుధ పోలీసు బలగాలు, నేషనల్ సెక్యూరిటీ గార్డ్, అసోం రైఫిల్స్‌తోపాటు కేంద్ర, రాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంతాల ఫోరెన్సిక్ సైన్స్ విభాగాల్లో సేవలందించే వారికి ఈ పురస్కారం అందజేస్తారు.
ప్రతి ఏడాది అక్టోబర్ 31న సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి సందర్భంగా 'కేంద్రీయ గృహమంత్రి దక్షతా పతకం' విజేతలను ప్రకటిస్తారు.

మిజోరంలో గ్రామీణ రహదారులకు రూ.710.40 కోట్లు
509.54 కిలోమీటర్ల మేర 45 పనులకు ఆమోదం

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 31:
మిజోరంలో గ్రామీణ రవాణా అనుసంధానాన్ని మెరుగుపరిచేందుకు ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన--4 (పీఎంజీఎస్‌వై--4) కింద 45 రహదారి పనులకు కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. 2026--27 ఆర్థిక సంవత్సరానికి తొలి విడతలో భాగంగా రూ.710.40 కోట్ల అంచనా వ్యయంతో 509.54 కిలోమీటర్ల మేర ఈ పనులు చేపట్టనున్నారు.
ఈ ప్రాజెక్టుల ద్వారా 48 జనావాసాలకు తొలిసారిగా అన్ని కాలాల్లో రాకపోకలకు అనువైన రహదారి సౌకర్యం అందుబాటులోకి రానుంది. ఆయా ప్రాంతాల ప్రజలు పాఠశాలలు, ఆసుపత్రులు, గ్రామీణ మార్కెట్లు వంటి అత్యవసర సేవలను సులభంగా చేరుకునేందుకు ఈ రహదారులు దోహదపడనున్నాయి. స్థానిక ప్రజల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి తోడ్పడటంతోపాటు వికసిత భారత్ లక్ష్య సాధనకు ఊతమివ్వనున్నాయి.
తాజా ఆమోదాలకు అదనంగా, పీఎంజీఎస్‌వై కింద మిజోరంలో ఇప్పటికే రూ.3,412 కోట్ల వ్యయంతో 4,935 కిలోమీటర్ల మేర 367 రహదారి పనులు, ఏడు వంతెనలు మంజూరయ్యాయి.

మాజీ ప్రధాని ఇందిరా గాంధీ కి నివాళులు
అర్పించిన సీఎం రేవంత్ రెడ్డి

ఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 31:
మాజీ ప్రధాని, భారతరత్న ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా న్యూఢిల్లీలో "శక్తి స్థల్" వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. ఏఐసీసీ అగ్రనాయకులు సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్ తో కలిసి "శక్తి స్థల్" సీఎం వద్ద నివాళులు
నివాళులు అర్పించారు.

హెల్పింగ్ హాండ్స్ నూతన కార్యవర్గం ఎన్నిక
- అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జె.దేవేందర్ (ప్రేమ్)

ట్రైనెట్ న్యూస్, హైదరాబాద్ అక్టోబర్ 31 :
తెలంగాణ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయీస్ హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ (బాజూబాజుఎనూ-చారిటీ) వార్షిక సర్వసభ్య సమావేశం శనివారం అసోసియేషన్ అధ్యక్షులు గాయక్వాడ్ తులసిదాస్ మాంగ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జె.దేవేందర్ (ప్రేమ్) గత ఐదు సంవత్సరాల కాలంలో చేపట్టిన అసోసియేషన్ సేవా కార్యకలాపాలు మరియు ఆర్థిక అంశాలకు సంబంధించిన సమగ్ర నివేదికను సభ్యుల ముందుంచారు. అనంతరం సభ్యులందరూ వివిధ అంశాలపై చర్చించి, ఏకగ్రీవంగా తదుపరి మూడు సంవత్సరాల కాలానికి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గం – అధ్యక్షులు: గాయక్వాడ్ తులసిదాస్ మాంగ్, ఉపాధ్యక్షులు: సి.హెచ్.గంగలక్ష్మి, ప్రధాన కార్యదర్శి: జె.ప్రేమ్ (దేవేందర్), సంయుక్త కార్యదర్శి: ఎం.సూరజ్ బిన్ని, కోశాధికారి: బి.గుణవంత్ రావ్, కార్యవర్గ సభ్యులు: కె.శైలజ, పి.సందీప్ కుమార్. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం మాట్లాడుతూ, సామాజిక బాధ్యతతో హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ ఆశయాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. సభ్యుల సహకారంతో అసోసియేషన్‌ను మరింత బలోపేతం చేసి, సేవా కార్యక్రమాల్లో ఆదర్శంగా నిలిపేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమం
ఆత్మకూరు(ఎం)క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి బి రాజశేఖర్

యాదాద్రి భువనగిరి, అక్టోబరు31/ట్రైనెట్ న్యూస్:
రైతులకు నేల సంరక్షణ, నీటి సంరక్షణ, వాతావరణ మార్పులను తట్టుకునే వ్యవసాయ పద్ధతులు, సుస్థిర వ్యవసాయంపై అవగాహన కల్పించేందుకు "ఖేత్ బచావో అభియాన్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యంగా ప్రస్తుతం నెలకొన్న ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రస్తుత మరియు భవిష్యత్ తరాల కోసం వ్యవసాయ భూములను సంరక్షించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. పంట అవశేషాలను కాల్చకుండా, దున్నడం ద్వారా నేలలో కలపాలని సూచించారు. దీనివల్ల నేలలో సేంద్రియ కర్బనం పెరిగి, భూసారం మెరుగుపడుతుందని వివరించారు. పచ్చిరొట్ట ఎరువుల వినియోగం, ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని సూచించారు.ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి భూసార పరీక్షలు చేయించుకుని సమతుల్య ఎరువుల యాజమాన్యాన్ని పాటించాలని

సూచించారు.
2 రైతులకు ఉద్యాన పంటల సాగు, పంటల యాజమాన్య పద్ధతులు మరియు ప్రభుత్వ పథకాల గురించి అవగాహన కల్పించడం.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్, ఎంపిడిఓ జె రాములు నాయక్,ఎంపీఓ నారగోని శ్యామ్ కుమార్ గౌడ్,ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ,విబి జీ రామ్ జీ ఏపీఓ రమేష్ గౌడ్,ఏఈఓ వేణు,పంచాయతీ సెక్రటరీ శేఖర్, రైతులు పాల్గొన్నారు.

స్వయం సమృద్ధ పంచాయతీల నిర్మాణానికి సమష్టి కృషి
పంచాయతీ స్థలాల్లో ఈవీ చార్జింగ్, బ్యాటరీ మార్పిడి కేంద్రాలు

-ప్రజా ప్రణాళిక ప్రచారంపై జాతీయ కార్యశాలలో కేంద్ర మంత్రి లలన్ సింగ్ పిలుపు

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 31:
'ఆత్మనిర్భర్ పంచాయతీలు', 'వికసిత పంచాయతీలు' సాధించేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు సమష్టిగా కృషి చేయాలని కేంద్ర పంచాయతీరాజ్, మత్స్య, పశుసంవర్ధక, పాడిపరిశ్రమల శాఖల మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ అలియాస్ లలన్ సింగ్ పిలుపునిచ్చారు. కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అక్టోబర్ 30న న్యూఢిల్లీలో నిర్వహించిన ప్రజా ప్రణాళిక ప్రచారం (పీపీసీ) 2026--27 జాతీయ కార్యశాలలో ఆయన ప్రసంగించారు. దేశవ్యాప్తంగా 400 మందికిపైగా ప్రతినిధులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో పీపీసీ ఆంగ్ల, హిందీ సమాచార పుస్తకాలను విడుదల చేశారు.
వికసిత భారత్ లక్ష్యానికి అనుగుణంగా స్థానిక పాలనలో మార్పులు తీసుకువచ్చేందుకు ఉద్దేశించిన ప్రధానమంత్రి వికసిత గ్రామ స్వరాజ్ యోజనకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని మంత్రి వెల్లడించారు. ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచడం, గ్రామస్థాయిలో చర్చలను ప్రోత్సహించడం, కేంద్ర--రాష్ట్ర పథకాలను ఉమ్మడి డిజిటల్ వేదిక ద్వారా అనుసంధానించడం, గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలను సకాలంలో రూపొందించడం ఈ పథకం ప్రధాన లక్ష్యాలని వివరించారు.
గ్రామసభలు విశ్వాసంతో ప్రణాళికలు రూపొందించినప్పుడు, సొంత ఆదాయ వనరులు పెరిగినప్పుడు, అన్ని స్థాయిల ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేసినప్పుడే పంచాయతీలు నిజమైన స్వయం సమృద్ధిని సాధిస్తాయని లలన్ సింగ్ పేర్కొన్నారు. పనితీరు ఆధారిత గ్రాంట్లు పొందేందుకు పంచాయతీలు సొంత ఆదాయాన్ని పెంచుకోవాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు. స్థానిక ప్రాధాన్యాలకు అనుగుణంగా అభివృద్ధి జరిగేలా స్థిరమైన ఆదాయ మార్గాలను అన్వేషించాలని సూచించారు. అక్టోబర్ 2న ప్రారంభమైన పీపీసీ 2026--27లో ప్రజలను ప్రణాళికా రూపకల్పనకు కేంద్రబిందువుగా నిలిపినట్లు తెలిపారు.

ప్రజల అవసరాలే ప్రణాళికలకు ప్రాతిపదిక

పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి డాక్టర్ వినీత్ జోషి మాట్లాడుతూ.. 'సబ్‌కీ యోజన--సబ్‌కా వికాస్' నినాదంతో 2018 నుంచి నిర్వహిస్తున్న ప్రజా ప్రణాళిక ప్రచారం గ్రామ, మండల, జిల్లా పంచాయతీ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనకు బలమైన వ్యవస్థగా ఎదిగిందన్నారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను స్థానిక స్థాయిలో అమలు చేయడం, పథకాలు, వనరులను సమన్వయం చేయడంలో ఇది కీలకంగా నిలుస్తోందని చెప్పారు.
2026--31 కాలానికి 28 రాష్ట్రాల్లోని నిబంధనల ప్రకారం ఏర్పాటైన పంచాయతీరాజ్ సంస్థలు, గ్రామీణ స్థానిక సంస్థలకు 16వ ఆర్థిక సంఘం మొత్తం రూ.4,35,236 కోట్ల గ్రాంట్లను సిఫార్సు చేసినట్లు తెలిపారు. ఈ నిధులను సమర్థంగా వినియోగించే బాధ్యత పంచాయతీలపై ఉందన్నారు. అభివృద్ధి ప్రణాళికలను అందుబాటులో ఉన్న పథకాలు, నిధులకే పరిమితం చేయకుండా ప్రజల అవసరాలు, ఆకాంక్షల ఆధారంగా రూపొందించాలని సూచించారు.గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికల్లో సొంత ఆదాయ వనరులకు ప్రత్యేక స్థానం కల్పించాలని పేర్కొన్నారు. ఈ--గ్రామ్‌స్వరాజ్, సమర్థ్ పంచాయత్ పోర్టల్‌తోపాటు కేంద్ర--రాష్ట్ర వేదికలను సాంకేతికంగా అనుసంధానించడం ద్వారా మెరుగైన ప్రణాళికలు రూపొందించవచ్చన్నారు. 2027--28 ఆర్థిక సంవత్సర ప్రణాళికల్లో స్థానిక సమాచారం, గ్రామసభల భాగస్వామ్యం, శాఖల సమన్వయానికి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.
తాగునీరు, పారిశుద్ధ్య శాఖ కార్యదర్శి అశోక్ కె.కె. మీనా మాట్లాడుతూ.. తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య సేవల నిరంతర నిర్వహణలో పంచాయతీల పాత్ర కీలకమన్నారు. నీటి వనరులు, నాణ్యత, నిర్వహణ, శిక్షణ పొందిన సిబ్బంది లభ్యత, చెత్త నిర్వహణ అంశాలను అభివృద్ధి ప్రణాళికల్లో చేర్చాలని సూచించారు. 'జల్ సేవా', 'స్వచ్ఛ సేవా ఆంకలన్' ద్వారా లోపాలను గుర్తించి పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. సేవల స్థిరమైన నిర్వహణకు వినియోగ రుసుములు ఉపయోగపడతాయని, గ్రామసభల ద్వారా జవాబుదారీతనం పెరగాలని పేర్కొన్నారు.
పంచాయతీరాజ్ శాఖ సంయుక్త కార్యదర్శి పల్కా సాహ్ని, గ్రామీణాభివృద్ధి శాఖ సంయుక్త కార్యదర్శి రోహిణి ఆర్. భాజిభాకరే సమగ్ర ప్రణాళికల ప్రాధాన్యాన్ని వివరించారు. జాతీయ కార్యశాల అనంతరం రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిల్లో మార్గదర్శక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

ఈవీ కేంద్రాలతో పంచాయతీలకు ఆదాయ అవకాశాలు

పంచాయతీల ఆర్థిక స్థిరత్వాన్ని పెంచడంతోపాటు స్వచ్ఛ ఇంధన వినియోగాన్ని విస్తరించేందుకు పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ కీలక ఒప్పందం కుదుర్చుకుంది. దేశవ్యాప్తంగా పంచాయతీ స్థలాల్లో విద్యుత్ వాహనాల చార్జింగ్, బ్యాటరీ మార్పిడి కేంద్రాల ఏర్పాటుకు కన్వర్జెన్స్ ఎనర్జీ సర్వీసెస్ లిమిటెడ్ (సీఈఎస్ఎల్)తో అవగాహన ఒప్పందం చేసుకుంది. కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ పరిధిలోని ఎనర్జీ ఎఫిషియెన్సీ సర్వీసెస్ లిమిటెడ్‌కు సీఈఎస్ఎల్ పూర్తి అనుబంధ సంస్థగా ఉంది.
కేంద్ర మంత్రి లలన్ సింగ్, కార్యదర్శి వినీత్ జోషి సమక్షంలో పంచాయతీరాజ్ శాఖ సంయుక్త కార్యదర్శి ముక్తా శేఖర్, సీఈఎస్ఎల్ డైరెక్టర్ అఖిలేశ్ కుమార్ దీక్షిత్ ఒప్పంద పత్రాలను పరస్పరం అందజేసుకున్నారు. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని గ్రామ, మండల, జిల్లా పంచాయతీలకు ఈ భాగస్వామ్యం కొత్త సొంత ఆదాయ అవకాశాలను కల్పించనుంది.
జాతీయ, రాష్ట్ర రహదారుల వెంబడి అనువైన ప్రాంతాలు, పంచాయతీ ప్రాంగణాల్లో ద్విచక్ర, మూడు చక్రాలు, నాలుగు చక్రాల వాహనాలతోపాటు మధ్యతరహా, భారీ వాహనాలకు అవసరమైన సదుపాయాల ఏర్పాటును చేపట్టనున్నారు. అనువైన స్థలాల గుర్తింపు, పర్యవేక్షణ కోసం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖలతో కేంద్ర మంత్రిత్వ శాఖ సమన్వయం చేస్తుంది. స్థలాల పరిశీలన, డిమాండ్ అంచనా, పరికరాల సరఫరా, ఏర్పాటు, పరీక్షలు, సేవల ప్రారంభం, నిర్వహణ బాధ్యతలను సీఈఎస్-ఎల్ చేపడుతుంది.
ఇటీవల విడుదల చేసిన నమూనా పంచాయతీ పన్నులు, రేట్లు, రుసుముల నిబంధనలకు అనుగుణంగా ఈ కార్యక్రమం పంచాయతీల ఆదాయ వనరులను బలోపేతం చేయనుంది. పంచాయతీ స్థలాలను ఆదాయం సమకూర్చే సామాజిక ఆస్తులుగా వినియోగించడం ద్వారా పౌర సేవలు, మౌలిక వసతులు, సంక్షేమ కార్యక్రమాలకు తోడ్పాటు లభించనుంది. గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ వాహన సేవలను విస్తరించడం, కర్బన ఉద్గారాలను తగ్గించడం, ఆర్థికంగా బలమైన పంచాయతీలను తీర్చిదిద్దడం ఈ భాగస్వామ్యం లక్ష్యంగా ఉంది.

ఎన్నికల కమిషన్ తన బాధ్యతలను నిర్వర్తించడంలో విఫలమైతుందని
మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు.

హైదరాబాద్ , ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ ,31
.ఎన్నికల కమిషన్ తన బాధ్యతలను నిర్వర్తించడంలో విఫలమైతుందని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. శనివారం ఆయన సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని బన్సీలాల్ పేట, మోండా, పద్మారావు నగర్ డివిజన్ లలో నిర్వహించిన గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు అని, అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. త్వరలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో గ్రాడ్యుయేట్ ఓటర్ నమోదు కార్యక్రమం కొనసాగుతున్నదని చెప్పారు. వాస్తవానికి ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్ పై ఉన్నప్పటికీ దానిని విస్మరిస్తుందని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అవసరమైన మేరకు సిబ్బందిని నియమించుకొని ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించాల్సి ఉందని అన్నారు. ఎన్నికల కమిషన్ తన బాధ్యతలను పట్టించుకోని కారణంగా తమ బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తమ నాయకులు ఎంతో కష్టపడి కలెక్ట్ చేసిన ఓటరు నమోదు పత్రాలను అధికారుల వద్దకు తీసుకెళ్లి ఇస్తే తీసుకోకుండా అనేక ఇబ్బందులు కల్పిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల కమిషన్ బాధ్యతా రాహిత్యం స్పష్టంగా కనిపిస్తుందని విమర్శించారు. ఓటరు నమోదు కార్యక్రమం కు సంబంధించి ఎక్కడ అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని అన్నారు. గత గ్రాడ్యుయేట్ ఎన్నికలలో ఓటు వేసిన వారు కూడా తిరిగి ఓటరుగా నమోదు చేసుకోవాలనడం విడ్డూరంగా ఉందన్నారు. ఇదే విషయాన్ని ఎన్నికల కమిషన్ అధికారులను ప్రశ్నిస్తే వారి వద్ద సమాధానం లేదని విమర్శించారు. సుమారు కోటి జనాభా కలిగి ఉన్న హైదరాబాద్ నగరంలో లక్షలాదిగా గ్రాడ్యుయేట్ లు ఉన్నప్పటికీ నామమాత్రంగా ఓటరుగా నమోదు ప్రక్రియ సాగుతుందని విచారం వ్యక్తం చేశారు. అర్హులైన గ్రాడ్యుయేట్ లు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు.
బన్సీలాల్ పేట డివిజన్..
గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు కార్యక్రమం లో భాగంగా బన్సీలాల్ పేట డివిజన్ లోని గాంధీ నగర్ కమిటీ హాల్ లో గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు కోసం ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీమంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. అర్హులైన గ్రాడ్యుయేట్ లు అందరు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు గ్రాడ్యుయేట్ లు తమ ఓటరు నమోదు పత్రాలను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు అందజేశారు. అదేవిధంగా పలువురు గ్రాడ్యుయేట్ లకు ఓటరు నమోదు దరఖాస్తు పత్రాలను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కుర్మ హేమలత, నాయకులు లక్ష్మీపతి, ప్రేమ్, అరుణ్ గౌడ్, కుమార్ యాదవ్, నాగభూషణం, వెంకట్ బాబు, అబ్బాస్, శాంతి కుమార్, జగదీష్, సీమా తదితరులు పాల్గొన్నారు.
మోండా డివిజన్..
మోండా డివిజన్ లోని బండి మెట్ లో ఏర్పాటు చేసిన గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు కార్యక్రమం లో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికీ వెళ్ళి అర్హులైన గ్రాడ్యుయేట్ లను గుర్తించి ఓటరుగా నమోదు చేయించాలనిపార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలువురు గ్రాడ్యుయేట్ లు తమ ఓటరు నమోదు పత్రాలను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు అందజేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆకుల రూప, డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఆకుల హరికృష్ణ, నాయకులు తలసాని స్కైలాబ్ యాదవ్, గండే నాగులు, కొండపూరం మహేష్ యాదవ్, సత్యనారాయణ, కిషోర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.
పద్మారావు నగర్..
పద్మారావు నగర్ లోని భోలక్ పూర్ లో గల పాటిదార్ భవన్ లో నిర్వహించిన గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు కార్యక్రమం లో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. ముందుగా ఓటరు నమోదు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాలనీలు, బస్తీల వారీగా ఇంటింటికీ వెళ్ళి అర్హులైన గ్రాడ్యుయేట్ లను ఓటర్లుగా నమోదు చేయించాలని కోరారు. గతంలో ఓటు వేసిన గ్రాడ్యుయేట్ లు కూడా తిరిగి ఓటరుగా నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా పలువురు గ్రాడ్యుయేట్ లు తమ ఓటరు నమోదు పత్రాలను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు అందజేశారు. కార్యక్రమంలో పద్మారావు నగర్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, మాజీ కార్పొరేటర్ ఏసూరి సావిత్రి బన్సీలాల్ పేట డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు ఏసూరి మహేష్, మహేందర్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, వెంకటరమణ, సుధాకర్ రెడ్డి, వినోద్, ముక్కా శ్రీనివాస్, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ , ట్రైనెట్ న్యూస్, అక్టోబర్,31.ఎన్నికల కమిషన్ తన బాధ్యతలను నిర్వర్తించడంలో విఫలమైతుందని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. శనివారం ఆయన సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని బన్సీలాల్ పేట, మోండా, పద్మారావు నగర్ డివిజన్ లలో నిర్వహించిన గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు అని, అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. త్వరలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు కార్యక్రమం కొనసాగుతున్నదని చెప్పారు. వాస్తవానికి ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్ పై ఉన్నప్పటికీ దానిని విస్మరిస్తుందని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అవసరమైన మేరకు సిబ్బందిని నియమించుకొని ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించాల్సి ఉందని అన్నారు. ఎన్నికల కమిషన్ తన బాధ్యతలను పట్టించుకోని కారణంగా తమ బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తమ నాయకులు ఎంతో కష్టపడి కలెక్ట్ చేసిన ఓటరు నమోదు పత్రాలను అధికారుల వద్దకు తీసుకెళ్లి ఇస్తే తీసుకోకుండా అనేక ఇబ్బందులు కల్పిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల కమిషన్ బాధ్యతా రాహిత్యం స్పష్టంగా కనిపిస్తుందని విమర్శించారు. ఓటరు నమోదు కార్యక్రమం కు సంబంధించి ఎక్కడ అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని అన్నారు. గత గ్రాడ్యుయేట్ ఎన్నికలలో ఓటు వేసిన వారు కూడా తిరిగి ఓటరుగా నమోదు చేసుకోవాలనడం విడ్డూరంగా ఉందన్నారు. ఇదే విషయాన్ని ఎన్నికల కమిషన్ అధికారులను ప్రశ్నిస్తే వారి వద్ద సమాధానం లేదని విమర్శించారు. సుమారు కోటి జనాభా కలిగి ఉన్న హైదరాబాద్ నగరంలో లక్షలాదిగా గ్రాడ్యుయేట్ లు ఉన్నప్పటికీ నామమాత్రంగా ఓటరుగా నమోదు ప్రక్రియ సాగుతుందని విచారం వ్యక్తం చేశారు. అర్హులైన గ్రాడ్యుయేట్ లు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు.
బన్సీలాల్ పేట డివిజన్..

గుంటూరు జిల్లాకు భారీ వర్ష సూచన.. అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ హెచ్చరిక!

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 30:

గుంటూరు జిల్లా ప్రజలకు అధికార వర్గాల నుంచి అత్యంత కీలక హెచ్చరిక జారీ అయింది. రాబోయే నవంబర్ రెండు మరియు మూడు తేదీల్లో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందంటూ వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో, జిల్లా యంత్రాంగం పూర్తిగా అప్రమత్తమైంది. ఈ నేపథ్యంలో ప్రజలందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని గుంటూరు జిల్లా కలెక్టర్ సాయికాంత్ వర్మ ప్రత్యేకంగా హెచ్చరించారు.

ఈ భారీ వర్షాల ముప్పు దృష్ట్యా జిల్లా ప్రజలు పాటించాల్సిన ముఖ్యమైన భద్రతా మార్గదర్శకాలు మరియు వివరాలు క్రింది విధంగా ఉన్నాయి:సురక్షిత ప్రాంతాలు మరియు భవనాలు: ప్రజలు ఎవరూ కూడా బలహీనమైన భవనాలు, పాత నిర్మాణాలు మరియు గుడిసెల్లో ఉండరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. బలహీనంగా ఉన్న ఇళ్లలో నివసించే వారు ముందుగానే సురక్షిత ప్రాంతాలకు లేదా పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచించారు.

నీటి వనరులకు దూరం: ఎట్టి పరిస్థితుల్లోనూ చెరువులు, వాగులు, వంకలు, కాలువలు మరియు లోతైన నీటి ప్రవాహాల వద్దకు ఎవరూ వెళ్లరాదని హెచ్చరించారు. ప్రవాహాలు ఉప్పొంగి ప్రవహించే అవకాశం ఉన్నందున అత్యంత అప్రమత్తంగా ఉండాలి. చెట్లు మరియు హోర్డింగుల కింద నిలరాదు: ఈదురు గాలులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉన్నందున, భారీ చెట్ల కింద మరియు పెద్ద పెద్ద హోర్డింగుల వద్ద ఎవరూ నిలబడరాదని ఆదేశించారు.

సాహసాలు చేయరాదు: వర్షాలు మరియు వరద సమయంలో సరదాగా చేపలు పట్టడానికి వెళ్లడం, వాగుల్లో ఈత కొట్టడం వంటి సాహసాలు ఏమాత్రం చేయరాదని హెచ్చరించారు. ఇవి ప్రాణాలకే ప్రమాదకరంగా మారుతాయని తెలిపారు.

అత్యవసర సహాయం మరియు కంట్రోల్ రూమ్: వర్షాల వల్ల ఏ ప్రాంతంలోనైనా అత్యవసర పరిస్థితులు తలెత్తితే, వెంటనే సమాచారం అందించడం కోసం కలెక్టరేట్ ఆధ్వర్యంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజలు ఏ క్షణంలోనైనా సహాయం కోసం సున్నా ఎనిమిది ఆరు మూడు రెండు రెండు మూడు నాలుగు సున్నా ఒకటి నాలుగు నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలని కలెక్టర్ తెలిపారు.

ప్రాణ నష్టం జరగకుండా ప్రజలందరూ ప్రభుత్వ ఆదేశాలను పాటించి, అధికార యంత్రాంగానికి సహకరించాలని కోరడమైనది.

జీఎస్ఎల్వీ-ఎఫ్18 రాకెట్ ప్రయోగం విజయవంతం

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 30:

తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని ప్రఖ్యాత సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) చేపట్టిన జీఎస్ఎల్వీ-ఎఫ్18 రాకెట్ ప్రయోగం అత్యంత విజయవంతంగా ముగిసింది. దేశీయ అంతరిక్ష రంగంలో మరో చారిత్రాత్మక మైలురాయిగా నిలిచిన ఈ ప్రయోగానికి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి:

రాకెట్ మరియు ప్రయోగ విశేషాలు: సుమారు 50 మీటర్ల ఎత్తు కలిగిన ఈ భారీ జంబో రాకెట్ ద్వారా ఎన్వీఎస్-03 నావిగేషన్ ఉపగ్రహాన్ని శాస్త్రవేత్తలు అత్యంత కచ్చితత్వంతో నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశపెట్టారు.

ఉపగ్రహం బరువు మరియు సామర్థ్యం: ప్రయోగించిన ఈ నావిగేషన్ ఉపగ్రహం యొక్క మొత్తం బరువు 2,232 కిలోలు ఉంది. ప్రత్యేక అణు గడియారాలు: ఈ అత్యాధునిక ఉపగ్రహంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన స్వదేశీ మరియు విదేశీ న్యూక్లియర్ వాచ్‌లను (అణు గడియారాలను) అమర్చడం జరిగింది. దీనివల్ల సమయం మరియు కచ్చితమైన లొకేషన్ వివరాలు మరింత స్పష్టంగా తెలుస్తాయి.

సేవల కాలపరిమితి: ఈ శాటిలైట్ అంతరిక్షం నుంచి సుమారు 13 ఏళ్ల పాటు నిరంతరం తన సేవలను అందించనుంది.

ప్రయోజనాలు – లొకేషన్ సమాచారం: ఈ ఉపగ్రహం ద్వారా మన దేశ సరిహద్దుల వెంబడి సుమారు 1,500 కిలోమీటర్ల మేర అత్యంత ఖచ్చితమైన మరియు స్పష్టమైన లొకేషన్ సమాచారాన్ని పొందడానికి వీలవుతుంది.

ఈ ప్రయోగం విజయవంతం కావడం పట్ల శాస్త్రవేత్తలు హర్షం వ్యక్తం చేశారు.

హెడ్‌లైన్: అనాటి మహర్షుల యజ్ఞ యాగాలు.. నేటి భక్తుల దీక్షలు, హోమాలకు మధ్య తేడా ఏమిటి? అప్పట్లో ప్రకృతి కరిగింది.. నేడు మనిషి పూజలు చేసినా వర్షాలు, ఫలితాలు ఎందుకు దక్కడం లేదు?

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 30:

మన సనాతన ధర్మంలో యజ్ఞాలు, హోమాలు, దీక్షలు చేయడం అనాదిగా వస్తున్న ఆచారం. అప్పట్లో ఋషులు, మహారాజులు అశ్వమేధ యాగం, రాజసూయ యాగం వంటి మహా యజ్ఞాలు చేశారు. అలాగే ఘోరమైన తపస్సులు ఆచరించారు. వారు యజ్ఞం చేసిన వెంటనే ఆకాశం కరిగి కురిపించినట్లు వర్షాలు కురిసేవి, ప్రకృతి ఆ మహర్షులకు పూర్తిగా దాసోహం అనేది. మరి నేడు కూడా మనుషులు, భక్తులు పెద్ద ఎత్తున హోమాలు చేస్తున్నారు, జపాలు, తపస్సులు చేస్తున్నారు. అంతేకాకుండా భవానీ మాల, శివ మాల, అయ్యప్ప మాల వంటి అనేక దీక్షలను ధరించి కఠినమైన నియమాలు పాటిస్తున్నారు. అప్పట్లో ఋషుల దీక్షకు, నేటి మనుషుల దీక్షకు అసలు తేడా ఏమిటి? నేడు అన్ని పూజలు చేస్తున్నా ఆనాడు ఉన్నట్లు ప్రత్యక్ష దైవ అనుభూతి, వర్షాలు లేదా ప్రకృతి అనుగ్రహం ఎందుకు లభించడం లేదు? దీని వెనుక ఉన్న అసలు రహస్యం ఏమిటో ఇప్పుడు వివరంగా చూద్దాం.

మొదటిగా అనాటి ఋషులు చేసిన యజ్ఞాలు, హోమాల వెనుక ఏకైక లక్ష్యం "లోక కల్యాణం" (సమస్త లోకాల మేలు). వారు తమ స్వార్థం కోసం ఏనాడు యజ్ఞం చేయలేదు. ప్రకృతిని రక్షించడానికి, సమస్త ప్రాణికోటికి వర్షాలు కురిపించడానికి, లోకంలో అశాంతి తొలగిపోవడానికి వారు నిస్వార్థంగా హవిస్సులు అర్పించారు. వారి మనసులో ఎలాంటి కల్మషం, స్వార్థం, అహంభావం ఉండేవి కావు. అందుకే వారు మంత్రాలు ఉచ్చరించినప్పుడు ఆ కంపనాలు విశ్వంలోకి వెళ్లి, ప్రకృతి శక్తులను మేల్కొలిపేవి. అప్పుడు ప్రకృతి వారికి స్వయంగా సహకరించి వర్షాలను కురిపించేది.

మరి నేటి మానవుడి పరిస్థితి ఎలా ఉంది? నేడు కొందరు హోమాలు, జపాలు చేస్తున్నప్పటికీ వాటి వెనుక చాలా వరకు వ్యక్తిగత స్వార్థం, కోరికలు, వ్యాపార దృక్పథం ఉంటున్నాయి. "నాకు ఇది జరగాలి, నాకు లాభం రావాలి" అనే స్వార్థ ఆలోచనలతో పూజలు చేయడం జరుగుతోంది. అలాగే నేడు వివిధ దీక్షలు (శివ మాల, అయ్యప్ప మాల, భవానీ మాల మొదలైనవి) స్వీకరించి నూటికి నూరుపాటూ నియమ నిబంధనలు పాటిస్తున్న భక్తులు కూడా ఉన్నారు. దీక్షలు చేయడం తప్పు కాదు, అది గొప్ప భక్తి మార్గమే. కానీ వ్యక్తిగతంగా మనిషి చేసే పనుల్లో స్వార్థం పెరిగిపోవడం, మరోవైపు సమాజం మొత్తం ప్రకృతిని విపరీతంగా కాలుష్య మయం చేయడం వల్ల ఆ పూజా ఫలం పూర్తిగా దక్కడం లేదు. అలాగే అప్పట్లో దైవాన్ని నమ్మడంలో స్వచ్ఛత ఉండేది. నేడు దైవాన్ని కేవలం ఒక అవసరంగా, సమస్య తీర్చే సాధనంగా చూస్తున్నారు తప్ప, ప్రకృతిలో దైవాన్ని చూడటం మర్చిపోయారు. అప్పట్లో మహర్షులు ప్రతి చెట్టును, పుట్టను, నదిని దైవంగా భావించి పూజించారు. నేడు మనిషి అడట్లను నరికివేస్తూ, నదులను కలుషితం చేస్తూ కేవలం గుళ్లలో కూర్చుని పూజలు చేస్తే ప్రకృతి ఎలా స్పందిస్తుంది?

దైవం ఎప్పుడూ అందరిలోనూ ఉంటాడు, ఆనాడు ఋషులకు కనిపించిన ఆ దైవ శక్తే నేడూ ఉంది. కానీ మన అంతరంగంలో స్వార్థం పెరగడం వల్ల, ప్రకృతితో మనకు ఉన్న బంధం తెగిపోవడం వల్ల ఆ శక్తిని మనం అనుభవించలేకపోతున్నాం. మనిషి తన స్వార్థాన్ని విడనాడి, నిస్వార్థ భావంతో, ప్రకృతిని తల్లిలా ప్రేమించి ఆచరిస్తే.. అనాటి ఋషులకు లభించిన దివ్య అనుగ్రహం నేటి మానవుడికి కూడా లభిస్తుంది!

హెడ్‌లైన్: ఎలాంటి యంత్రాలు, కంప్యూటర్లు లేని రాతియుగంలోనూ ఒకే సరళ రేఖపై అద్భుతమైన గుళ్లను ఎలా కట్టగలిగారు? నేడు అత్యాధునిక సాంకేతికత ఉన్నా ఆ నాటి అంతుచిక్కని వాస్తు రహస్యం ఎందుకు సాధ్యం కావడం లేదు?

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 30:

నేడు మన దగ్గర అత్యాధునిక యంత్రాలు, జేసీబీలు, పెద్ద పెద్ద క్రేన్లు, సూపర్ కంప్యూటర్లు అన్నీ అందుబాటులో ఉన్నాయి. అయినాసరే, అప్పట్లో ఎలాంటి యంత్రాలు లేకుండా, కేవలం రాతియుగంలో లేదా ప్రాచీన కాలంలో వందల టన్నుల బరువైన రాళ్లతో ఎంతో దూరం నుంచి మోసుకొచ్చి, కిలోమీటర్ల కొద్దీ దూరం ఉన్న గుళ్లన్నింటినీ ఒకే సరళ రేఖపై అత్యంత ఖచ్చితత్వంతో ఎలా నిర్మించారనేది నేటికీ అంతుచిక్కని రహస్యమే. మరి దీని వెనుక ఉన్న ఆనాటి ఋషులు, శిల్పుల పరిజ్ఞానం గొప్పదా? లేక నేటి మానవుడి టెక్నాలజీ గొప్పదా? అసలు ఆనాడు వారికి ప్రకృతి ఎలా సహకరించింది? నేడు మనకి ఆ శక్తి ఎందుకు లేదో ఇప్పుడు వివరంగా చూద్దాం.

మొదటిగా, ఆనాడు ఎలాంటి ఆధునిక పరికరాలు లేకపోయినా అంతటి అద్భుతమైన నిర్మాణాలను ఎలా సాధ్యం చేశారంటే.. అది కేవలం భౌతికమైన శక్తి కాదు, అంతకుమించి దివ్యమైన ఖగోళ పరిజ్ఞానం మరియు ప్రకృతితో కూడిన మమేకత. మన పూర్వీకులు, ఋషులు సూర్యచంద్రుల గతులు, అయనాసనాలు, భూమి యొక్క అయస్కాంత క్షేత్రాన్ని పూర్తిగా అంచనా వేయగలిగారు. అందుకే భారతదేశంలోని చాలా ప్రాచీన ఆలయాలు ఒకే రేఖాంశంపై నిర్మించబడ్డాయి. దానికి ఎలాంటి మిషన్లు అవసరం రాలేదు, వారి మనసులోని ఏకాగ్రత, విశ్వ శక్తులపై ఉన్న అవగాహనే వారికి కొలమానంగా నిలిచింది. అయితే, ఆనాటి మనుషులకు ప్రకృతి పూర్తిగా సహకరించింది. కాలుష్యం లేని స్వచ్ఛమైన గాలి, మనసులో ఎలాంటి కల్మషం లేని నిస్వార్థత ఉండటం వల్ల వారి మేధస్సుకు అద్భుతమైన ఆలోచనలు తట్టేవి. వారి శరీరమే ఒక దివ్య యంత్రంలా పనిచేసేది. కానీ నేటి మానవుడి పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉంది. మన దగ్గర మిషన్లు, కంప్యూటర్లు ఉన్నప్పటికీ, మన అంతరంగంలో స్వార్థం, ప్రకృతినినాశనంచేయాలనేతపన పెరిగిపోయాయి. మనం ప్రతిదానిని కేవలం డబ్బుతో, వ్యాపారంతో ముడిపెడుతున్నాము తప్ప, సృష్టిలోని సహజ శక్తిని అర్థం చేసుకునే ఓపికను కోల్పోయాము. అందువల్ల, కేవలం యంత్రాలు ఉన్నంత మాత్రాన ప్రాచీన కాలం నాటి ఆత్మశక్తిని, వాస్తు విజ్ఞానాన్ని నేటి మనిషి మళ్లీ సృష్టించలేకపోతున్నాడు. ఆనాడు ఋషులు, శిల్పులు చూపిన దైవభక్తి, నిస్వార్థం మరియు ప్రకృతితో ఉన్న ఆత్మబంధమే వారి చేత అలాంటి అద్భుత కట్టడాలను కట్టించింది. టెక్నాలజీ ఎంత పెరిగినా మనిషి తన స్వార్థాన్ని, అహంకారాన్ని విడనాడి ప్రకృతిని గౌరవిస్తేనే ఆనాటి మహానుభావుల దివ్య పరిజ్ఞానం మళ్లీ సాధ్యమవుతుంది!

హెడ్‌లైన్: స్వార్థ రాజకీయాలు, కులమతాల క్రీడతో నలిగిపోతున్న సామాన్య జనజీవితం.. జెండాలు మోసి ప్రాణాలు కోల్పోతున్న ప్రజల ఆవేదనకు చరమగీతం పాడేదెవరు?

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 30:

స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి నేటి వరకు దేశాన్ని, రాష్ట్రాన్ని ఏలిన ఎంతోమంది నాయకులు ప్రజల సంక్షేమం మాట పక్కన పెట్టి, కేవలం స్వార్థ రాజకీయాలు, కుల రాజకీయాలు మరియు ఆస్తుల కూడబెట్టడమేధ్యేయంగాముందుకు సాగుతున్నారు. అప్పట్లో దేశం కోసం నిస్వార్థంగా పనిచేసిన మహానుభావులను సైతం రాజకీయ స్వార్థం కోసం ఏ విధంగా పక్కన పెట్టారో, అలాగే నేడు నాయకుల స్వార్థం వల్ల సామాన్య ప్రజలు ఏ విధంగా బలైపోతున్నారో ఇప్పుడు వివరంగా చూద్దాం.

చారిత్రక సత్యాలను పరిశీలిస్తే, దేశ ప్రధానిగా ఉండి దేశ ఆర్థిక వ్యవస్థను నిలబెట్టిన పి.వి. నరసింహారావు గారి పట్ల కూడా అప్పట్లో కొందరు నాయకులు స్వార్థ రాజకీయాల కారణంగా ఎంతటి నిర్లక్ష్యం ప్రదర్శించారో అందరికీ తెలిసిందే. ఇందిరా గాంధీ కాలం నుంచి నేటి వరకు నడుస్తున్న నాయకుల తీరును గమనిస్తే, ఎవరికీ దేశంపై ఉన్న ప్రేమ కంటే తమ పదవులు, తమ ఆస్తుల సంపాదనపైనే ఎక్కువ ధ్యాస ఉన్నట్లు స్పష్టమవుతోంది. చంద్రబాబు నాయుడు కావచ్చు, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కావచ్చు, జాతీయ స్థాయిలో మోదీ, రాహుల్ గాంధీ లేదా కాంగ్రెస్ నాయకులు కావచ్చు.. ప్రతి ఒక్కరూ తమ రాజకీయ లబ్ధి కోసమే ప్రాధాన్యత ఇస్తున్నారు తప్ప నిస్వార్థ రాజకీయాలు చేయడం లేదు.

అయితే, ఈ రాజకీయ నాయకుల స్వార్థం కేవలం వారి వరకే ఆగిపోవడం లేదు. రాయలసీమ జిల్లాలలో, పల్నాడు ప్రాంతాలలో అమాయకులైన ప్రజలను రెచ్చగొట్టి ఈ పార్టీ, ఆ పార్టీ అని జెండాలు మోయిస్తున్నారు. నాయకులు మాత్రం హాయిగా అన్ని సౌకర్యాలతో సంపన్నులుగా మారుతుంటే, సామాన్య ప్రజలు మాత్రం వారి కోసం కొట్లాడుకుని తమ ఊర్లు, ఇళ్లు, పిల్లలను, సంసారాన్ని వదిలిపెట్టి జీవనోపాధి కోసం వేరే ప్రాంతాలకు వలస వెళ్లి బతుకులు ఈడ్చుకోవాల్సి వస్తోంది. ఎన్నికల సమయంలో కులాలు, మతాలు రెచ్చగొట్టి ఓట్లు దండుకోవడం, ఆ తర్వాత ప్రజల కష్టాలను గాలికి వదలడం నేడు పరిపాటిగా మారింది. ఈ దేశంలో కుల రాజకీయాలు, స్వార్థ రాజకీయాలు పూర్తిగా అంతం కావాలంటే కేవలం ప్రజల అవగాహన సరిపోదు. దీనికోసం కేంద్ర ప్రభుత్వం లేదా అత్యున్నత న్యాయస్థానం (సుప్రీంకోర్టు) కఠినమైన చట్టాలను తీసుకువచ్చి, రాజకీయ నాయకుల చెంప చెళ్లుమనిపించేలా గట్టి చర్యలు తీసుకోవాలి. కుల, మత, ధన రాజకీయాలకు స్వస్తి పలికితేనే దేశంలో నిజమైన ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుంది, సామాన్య ప్రజల కన్నీళ్లు తుడిచిపెట్టుకుపోతాయి!

హెడ్‌లైన్: ఆధునిక కంప్యూటర్లు ఉన్నా.. నవగ్రహాల గతులను ఖచ్చితంగా అంచనా వేయడంలో నేటి మనిషి ఎందుకు వెనుకబడ్డాడు? ప్రాచీన ఋషులు అందించిన ఆ దివ్య ఖగోళ రహస్యాలు ఏమిటి?



ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 30:

సృష్టి రహస్యాలను ఛేదించడంలో, కాలగమనాన్ని లెక్కించడంలో మన పూర్వపు ఋషులు అనుసరించిన విధానాలు ఎప్పటికీ అద్భుతమే. నేడు మన దగ్గర అత్యాధునిక కంప్యూటర్లు, పెద్ద పెద్ద టెలిస్కోపులు, సూపర్ కంప్యూటర్లు అన్నీ అందుబాటులో ఉన్నాయి. అయినాసరే, అప్పట్లో ఋషులు వేదాల ద్వారా నవగ్రహాల సంచారం, వాటి ప్రభావం, భూమిపై వాటి గతులను ఒక్క పొరపాటు కూడా లేకుండా అత్యంత కచ్చితంగా ఎలా చెప్పగలిగారు? మరి నేటి ఆధునిక మానవుడు ఎందుకు ఆ స్థాయిలో కచ్చితంగా చెప్పలేకపోతున్నాడు? దీని వెనుక ప్రకృతి సహకారం ఉందా? లేక మనిషి స్వార్థమే కారణమా? పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం.

మొదటిగా ఋషులు నవగ్రహాలను ఎలా లెక్కగట్టారంటే..వారుఎలాంటిబాహ్య యంత్రాలను ఆశ్రయించలేదు. తమ ఇంద్రియాలను నిగ్రహించి, గాఢమైన ధ్యానం ద్వారా విశ్వంతో మమేకమయ్యారు. మానవ శరీరం అనే సూక్ష్మ ప్రపంచమే బ్రహ్మాండమైన విశ్వానికి ప్రతిరూపమనే సత్యాన్ని వారు గ్రహించారు. తమ అంతరంగంలోకి ప్రయాణించి, గ్రహాల కదలికలను, వాటి కిరణాల ప్రభావాన్ని ప్రత్యక్షంగా దర్శించారు. దీన్ని పూర్తిగా దైవ మహిమగా, అలాగే ఋషుల తపశ్శక్తి ఫలితంగా భావించవచ్చు. అప్పట్లో ప్రకృతి పూర్తిగా ఆ మహర్షులకు సహకరించింది. కాలుష్యం లేని వాతావరణం, స్వచ్ఛమైన మనసులు ఉండటం వల్ల విశ్వంలోని రహస్యాలు వారికి అద్దంలో బింబంలా స్పష్టంగా కనిపించాయి.

మరి నేటి మానవుడి పరిస్థితి ఏమిటి? మన దగ్గర అత్యాధునిక టెక్నాలజీ, సూపర్ కంప్యూటర్లు ఉన్నప్పటికీ మనం కేవలం బాహ్య ప్రపంచాన్ని, భౌతిక వస్తువులను మాత్రమే కొలవగలము. నేటి మనిషిలో స్వార్థం, ప్రకృతిని నాశనం చేయాలనే తపన విపరీతంగా పెరిగిపోయాయి. మనం ప్రకృతిని తల్లిలా పూజించడం మానేసి, దానిని కేవలం వ్యాపార వస్తువుగా మలచుకున్నాము. దీనివల్ల ప్రకృతితో మనకు ఉండాల్సిన ఆత్మబంధం పూర్తిగా తెగిపోయింది. ప్రకృతి మనకు సహకరించకపోవడానికి, మన ఇంద్రియాలు మొరటుగా మారిపోవడానికి ఇదే అసలు కారణం. అలాగే మనుషులందరూ మాంసపు ముద్దతో పుట్టినవారే అయినప్పటికీ, ఋషులు తమ స్వార్థాన్ని, అహంకారాన్ని పూర్తిగా చంపుకుని నిస్వార్థంగా జీవించారు. అందుకే వారికి ప్రకృతి రహస్యాలు వాటంతట అవే తెలిసివచ్చాయి. నేటి మానవుడికి ప్రకృతి మళ్లీ సహకరించాలంటే.. మనిషి తన స్వార్థాన్ని పక్కన పెట్టి, ప్రకృతిని రక్షించాలి. కాలుష్యాన్ని తగ్గించి, ప్రాచీన ధ్యాన పద్ధతులను, యోగ విద్యను ఆచరిస్తేనే మనిషి మళ్లీ తన అంతర్గత శక్తులను జాగృతం చేసుకోగలడు. టెక్నాలజీ ఎంత అభివృద్ధి చెందినా, అంతరంగ శుద్ధి లేకపోతే ప్రకృతి రహస్యాలు ఎప్పటికీ అంతుచిక్కవు అనేదే ఈ సృష్టి చెప్పే పరమ సత్యం!

ప్రకృతి విపత్తుల నిర్వహణ శిక్షణలో మూడవరోజు కరీంనగర్ ఎస్ఆర్ఆర్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 30:

మంచిర్యాల జిల్లా గుడి పేటలో ఉన్న 13వ బెటాలియన్ కమాండెంట్ శిక్షణ శిబిరంలో ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాల కరీంనగర్కు చెందిన 91 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు వారం రోజుల ప్రకృతి విపత్తుల నిర్వహణ శిక్షణలో మూడవరోజు వివిధ రకాల పాముల కాటు మరియు వివిధ జంతువుల వాటిని నుండి సంరక్షించుకోవడం పై అవగాహన తో పాటుగా జీవవైవిద్య సంరక్షణలో వివిధ జంతువులను ఏ విధంగా కాపాడాలి అనే అంశాలపై శిక్షణ అందజేస్తున్నారని కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కల్వకుంట రామకృష్ణ తెలియజేశారుఇలాంటి శిక్షణలు విద్యార్థులకి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు ఎంతో ఆవశకమని జీవవైవిద్య సంరక్షణలో కరీంనగర్ ఎస్ఆర్ఆర్ కళాశాల ఎల్లప్పుడు ముందు ఉంచాలని ఎన్ఎస్-ఎస్ వాలంటీర్లకు సూచిస్తూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి అభినందించారుఈ శిక్షణలో శిక్షకులు దుంపేట వెంకటేష్ గూండా రాకేష్, తోగరు దిలీప్, సింగని రంజిత్, ఎత్తిన రాజశేఖర్లు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని అశోక్ సమన్వయం చేశారని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ కాంపెల్లి అర్జున్, డాక్టర్ గుర్రం రాజేందర్, శ్రీమతి బి ఎలిజిబెత్ రాణి, డాక్టర్ పడాల తిరుపతి, డాక్టర్ మెట్టు వెంకటేశ్వర్లు తెలియజేశారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జయంతి వేడుకలు.

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 30:
భారతదేశ ఐక్యతకు ప్రతీకగా నిలిచిన ఉక్కుమనిషి, భారత తొలి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జయంతి వేడుకలను శంకరంపేట మండల కేంద్రంలో బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు పెద్ద పట్లోరి పోగుల రాజు ఆధ్వర్యంలో పటేల్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ సమైక్యత, సమగ్రత కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. స్వాతంత్ర్యం అనంతరం దేశంలోని అనేక సంస్థానాలను ఏకతాటిపైకి తీసుకువచ్చి భారతదేశ ఐక్యతకు పటిష్టమైన పునాది వేశారని పేర్కొన్నారు. ఆయన ధైర్యసాహసాలు, నాయకత్వ లక్షణాలు, దేశభక్తి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. దేశ ఐక్యత కోసం ఆయన చేసిన కృషిని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మల్లారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు సురేష్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు ఆకుల రాజు, యువమోర్చా అధ్యక్షుడు మధు, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు తల్లా శివశంకర్, బూత్ అధ్యక్షులు మహేందర్, నర్సింలు, నాగరాజు, శ్రావణ్‌తో పాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిదంబర రహస్యం అంటే ఏమిటి? ఆ తెర వెనుక అసలు ఏముంది? ఏ రహస్యం దాగి ఉంది?



ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 30:

రోజూ మనం మాట్లాడుకునే సందర్భాల్లో ఎవరికైనా అంతుచిక్కని, లేదా అర్థంకాని విషయాలు ఎదురైతే ఇదంతా చిదంబర రహస్యం అని కొట్టిపారేస్తుంటాం. అసలు ఈ పదం ఎక్కడి నుంచి వచ్చింది? తమిళనాడులోని ప్రసిద్ధ చిదంబరం నటరాజ స్వామి ఆలయంలో దాగి ఉన్న ఆ ఆధ్యాత్మిక, వైజ్ఞానిక రహస్యం ఏమిటి? దానికీ ఆధునిక శాస్త్రం చెబుతున్న విశ్వ ఆవిర్భావ సృష్టి సిద్ధాంతానికీ మధ్య ఉన్న సంబంధం ఏమిటో ఇప్పుడు పూర్తిగా చూద్దాం.

తమిళనాడులోని చిదంబరం నటరాజ స్వామి ఆలయం పంచభూత క్షేత్రాలలో ఆకాశ తత్వానికి ప్రతీక. ఇక్కడ పరమశివుడు ఒకవైపు నటరాజుడిగా ఆనంద తాండవం చేస్తూ రూపంతో కనిపిస్తాడు. అయితే గర్భగుడిలో పక్కనే ఉన్న ఒక ప్రత్యేకమైన జ్ఞాన సభ వద్ద ఒక నలుపు, ఎరుపు రంగులతో కూడిన తెర ఉంటుంది. ప్రత్యేక పూజా సమయంలో అర్చకులు ఆ తెరను తొలగించి దీపారాధన చూపించినప్పుడు, అక్కడ ఎలాంటి విగ్రహం గానీ, శివలింగం గానీ కనిపించదు. కేవలం ఒక శూన్య ప్రదేశం, దాని ముందు వేలాడుతున్న బంగారు బిల్వ పత్రాల హారం మాత్రమే కనిపిస్తాయి. ఈ నిరాకార శూన్య దర్శనాన్నే చిదంబర రహస్యం అంటారు. చిత్ అనగా జ్ఞానం లేదా చైతన్యం, అంబరం అనగా ఆకాశం. మన కళ్ళకు కనిపించే ఈ భౌతిక ప్రపంచం వెనుక, ఏ రూపం లేని అనంతమైన శక్తి ఆకాశం లేదా శూన్యం దాగి ఉందనేది దీని ప్రధాన అంతరార్థం.

ఆధునిక ఖగోళ శాస్త్రం ప్రకారం, విశ్వం పుట్టడానికి ముందు అంతా శూన్యం ఉండేదని విజ్ఞాన శాస్త్రం చెబుతుంది. శాస్త్రం ప్రకారం సృష్టికి ముందు భౌతిక రూపాలు, కాలం, పదార్థం ఏవీ లేవు కేవలం అనంతమైన శక్తితో కూడిన శూన్యం మాత్రమే ఉంది. ఆ శూన్యం నుంచి ఒక క్షణంలో అన్నీ ఉద్భవించాయి. చిదంబర ఆలయంలో అర్చకుడు తెర తొలగించి చూపే విధానం సరిగ్గా ఈ సూత్రాన్ని పోలి ఉంటుంది. ఒక క్షణం ముందు ఏమీ లేనట్లు అనిపించే ఆ అంతుచిక్కని శూన్యమే, సమస్త సృష్టికి మూలమని ఈ ఆలయ తత్వం చెబుతుంది. తాత్విక కోణంలో చూస్తే, శాస్త్రం ఏ శక్తిని అయితే మూల కేంద్రం అంటోందో, దాన్నే మన సనాతన ధర్మం ఆకాశ తత్వం లేదా శివ తత్వం అని అభివర్ణించింది. శూన్యమే అనంతమైన సృష్టికి ఆధారం అనే విషయంలో ఆధునిక శాస్త్రానికి, ప్రాచీన వేదాంతానికి అద్భుతమైన సరిపోలిక ఉంది.

?మనిషి తన జీవితంలో భౌతిక రూపాల వెనుక, హోదాల వెనుక పరిగెడుతుంటాడు. కానీ కనిపించేదే సత్యం కాదు, కనిపించని దాని వెనుకే అసలైన శక్తి ఉంటుంది. మన కళ్ల ముందు ఉన్న అజ్ఞానం అనే తెర తొలగినప్పుడే, మనలోని చైతన్యం బయటపడుతుందని చిదంబర రహస్యం బోధిస్తోంది.

భూపతిపూర్ ప్రభుత్వ పాఠశాలలో ని విద్యార్థులకి స్కాలర్ షిప్పు అందించిన శ్రీరామ్ ఫైనాన్స్ కంపెనీ

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 30:
నవగతి స్కీమ్ లో డ్రైవింగ్ ద్వారా కుటుంభాన్ని పోషించే ఓనర్ కం డ్రైవర్ అలాగే డ్రైవింగ్ చేసే వారి పిల్లల భవిష్యతు కొరకు పిల్లల చదువులకు సహాయపడేలా స్కాలర్షిప్పి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ కోరుట్ల బ్రాంచ్ జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్ హై స్కూల్లో బత్తిని శ్రావిక,బోగ వైష్ణవి,బొడ్డు అభిషేక్,అలవాలా హరిత,బొడ్డు అక్షిత,నూకల సహజ,గోగుల ప్రదీప్తిలకు బ్రాంచ్ మేనేజర్ పరమేశ్వర్, బ్రాంచ్ కలెక్షన్ హెడ్ సంతూష్ కుమార్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ భీమరాజ్,ఏరియా ఎగ్జిక్యూటివ్ లోకేష్ ప్రధానోపాధ్యాయురాలైన రమణి సమక్షంలో విద్యార్థులకు అందించారు.రమని మాట్లాడుతూ.. నవగతి స్కీమ్ ద్వారా స్కాలర్షిప్ అందించిన శ్రీరామ్ ఫైనాన్స్ కంపెనీని అభినందించారు.కుటుంబ పోషణలో కొంత భారన్ని తగ్గించే ఇలాంటి మరిన్ని స్కీమ్లని శ్రీరామ్ ఫైనాన్స్ వారు తీసుకురావాలని కోరారు..ఈ కార్యక్రమంలో శ్రీ రామ ఫైనాన్స్ సిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు..

మోరపల్లిలో తెడ్డు సంధ్య డేవిడ్ ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశనికి హాజరై ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించినా,శుభాకాంక్షలు..

-తెలిపి చీర కానుకగా అందజేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 30:
జగిత్యాల మండలం మోరపల్లి గ్రామానికి చెందిన తెడ్డు సంధ్య డేవిడ్ ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించి సంధ్య డేవిడ్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి చీర కానుకగా అందజేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ భూమి ఉండి ఇల్లు కట్టుకోవాలనే వారు గ్రామపంచాయతీ సర్పంచ్ కు లేక నేరుగా నా వద్దకు వచ్చి దరఖాస్తు చేసుకోవచ్చని డాక్టర్ సంజయ్ అన్నారు ఇందిరమ్మ ఇల్లు అనేది సొంతింటి కలను నిజం చేస్తుందని దీనిని నిరుపేదలు ఉపయోగించుకోవాలని ఆయన అన్నారు

ఈ కార్యక్రమంలో సర్పంచ్ కట్ట రాజేందర్ మాజీ సర్పంచ్ బొల్లె గంగారం మాజీ ఎంపీటీసీ భూమారెడ్డి నాయకులు సదానందం కాంతయ్య మైపాల్ విజయ్ గంగేష్ కొమురయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

హిమాలయాల కంటే ముందే పుట్టిన అరుణాచల మహా క్షేత్రం.. బ్రహ్మ, విష్ణువులకు అగ్నిలింగంగా దర్శనమిచ్చిన ఆ ప్రాంతంలోనే సృష్టి జరిగిందా? అసలు ఆ కొండ వయసు ఎంత? పూర్తి వివరాలు!

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 30:
సృష్టి రహస్యాలు, పురాతన కాలపు చారిత్రక మరియుఆధ్యాత్మికప్రదేశాలగురించిమాట్లాడుకున్నప్పుడు తమిళనాడులోని అరుణాచలం గురించి ఎన్నో అద్భుతమైన విషయాలు తెరపైకి వస్తాయి. సాధారణంగాహిమాలయాలుఎంతోప్రాచీనమైనవని అందరూ భావిస్తారు. కానీ హిమాలయాల కంటే కూడా అరుణాచల కొండ చాలా ముందు పుట్టిందని భూగోళ శాస్త్రం చెబుతోంది. అసలు హిమాలయాలు ముందా లేక ఈ కొండ ముందా? బ్రహ్మ, విష్ణువులకు పరమశివుడు అగ్నిలింగ రూపంలో దర్శనమిచ్చింది అక్కడేనా? సృష్టి అక్కడే ప్రారంభమైందా? అనే పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం.మొదటిగా కొండల వయసు గురించి శాస్త్రీయంగా పరిశీలిస్తే.. భూగోళ శాస్త్రం ప్రకారం హిమాలయాలు భూమిపై ఉన్న నూతన పర్వతాలలో ఒకటిగా పరిగణించబడతాయి. భూమి పొరల ఘర్షణ వల్ల సముద్రం పైకి లేచి హిమాలయాలు ఏర్పడ్డాయి. కానీ అరుణాచల కొండ మాత్రం భూమి ఏర్పడిన తొలినాళ్లలో, అంటే సుమారుగా వందల కోట్ల సంవత్సరాల క్రితం అగ్ని సంబంధిత శిలల ద్వారా రూపుదిద్దుకుంది. శాస్త్రవేత్తల లెక్కల ప్రకారం హిమాలయాలు ఏర్పడటానికి ముందే, ఈ భూమిపై అత్యంత పురాతనమైన శిలా నిర్మాణాలలో అరుణాచలం ఒకటిగా ఉంది.

అందువల్ల "హిమాలయాల కంటే ఈ కొండ చాలా ముందు పుట్టింది" అనే నానుడి శాస్త్రీయంగా కూడా రుజువవుతోంది.

ఇక పురాణాల ప్రకారం మరియు భక్తుల నమ్మకం ప్రకారం.. సృష్టి ఆరంభంలో బ్రహ్మదేవుడు తనకు సృష్టిలో తానే గొప్పవాడినని గర్వపడ్డాడు. అలాగే విష్ణుమూర్తి కూడా తానే సర్వస్వమని భావించారు. ఆ సమయంలో వారిద్దరి అహంకారాన్ని, భ్రమను తొలగించడానికి పరమశివుడు ఆది, అంతం లేని ఒక మహా అగ్నిస్తంభం లేదా అగ్నిలింగ రూపంలో వారి మధ్య ప్రత్యక్షమయ్యాడు. ఆ అగ్నిస్తంభం యొక్క అడుగు భాగాన్ని కనుగొనడానికి విష్ణుమూర్తి వరాహ రూపంలో కిందకు, పై భాగాన్ని చూడటానికి బ్రహ్మ హంస రూపంలో పైకి ప్రయాణించారు. కానీ ఆ అగ్నిస్తంభానికి ఆది, అంతం ఎవరికీ దొరకలేదు. చివరికి వారి అహంకారం నశించి, అదే సాక్షాత్తు శివుని స్వరూపమని గ్రహించారు. ఆ అగ్నిస్తంభమే కాలక్రమేణా చల్లబడి భూమిపై స్వయంభూ

లింగంగా, అరుణాచల కొండగా వెలిసిందని స్థల పురాణం చెబుతోంది.

అసలు సృష్టి ముఖం లేదా సృష్టి రహస్యం అక్కడే జరిగిందా అంటే.. హిందూ పురాణాల ప్రకారం పంచభూతాలలో అగ్ని తత్వం అత్యంత ప్రధానమైనది. సమస్త సృష్టికి, చైతన్యానికి ఆ అగ్ని స్వరూపమే మూలమని భావిస్తారు. సృష్టికి సంబంధించిన లయకారక శక్తి అక్కడ ఆవిర్భవించడం వల్లనే ఆ ప్రాంతం అత్యంత శక్తివంతమైన ఆధ్యాత్మిక కేంద్రంగా మారింది. హిమాలయాలు మంచుతో కూడిన భౌతిక పర్వతాలైతే, అరుణాచలం కేవలం రాయి కాదు.. అది సాక్షాత్తు భూమి అంతర్భాగం నుంచి ఉద్భవించిన అగ్ని స్వరూపం. టెక్నాలజీ ఎంత పెరిగినా, శాస్త్రం ఎంత అభివృద్ధి చెందినా.. ఈ విశ్వం వెనుక ఉన్న ఆ దివ్య శక్తి ముందు మనిషి ఎప్పుడూ చిన్నవాడేనని ఈ క్షేత్రం నిరూపిస్తోంది.

అనాటి ఋషుల దివ్య దృష్టికి.. నేటి ఆధునిక శాస్త్రవేత్తల సాంకేతికతకు తేడా ఏమిటి? కాలం, గ్రహగతులు ముందుగానే అంచనా వేసిన ఋషులు.. నేడు మనిషి ఎందుకు అంతా ఖచ్చితంగా చెప్పలేకపోతున్నాడు?

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 30:

మనం మనుషులమే, అప్పట్లో ఉన్న ఋషులు కూడా మాంసపు ముద్దతో పుట్టిన మనుషులే. అయినా సరే, అప్పట్లో ఋషులు "ఈ అమావాస్యకు ఇది జరుగుతుంది, ఈ పౌర్ణమి గడియల్లో ఈ విపత్తు వస్తుంది, ఈ సమయంలో ఈ అద్భుతం ఆవిష్కృతమవుతుంది" అని వేదాలు, కాలజ్ఞానాల ద్వారా అక్షరాలా ఒక్క పొరపాటు కూడా లేకుండా ఖచ్చితంగా చెప్పారు. మరి నేడు విజ్ఞాన శాస్త్రం ఎంతో అభివృద్ధి చెందింది, సాంకేతికత ఉరకలేస్తోంది, రాకెట్లు, అత్యున్నత కంప్యూటర్లు వచ్చాయి. అయినా సరే నేటి మానవుడు రేపు ఏం జరుగుతుందో, మృత్యువు ఎప్పుడొస్తుందో, కాలం ముందుగానే ఏ క్షణంలో ఏ మార్పు తెస్తుందో అంత కచ్చితంగా ఎందుకు చెప్పలేకపోతున్నాడు? అప్పుడు వాళ్ల మేధాశక్తి గొప్పదా? లేక నేటి మనిషి విజ్ఞానం గొప్పదా? దీని వెనుక ఉన్న అసలు రహస్యం ఏమిటో ఇప్పుడు విపులంగా చూద్దాం.

మొదటిగా అప్పట్లో ఋషులు మనుషులుగానే ఉన్నప్పటికీ, వాళ్ళు తమ ఇంద్రియాలను, మనసును పూర్తిగా నిగ్రహించుకుని తీవ్రమైన తపస్సు చేశారు. తపస్సు అంటే కేవలం కూర్చోవడం కాదు, ప్రకృతిలోని శక్తులతో మమేకం కావడం. ఆ కాలంలో కాలుష్యం లేదు, మానసిక ఒత్తిడి లేదు, చెడిపోని స్వచ్ఛమైన ఆహారం, గాలి ఉండేవి. దానివల్ల వారి మెదడుకు, ఆత్మకూ



అద్భుతమైన శక్తి లభించింది. దీన్నే మనం 'దివ్య దృష్టి' లేదా 'యోగ శక్తి' అంటాం. వాళ్ళు బాహ్య ప్రపంచాన్ని చూసి లెక్కలు కట్టలేదు, తమ అంతరంగంలోకి ప్రయాణించి విశ్వం యొక్క గతిని గ్రహించారు. అందుకే అమావాస్య, పౌర్ణమి గడియలు, గ్రహణాల సమయాలను వారు ఏమాత్రం తేడా లేకుండా కచ్చితంగా చెప్పగలిగారు.

?మరి నేటి మానవుడి పరిస్థితి ఏంటి? సాంకేతికత పెరిగింది నిజమే, కానీ మనిషి స్వార్థం, కాలుష్యం, ప్రకృతిని నాశనం చేయడం విపరీతంగా పెరిగింది. నేటి మనిషి కేవలం భౌతిక ప్రపంచం చుట్టూ, యంత్రాల చుట్టూ తిరుగుతున్నాడు తప్ప, తన అంతర్గత శక్తిని పూర్తిగా కోల్పోయాడు. మన దగ్గర కంప్యూటర్లు ఉన్నాయి, శాస్త్ర పరిజ్ఞానం ఉంది, కానీ ప్రకృతితో మనకు ఉన్న ఆత్మబంధం తెగిపోయింది. అందుకే నేటి విజ్ఞాన శాస్త్రం ఏదీ వంద శాతం కచ్చితంగా కాలం ముందు నిలబడలేకపోతోంది.

ఇక ఋషులు ఎన్ని సంవత్సరాలు బతికారు అనే విషయానికి వస్తే, అప్పట్లో వారు యోగ సాధన, ప్రాణాయామం, ఆయుర్వేద మూలికల ద్వారా వందల సంవత్సరాలు జీవించారు. మృత్యువును కూడా కొంతవరకు తమ నియమాలతో నియంత్రించగల శక్తి వారికి ఉండేది. కానీ కాలక్రమేణా కలియుగ ప్రభావం వల్ల మనుషుల ఆయుష్షు తగ్గిపోయింది.

అప్పుడు ప్రకృతి ఋషులకు సహకరించిందా అంటే.. ఖచ్చితంగా సహకరించింది. ఎందుకంటే ఋషులు ప్రకృతిని తల్లిలా భావించి పూజించారు, చెట్లను, నదులను దైవంగా కొలిచారు. ప్రకృతి రహస్యాలను ఛేద?? వారు హింసా మార్గాన్ని కాకుండా, శాంతి మార్గాన్ని ఎంచుకున్నారు. కానీ నేటి మానవుడు ప్రకృతిని దోచుకుంటున్నాడు, దాని నియమాలను ధిక్కరిస్తున్నాడు. ప్రకృతికి వ్యతిరేకంగా వెళ్తున్నాడు కాబట్టే, ప్రకృతి రహస్యాలు నేటి మనిషికి అంతుచిక్కడం లేదు.

చివరకు చెప్పేది ఏమిటంటే, అప్పట్లో ఋషుల శక్తి గొప్పది ఎందుకంటే అది ఆత్మశక్తి, ప్రకృతితో మమేకమైన తపశ్శక్తి. నేటి మనిషిది కేవలం భౌతిక పరిజ్ఞానం, యంత్రాలపై ఆధారపడే శక్తి మాత్రమే. విధి రాతను, చావును లేదా భవిష్యత్తును పూర్తిగా ఆపలేకపోవడానికి కారణం మనిషి బలహీనత కాదు, ఈ సృష్టికి కొన్ని కఠినమైన నియమాలు ఉంటాయి. ఆ నియమాలను ఎవరూ మార్చలేరు. ఋషులు ఆ నియమాలను ముందే దర్శించి చెప్పగలిగారు, నేటి మనిషి వాటిని చూసి ఆశ్చర్యపోతున్నాడు అంతే

రాకెట్లు, ఫోన్లు కనిపెట్టిన మనిషి.. చావును మాత్రం ఎందుకు ఆపలేకపోతున్నాడు? అసలు మృత్యువు రహస్యం ఏమిటి? విధి విధానమా లేక శాస్త్రం అంతుచిక్కని మహా రహస్యమా?

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 30:
మనుషులమైన మనం నేడు ఎన్నో అద్భుతాలు సాధించాం. ఆకాశాన్ని తాకే రాకెట్లను తయారు చేశాం, అంతరిక్షంలోకి దూసుకెళ్తున్నాం, సెకన్ల వ్యవధిలో ప్రపంచం నలుమూలలతో మాట్లాడే ఫోన్ సాంకేతికతను తెచ్చాం. గడియారం ముల్లు తిరిగే లోపే ఏ మూలన ఉన్న సమాచారమైనా చేతిలోకి తెచ్చుకుంటున్నాం. ఇప్పుడు సాంకేతికత ఎంతగాపెరిగిందంటే.. ఫలానా నిమిషానికి బిడ్డను పుట్టిస్తామని చెప్పి శస్త్రచికిత్స చేసి సరిగ్గా అదే నిమిషానికి భూమి మీదకు తీసుకువస్తున్నారు. అలాగే ఏ గంటకు, ఏ నిమిషానికి ఎలాంటి క్లిష్టమైన శస్త్రచికిత్స చేయాలో కూడా వైద్యులు క్షణం తేడా లేకుండా పక్కాగా చేసి ప్రాణాలు కాపాడుతున్నారు. ఇన్ని అద్భుతాలు చేస్తున్న మనిషి,సాంకేతికతతోసృష్టినేశాసించాలనుకుంటున్న మనిషి.. కేవలం ఒక్క 'చావు'ను మాత్రం ఎందుకు ఆపలేకపోతున్నాడు? అసలు చావు రాకుండా ఎందుకు చేయలేకపోతున్నాడు? ఇది విధి ఆడిన నాటకమా? లేక శాస్త్రవేత్తలకూ అంతుచిక్కని మహా రహస్యమా? దీని వెనుక ఉన్న అసలు నిజాలు ఏంటో ఇప్పుడు చూద్దాం.

?మొదటగా వైద్య రంగం ఎంత అభివృద్ధి చెందినా చావును ఎందుకు ఆపలేకపోతోంది అంటే, మన శరీరం అనేది ఒక జీవ యంత్రం. ఈ యంత్రానికి ఒక పరిమితి ఉంటుంది. వైద్యులు శస్త్రచికిత్స చేసి ప్రాణం కాపాడగలరు కానీ, ఆ శరీరంలో ఉండే కణాలు ఎప్పటికీ పనిచేసేలా అమర్చబడలేదు. మనిషి పుట్టినప్పటి నుంచి ప్రతిరోజూ శరీరంలోని

కణాలు పెరుగుతూ, పాతవి చనిపోతూ ఉంటాయి. ఒక నిర్దిష్ట వయసు వచ్చేసరికి ఆ కణాలు పునరుత్పత్తి అయ్యే శక్తిని కోల్పోతాయి. దీన్ని శాస్త్రవేత్తలు 'కణాల వృద్ధాప్యం' అంటారు. రోడ్డు మీద వెళ్లే కారు పాడైతే విడిభాగాలు మార్చవచ్చు, యంత్రం మార్చవచ్చు. కానీ మనిషి శరీరంలో ప్రతి కణాన్ని మార్చడం అనేది అసాధ్యం. గుండె ఆగిపోతే శస్త్రచికిత్స చేసి బతికిస్తారేమో కానీ, ఆ గుండె సహజంగా వృద్ధాప్యానికి గురై తనంతట తానుగా పని చేయడం మానేస్తే దాన్ని శాశ్వతంగా ఆపడం ఏ సాంకేతికత వల్ల కూడా కావడం లేదు.

?ఇక రెండోది.. ఇది విధి విధానమా లేక శాస్త్రం చేతకానితనమా అంటే, ఇక్కడ రెండు కోణాలు ఉన్నాయి. ఒకవైపు శాస్త్ర పరంగా చూస్తే, ప్రకృతిలో ప్రతి పుట్టుకకూ ఒక చావు ముడిపడి ఉంది. జీవరాశుల సమతుల్యత కాపాడబడాలంటే పాతవి పోయి కొత్తవి రావాలి. ఒకవేళ చావు అనేది లేకపోతే, భూమి మీద మనుషులు చావకుండా అలాగే ఉండిపోతే.. కొద్ది రోజుల్లోనే తినడానికి తిండి ఉండదు, ఉండటానికి స్థలం చాలదు, ఈ భూగోళమే నాశనం అయిపోతుంది. అందుకే ప్రకృతి ఈ మృత్యువు అనే చట్టాన్ని ఎంతో పక్కాగా సృష్టించింది.

?మరోవైపు ఆధ్యాత్మిక కోణంలో, మన పెద్దలు చెప్పినదాని ప్రకారం చావు అనేది శరీరానికి మాత్రమే కానీ ఆత్మకు కాదు. మనిషి ఎప్పుడైతే పుడతాడో, వాడి ఆయువు తీరు తెన్నులు ముందే నిర్ణయించబడి ఉంటాయి అంటారు. అందుకే పెద్దలు 'ఎవరి చావు ఎప్పుడు రాసిపెట్టి ఉందో ఎవరికీ తెలియదు' అంటారు. ఎంతటి శాస్త్రవేత్త అయినా, ఎంతటి కోటీశ్వరుడైనా, వైద్యుడు అయినా సరే.. ఆ నూలు పోగు తెగిపోయే సమయం వచ్చినప్పుడు ఎవరూ ఆపలేరు. రాకెట్లు తయారు చేసి చంద్రుడిపైకి వెళ్ళగలిగిన మనిషి, తన సొంత గుండె ఎప్పుడు ఆగిపోతుందో కచ్చితంగా ముందే చెప్పలేకపోవడానికి కారణం ఈ ప్రకృతి శక్తి ముందు మనిషి ఎంత చిన్నవాడో తెలియజేయడమే.

?చివరకు చెప్పేది ఏమిటంటే, సాంకేతికత ఎంత పెరిగినా మృత్యువును జయించడం ఎవరివల్ల కాలేదు, భవిష్యత్తులో కూడా కాలేదు. చావును ఆపలేకపోవడం అనేది మనిషి అసమర్థత కాదు, ఈ సృష్టి నియమం. పుట్టుక ఎంత సహజమో, చావు కూడా అంతే సహజం. ఈ నిజాన్ని అంగీకరించినప్పుడే మనిషి జీవితానికి ఒక అర్థం, పరమార్థం దొరుకుతాయి.

'రన్ ఫర్ యూనిటీ'లో శాసన విభాగం భాగస్వామ్యం

జాతీయ ఐక్యత, సమగ్రత పరిరక్షణకు పునరంకితం

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 31:

జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకుని న్యూఢిల్లీలోని మేజర్ ధ్యాన్‌చంద్ జాతీయ స్టేడియంలో శనివారం నిర్వహించిన 'రన్ ఫర్ యూనిటీ'లో కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖకు చెందిన శాసన విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. సర్దార్ వల్లభభాయ్ పటేల్ 151వ జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి అమిత్ షా ప్రముఖుల సమక్షంలో జెండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ.. భారత రాజకీయ ఏకీకరణలో సర్దార్ పటేల్ పోషించిన చారిత్రక పాత్రను గుర్తుచేశారు. దేశంలోని భాషా, సాంస్కృతిక, మత వైవిధ్యమే మన బలమని పేర్కొన్నారు. యువత సంక్షేమం, దేశ భవిష్యత్తు కోసం మాదకద్రవ్య రహిత భారత నిర్మాణానికి ప్రజలంతా సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

శాసన విభాగం కార్యదర్శి డాక్టర్ రాజీవ్ మణితోపాటు ఆ విభాగానికి చెందిన ఉన్నతాధికారులు, సిబ్బంది ఐక్యతా పరుగులో పాల్గొన్నారు. జాతీయ ఐక్యత, సమగ్రత, సమష్టి బాధ్యత అనే ఆదర్శాల పట్ల తమ నిబద్ధతను ఈ కార్యక్రమం ద్వారా చాటారు.

దేశాన్నిబలోపేతంచేసేవిలువలకుపునరంకితమయ్యేందుకు 'రన్ ఫర్ యూనిటీ' అవకాశం కల్పించిందని శాసన విభాగం పేర్కొంది. అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమ విజయవంతానికి తోడ్పడ్డారని తెలిపింది.

పత్తి దిగుమతులపై కస్టమ్స్ సుంకం మినహాయింపు పొడిగింపు

డిసెంబర్ 31 వరకు అమలు.. వస్త్ర పరిశ్రమకు ముడిసరుకు లభ్యత పెంపే లక్ష్యం

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 31:

దేశీయ వస్త్ర పరిశ్రమ ముడిసరుకు అవసరాలను దృష్టిలో ఉంచుకుని పత్తి దిగుమతులపై అమల్లో ఉన్న కస్టమ్స్ సుంకం మినహాయింపును కేంద్ర ప్రభుత్వం మరో రెండు నెలలు పొడిగించింది. అక్టోబర్ 31తో ముగియనున్న ఈ మినహాయింపు డిసెంబర్ 31 వరకు కొనసాగనుంది. ఇందుకు సంబంధించి కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని రెవెన్యూ విభాగం అక్టోబర్ 30న నోటిఫికేషన్ నంబర్ 35/2026--కస్టమ్స్‌ను జారీ చేసింది.దేశీయ వస్త్ర పరిశ్రమకు పత్తి లభ్యతను పెంచడం, పోటీ ధరలకు ముడిసరుకును అందుబాటులో ఉంచడం, దేశీయ తయారీకి ఊతమివ్వడం ఈ నిర్ణయం ప్రధాన ఉద్దేశమని ప్రభుత్వం తెలిపింది. ప్రత్యేక రకాల పత్తి అవసరాలను తీర్చడంతోపాటు వస్త్రాలు, దుస్తుల తయారీలో విలువ జోడింపును ప్రోత్సహించేందుకు ఈ చర్య దోహదపడనుందని పేర్కొంది.వస్త్ర పరిశ్రమ అవసరాలతోపాటు దేశీయ పత్తి రైతుల ప్రయోజనాలను సమతుల్యం చేయాల్సిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తిస్తున్నట్లు వెల్లడించింది. పత్తి సాగు నుంచి వస్త్రాలు, దుస్తుల తయారీ వరకు మొత్తం రంగం సుస్థిరంగా, దీర్ఘకాలికంగా అభివృద్ధి చెందేలా కృషి చేస్తున్నట్లు తెలిపింది.సుంకం మినహాయింపు పొడిగింపుతో వస్త్ర, దుస్తుల తయారీదారులు తమ ముడిసరుకు అవసరాలను తీర్చుకోవడంలో మరింత వెసులుబాటు పొందనున్నారు. ఉత్పత్తి వ్యయాల ఒత్తిడిని తగ్గించడంతోపాటు సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు ఈ నిర్ణయం తోడ్పడుతుందని ప్రభుత్వం అంచనా వేసింది. దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో భారత వస్త్ర ఉత్పత్తుల పోటీతత్వం మెరుగుపడుతుందని పేర్కొంది.ముడిసరుకు నిరంతర లభ్యత, పరిశ్రమల కార్యకలాపాల్లో సౌలభ్యం, పత్తి ఆధారిత ఉత్పత్తుల్లో విలువ జోడింపునకు ఈ చర్య సహాయపడనుంది. ఆర్థిక మంత్రిత్వ శాఖ నిర్ణయాన్ని కేంద్ర వస్త్ర మంత్రిత్వ శాఖ స్వాగతించింది. ప్రపంచ మార్కెట్‌తో అనుసంధానమైన, పోటీతత్వం కలిగిన వస్త్ర రంగాన్ని బలోపేతం చేస్తూ ఉపాధి కల్పన, దీర్ఘకాలిక అభివృద్ధికి కట్టుబడి ఉన్నట్లు తెలిపింది.

కుమ్మరి పెల్లిలో జ్యోతి పార్థివ దేహానికి నివాళు

లర్పించిన మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి

రాయికల్ ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 31:

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కుమ్మరిపల్లి గ్రామంలో బొల్లే లక్ష్మణ్ కుమార్తె జ్యోతి అనారోగ్యంతో మృతి చెందగా, మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి ఆమె పార్థివ దేహానికి నివాళులర్పించారు.

అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.

వారి వెంట. మాజీ జడ్పీ వైస్ చేర్మెన్ హరి చరణ్ రావు, కోలుముల రమణ, గ్రామ సర్పంచ్ గుమ్మడి సంతోష్, సర్పంచ్ స్వామి, గోపి రాజిరెడ్డి, కొయ్యడి మైపాల్,హరీష్ రావు, రవి, రాము, నాగిరెడ్డి తిరుపతిరెడ్డి, దొంతి నాగరాజ, ఇద్దాం నవీన్ , సంకే సాగర్, వద్లూరి శేఖర్, దొంతి మధు, నాగిరెడ్డి రఘు తదితరులు ఉన్నారు

రెండు పంచాయతీల అభివృద్ధికి అవకాశం కల్పించండి:

వైయస్సార్సీపి ఎంపీటీసీ అభ్యర్థి నాగరత్నమ్మ

అన్నమయ్య జిల్లా ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 31:

పుంగనూరు మండలం కుమ్మర నత్తం, గుడిసిబండ పంచాయతీల పరిధిలోని గ్రామాల్లో శనివారం వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీ అభ్యర్థి నాగరత్నమ్మ విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు, ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుసుకుని కరపత్రాలు పంపిణీ చేస్తూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను నాగరత్నమ్మ అభ్యర్థించారు, ఈ సందర్భంగా ఎంపీటీసీ అభ్యర్థి నాగరత్నమ్మ మీడియాతో మాట్లాడుతూ ఎంపీటీసీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసే సమయంలో అనేక అడ్డంకులు ఎదుర్కొన్నానని, తీవ్ర ఇబ్బందుల మధ్య నామినేషన్ సమర్పించానని తెలిపారు, నామినేషన్ వేసిన రోజే తన భర్త కొండ సముద్రం సుబ్బన్నపై టీడీపీ నాయకులు అక్రమ కేసులు పెట్టించి జైలుకు పంపించారని ఆమె ఆరోపించారు, భర్త జైలులో ఉన్నప్పటికీ గ్రామ ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ఎన్నికల ప్రచారం కొనసాగిస్తున్నానని ఆమె తెలిపారు, మాజీ మంత్రి ప్రస్తుత పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి ఆశీస్సులతో బరిలో నిలిచిన తనను రెండు పంచాయతీల పరిధిలోని గ్రామాల ప్రజలు తమ ఇంటి ఆడపడుచుగా ఆదరించాలని కోరారు, తనకు అవకాశం కల్పించి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపిస్తే భర్త జైలు నుంచి తిరిగి వచ్చిన అనంతరం ఆయనతో కలిసి గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె అన్నారు, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యమిస్తూ అభివృద్ధికి పాటుపడతానని నాగరత్నమ్మ తెలిపారు, ఈ ప్రచారంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

దేశ ఐక్యతకు పటేల్ కృషి చిరస్మరణీయం

ఢిల్లీలో 'రన్ ఫర్ యూనిటీ'ని ప్రారంభించిన అమిత్ షా

-2029 డిసెంబర్ 31 నాటికి మాదకద్రవ్య రహిత భారత్ లక్ష్యమని వెల్లడి

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 31:

సర్దార్ వల్లభభాయ్ పటేల్ దేశ చరిత్రనే కాకుండా భౌగోళిక స్వరూపాన్ని కూడా తీర్చిదిద్దిన మహనీయుడని కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి అమిత్ షా కొనియాడారు. అనేక సంస్థానాలను ఏకం చేసే క్లిష్టమైన బాధ్యతను చేపట్టి, నేడు మనం చూస్తున్న సమైక్య భారతదేశ పటాన్ని ఆవిష్కరించారని పేర్కొన్నారు. పటేల్ 151వ జయంతిని పురస్కరించుకుని జాతీయ ఐక్యతా దినోత్సవం సందర్భంగా శనివారం న్యూఢిల్లీలో నిర్వహించిన 'రన్ ఫర్ యూనిటీ'ని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాల్గొన్న వారితో ఐక్యతా ప్రతిజ్ఞ చేయించారు.

కార్యక్రమంలో ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ తరణ్‌జిత్ సింగ్ సంధు, కేంద్ర మంత్రి డాక్టర్ మన్‌సుఖ్ మాండవీయ, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రులు నిత్యానంద రాయ్, బండి సంజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ.. నరేంద్ర మోదీ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి పటేల్ జయంతిని జాతీయ ఐక్యతా దినోత్సవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. పటేల్ దేశ భౌగోళిక, రాజకీయ, సాంస్కృతిక ఏకీకరణకు కృషి చేయడంతోపాటు ప్రజలందరినీ ఒకే తాటిపైకి తీసుకొచ్చారని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో భారత్ విచ్ఛిన్నమవుతుందని ప్రపంచంలోని పలువురు అంచనా వేసినా, కేవలం 1,218 రోజుల్లోనే దేశాన్ని ఏకం చేసి అసాధ్యమనుకున్న కార్యాన్ని సుసాధ్యం చేశారని పేర్కొన్నారు. ఎంతోమంది నాయకులు జీవితకాలంలో సాధించలేనిది పటేల్ స్వల్పకాలంలోనే సాధించారని కొనియాడారు.

ఈ ఏడాది మార్చి 31 నాటికి దేశం నక్సలిజం నుంచి విముక్తి పొందిందని అమిత్ షా పేర్కొన్నారు. ఇప్పుడు మాదకద్రవ్య రహిత దేశ నిర్మాణం దిశగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. 2029 డిసెంబర్ 31 నాటికి దేశాన్ని పూర్తిగా మాదకద్రవ్య రహితంగా తీర్చిదిద్దడం లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. ప్రధాని మోదీ ఆకాంక్షిస్తున్న వికసిత్ భారత్ నిర్మాణానికి మాదకద్రవ్య రహిత భారతమే తొలి మెట్టు అని స్పష్టం చేశారు. యువతకు, వారి భవిష్యత్తుకు ఇది అత్యంత ప్రయోజనకరమైన విజయంగా నిలుస్తుందని అన్నారు.

మోదీ హయాంలో ఆర్టికల్ 370 రద్దు, నక్సలిజం నిర్మూలన, ఏకీకృత పన్ను విధానం అమలు వంటి కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయని అమిత్ షా తెలిపారు. మాదకద్రవ్యాల నుంచి దేశానికి విముక్తి కల్పించడం కూడా అత్యంత ప్రాధాన్యమైన లక్ష్యమని పేర్కొన్నారు.

దేశంలోని భాషా, సాంస్కృతిక, సంప్రదాయ వైవిధ్యమే మన గొప్ప బలమని అమిత్ షా అన్నారు. భాషలు, వస్త్రధారణ, విశ్వాసాలు, మతాలు వేరైనా దేశం ఎప్పుడూ ఐక్యంగానే నిలిచిందని చెప్పారు. పరస్పర సంభాషణ, విశ్వాసం, అందరినీ కలుపుకొని వెళ్లే దృక్పథంతో ఉమ్మడి జాతీయ గుర్తింపును నిర్మించుకున్నామని పేర్కొన్నారు. పటేల్ అందించిన ఐక్యతా సందేశాన్ని అనుసరిస్తూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

సోమనాథ్ ఆలయ పునర్నిర్మాణం దేశ నాగరికత, జాతీయ చైతన్య పునరుజ్జీవనానికి ప్రతీకగా నిలిచిందని అన్నారు. ఆ ఆలయ పునర్నిర్మాణ సంకల్పానికి పటేల్ శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు. ప్రస్తుతం ప్రధాని మోదీ నాయకత్వంలోని 'మేక్ ఇన్ ఇండియా', 'ఆత్మనిర్భర్ భారత్' కార్యక్రమాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో భారత్‌ను అగ్రస్థానానికి తీసుకెళ్లే దిశగా మార్గనిర్దేశం చేస్తున్నాయని తెలిపారు.

పటేల్ సేవలకు తగిన గుర్తింపు దక్కకుండా ప్రతిపక్షాలు అనేక సంవత్సరాలు ప్రయత్నించాయని అమిత్ షా ఆరోపించారు. సూర్యుడి వెలుగును కప్పిపుచ్చలేనట్లే పటేల్ కీర్తిని మరుగునపరచడం సాధ్యం కాలేదని వ్యాఖ్యానించారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మోదీ సంకల్పించి పునాది వేసిన 'స్టాట్యూ ఆఫ్ యూనిటీ' పటేల్ మహోన్నత వ్యక్తిత్వాన్ని దేశ ప్రజల ముందుంచిందని అన్నారు. అదే ప్రాంగణంలో ప్రధాని మోదీ దేశవ్యాప్తంగా వచ్చిన పోలీసు దళాల కవాతు గౌరవ వందనాన్ని స్వీకరించి జాతీయ ఐక్యతా సందేశాన్ని అందించనున్నారని తెలిపారు.

దేశ నిర్మాణానికి యువత అంకితం కావాలి: సోనోవాల్

అధికారులు, సిబ్బంది, మారిటైమ్ క్యాడెట్లతో జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 31:

సర్దార్ వల్లభభాయ్ పటేల్ అందించిన ఐక్యత, సమగ్రత స్ఫూర్తితో బలమైన భారతదేశ నిర్మాణానికి యువత కృషి చేయాలని కేంద్ర నౌకాశ్రయాలు, నౌకాయానం, జలమార్గాల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ పిలుపునిచ్చారు. పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం న్యూఢిల్లీలోని తన అధికారిక నివాసంలో మంత్రిత్వ శాఖ అధికారులు, ఉద్యోగులు, మారిటైమ్ క్యాడెట్లతో జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ చేయించారు.

దేశ ఐక్యత, సమగ్రత, భద్రతను కాపాడేందుకు అంకితభావంతో పనిచేస్తామని, ఈ సందేశాన్ని తోటి పౌరులకు చేరవేస్తామని పాల్గొన్నవారు ప్రతిజ్ఞ చేశారు. పటేల్ దూరదృష్టి, కార్యాచరణతో సాధ్యమైన జాతీయ సమైక్యతను పరిరక్షిస్తూ దేశ అంతర్గత భద్రతకు చిత్తశుద్ధితో తోడ్పడతామని సంకల్పించారు.

అంతకుముందు సోనోవాల్ పటేల్‌కు పుష్పాంజలి ఘటించారు. స్వతంత్ర భారత తొలి ఉపప్రధాని, హోంమంత్రిగా 560కి పైగా సంస్థానాలను ఏకం చేసి సమైక్య భారత నిర్మాణంలో పటేల్ అసాధారణ పాత్ర పోషించారని కొనియాడారు. దేశాన్ని ఒక్కటిగా నిలిపిన ఆయన సేవలకు దశాబ్దాలపాటు తగిన గౌరవం దక్కలేదని వ్యాఖ్యానించారు. ప్రధాని నరేంద్ర మోదీ 'స్టాట్యూ ఆఫ్ యూనిటీ' నిర్మాణం, జాతీయ ఐక్యతా దినోత్సవ నిర్వహణ ద్వారా పటేల్ వారసత్వానికి సముచిత గౌరవం కల్పించారని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా యువ మారిటైమ్ క్యాడెట్లతో మంత్రి ముచ్చటించారు. దేశం పట్ల వారిలోని ఉత్సాహం, అంకితభావం యువశక్తికి నిదర్శనమని అన్నారు. 'ఏక్ భారత్--శ్రేష్ఠ భారత్' మంత్రంతో పటేల్ ఆదర్శాలను ముందుకు తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. దేశ నిర్మాణంలో బాధ్యతాయుతంగా భాగస్వాములు కావాలని యువతకు సూచించారు.

ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ మరింత బలోపేతమై, 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా ఎదిగే లక్ష్యం వైపు ముందుకు సాగుతోందని సోనోవాల్ అన్నారు. 'ఏక్ భారత్--శ్రేష్ఠ భారత్' ఒక దార్శనిక లక్ష్యం నుంచి జాతీయ ఉద్యమంగా రూపుదిద్దుకుందని పేర్కొన్నారు. ఈశాన్య ప్రాంతం నుంచి పశ్చిమ తీరప్రాంతం వరకు నౌకాశ్రయాలు, నౌకాయాన మార్గాలు, అంతర్గత జలమార్గాలు దేశంలోని వివిధ ప్రాంతాలను అనుసంధానిస్తున్నాయని వివరించారు. వికసిత్ భారత్ ప్రయాణానికి భవిష్యత్తులో దిశానిర్దేశం చేయాల్సింది నేటి యువ క్యాడెట్లేనని అన్నారు.

కార్యక్రమంలో మంత్రిత్వ శాఖ కార్యదర్శి విజయ్‌కుమార్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. భారత రాజకీయ ఏకీకరణలో పటేల్ కృషిని స్మరించుకుంటూ, దేశ ఐక్యత, సమగ్రత, భద్రత పట్ల నిబద్ధతను పునరుద్ఘాటించేందుకు 2014 నుంచి అక్టోబర్ 31న జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.

వ్యసన రహిత భారత్ కోసం యువత ముందడుగు

మై భారత్--ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల్లో 96,700కు పైగా భాగస్వామ్యం

-న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 31:

వ్యసన రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా మై భారత్--జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా సైకిల్ ర్యాలీలు, వాకథాన్‌లు, పరుగులు నిర్వహించారు. 'నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్--100 వారాల సంకల్ప అభియాన్' ఏడో వారంలో భాగంగా అక్టోబర్ 30, 31 తేదీల్లో చేపట్టిన కార్యక్రమాలు 200కు పైగా విద్యాసంస్థల్లో జరిగాయి. వివిధ కార్యక్రమాల్లో మొత్తం 96,700కు పైగా భాగస్వామ్యం నమోదైంది.

రెండో నెల ఇతివృత్తమైన 'దృఢమైన యువత--వ్యసన రహిత యువత: శక్తి, సేవ' స్ఫూర్తితో ఈ కార్యక్రమాలను నిర్వహించారు. యువతలో శారీరక దృఢత్వం, ఆరోగ్యకర జీవనశైలి, సమాజ సేవను ప్రోత్సహించడంతోపాటు మాదకద్రవ్యాలు, ఇతర వ్యసనాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, స్థానిక ప్రజలు బహిరంగ ప్రదేశాలు, ప్రముఖ పౌర కేంద్రాల వద్ద కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ విభాగాలు 10 నుంచి 15 కిలోమీటర్ల మేర సైకిల్ ర్యాలీలు, 3 నుంచి 5 కిలోమీటర్ల మేర నడకలు, పరుగులు నిర్వహించాయి. వాకథాన్‌లు, పరుగుల్లో కలిపి 23,300 మందికి పైగా, సైకిల్ ర్యాలీల్లో 8 వేల మందికి పైగా యువత పాల్గొన్నారు. పాఠశాలల విభాగాలు, మహిళా బృందాలు, వృద్ధులు కూడా నడక కార్యక్రమాల్లో భాగస్వాములయ్యారు.

శారీరక దృఢత్వంతోపాటు సామాజిక చైతన్యానికి ప్రాధాన్యమిస్తూ వాలంటీర్లు వీధి నాటికలు, నినాద రచన, పాటల కార్యక్రమాలు నిర్వహించారు. మాదకద్రవ్యాల వినియోగం, తోటి వారి ఒత్తిడి, వ్యసనాల నుంచి కోలుకోవడం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. వీధి నాటికల ద్వారా 5,600 మందికి పైగా భాగస్వామ్యం నమోదు కాగా, నినాద రచన, సంగీత కార్యక్రమాల్లో 11,800 మందికి పైగా పాల్గొన్నారు. స్థానికులకు సులభంగా అర్థమయ్యే సృజనాత్మక పద్ధతుల్లో వ్యసన రహిత జీవన సందేశాన్ని చేరవేశారు.

పర్యావరణ బాధ్యతను పెంపొందించేందుకు నడుస్తూ, పరుగెత్తుతూ మార్గాల్లోని చెత్తను సేకరించే 'ప్లాగింగ్' కార్యక్రమాలు చేపట్టారు. వీటిలో 11,400 మందికి పైగా యువత పాల్గొని చెత్తను సేకరించారు. వేరు చేసిన వ్యర్థాలను స్థానిక పౌర సంస్థలకు అప్పగించారు. ముగింపులో నిర్వహించిన 'నషా ముక్త్ సంకల్పం'లో దాదాపు 26 వేల మంది పాల్గొని వ్యసన రహిత సమాజ నిర్మాణానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.యువ ప్రచారకర్తలు కార్యక్రమాల ఫొటోలు, రీల్స్‌ను ఇన్‌స్టాగ్రామ్‌లో చేమీంఫ్ఘువీబహ్బఋ హ్యాష్‌ట్యాగ్‌తో పంచుకుని ప్రచారాన్ని విస్తరించారు. యువత నాయకత్వంలో సామాజిక భాగస్వామ్యాన్ని పెంచుతూ ఆరోగ్యం, పర్యావరణ బాధ్యత, సమష్టి కార్యాచరణ ద్వారా వ్యసన రహిత, అభివృద్ధి చెందిన భారత్ లక్ష్యసాధనకు మై భారత్, ఎన్ఎస్ఎస్ కృషి చేస్తున్నాయి.

హాలహార్వి మండల జడ్పీటిసి అభ్యర్థి శ్రీమతి వైశాలి విస్తృత ప్రచారం.

- ప్రతి గ్రామంలో ఇంటింటి పర్యటన.

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 31:

ఆలూరు నియోజకవర్గం పరిధిలోని హాలహార్వి మండల జడ్పీటిసి స్థానిక సంస్థల ఎన్నికలలో నేపథ్యంలో బిజెపి జెడ్పీటిసి మహిళా అభ్యర్థి శ్రీమతి వైశాలి ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. మండలంలోని ప్రతి గ్రామాన్ని సందర్శిస్తూ సుడిగాలి పర్యటన నిర్వహిస్తున్నారు. ఇంటింటికి వెళ్లి ప్రజల ను ఓటర్లను ప్రత్యక్షంగా కలుసుకుంటూ తమ అభ్యర్థిత్వాన్ని పరిచయం చేసుకుంటున్నారు. ఈ సందర్భంగా శ్రీమతి వైశాలి మాట్లాడుతూ ఎన్నికల్లో కమలం గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించి ఆశీర్వదించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ప్రతి గ్రామంలోని ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడుతున్నారు మహిళలు, యువత, వృద్ధులను కలుసుకుంటూ వారి అభిప్రాయాలను తెలుసుకుంటున్నారు. ప్రజలతో మమేకమవుతూ ఎన్నికల ప్రచారాన్ని ముందుకు తీసుకు వెళుతున్నారు. మండలం పరిధిలోని అన్ని గ్రామాల్లో పర్యటిస్తూ ఓటర్ల మద్దతు కోరుతున్నారు. తనకు ఒక అవకాశం కల్పిస్తే జడ్పీటిసి సభ్యురాలుగా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మండల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తానని ప్రజలకు వివరిస్తున్నారు. గ్రామాల అభివృద్ధి ప్రజా సమస్య పరిష్కారం వంటి అంశాలపై ప్రజలతో చర్చిస్తూ తన ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రతి ఓటర్లు కలవడమే లక్ష్యంగా గ్రామాల వారీగా పర్యటనలు చేపడుతూ ముందుకు సాగుతున్నారు. కమలం గుర్తులు ప్రజల్లోకి తీసుకు వెళ్తూ ఓటు అభ్యర్థిస్తున్నారు. హాలహార్వి మండలంలో బిజెపి జడ్పీటిసి అభ్యర్థి శ్రీమతి వైశాలి నిర్వహిస్తున్న ఈ ఇంటింటి ప్రచారం ప్రస్తుత ఎన్నికల వాతావరణంలో భాగంగా వేడివేడిగా ప్రచారం సాగుతుంది. అనంతరం టిడిపి మండల కన్వీనర్ శ్రీధర్, బిజెపి యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బసవరాజు,

బిజెపి జిల్లా నాయకులు తిమ్మప్ప, మాజీ మండల కన్వీనర్ గుమ్మనూరు సుధాకర్ మాట్లాడుతూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులకు ప్రజలు ఆకర్షితులై కూటమి అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపిస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం అందుకే వారికి ప్రజలు పట్టం కట్టలేదు ప్రస్తుత స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా వారికి పరాభవం తప్పదని వారన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి అభ్యర్థులు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందించిన ట్రస్ట్ సభ్యులు.

- వెంకటాపురం సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు. కొండ యాకన్న గౌడ్

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 31:

తొర్రూరు,:ఆపదలో ఉన్న వారిని ఆదుకునే సేవా గుణాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని వెంకటాపురం సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు కొండ యాకన్న గౌడ్ అన్నారు. శనివారం మండలంలోని వెంకటాపురం గ్రామంలో ఆ గ్రామ సేవా ట్రస్ట్ కు ప్రతినెల దాతలు అందిస్తున్న సహకారంతో వెంకటాపురం గ్రామంలోని అంబేద్కర్ కాలనీలో పేద కుటుంబానికి చెందిన గుండాల చిన్న పెరమయ్య ఇటీవల అనారోగ్యంతో చనిపోవడంతో వారికి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించి ఘన నివాళి అర్పించిన అనంతరం అతని కుమారులు అయిన గుండాల నీలయ్య , కనకయ్యలకు 25 కేజీల సన్న బియ్యాన్ని కొండ యాకన్న గౌడ్ అందించారు. ఈ సందర్భంగా కొండ యాకన్న గౌడ్ మాట్లాడుతూ వెంకటాపురం గ్రామంలో వెంకటాపురం సేవా ట్రస్టును 2018 సంవత్సరం లో ప్రారంభించామని నాటి నేటి వరకు, (2026) సంవత్సరం వరకు విజయవంతంగా 8 సంవత్సరాల పైగా గ్రామంలోని దాతల సహకారంతో గ్రామంలో గల చాలా మంది

నిరుపేద కుటుంబాలకు ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం అందించడం మరియు ఆపద సమయంలో ఉన్నవారిని ఆదుకోవడం జరుగుతుందన్నారు. గ్రామంలోని నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందించడం, ఈ విధంగా గ్రామంలోని దాతల సహకారంతో ఎన్నో సేవా కార్యక్రమాలు విజయవంతంగా చేపట్టడం మాకెంతో సంతృప్తినిచ్చిందని అన్నారు. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలుపు తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండాల ఇంద్ర వెంకన్న, ఐలయ్య, వెంకన్న, రామయ్య, రామచంద్రు, సోమయ్య, ఉప్పలయ్య, చింతకుంట్ల రామచంద్రు , సోమక్క వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ నుండిసస్పెండ్ చేసినా వెనక్కి తగ్గని బెంగళూరు కిషోర్.. స్వతంత్ర అభ్యర్థిగా ముమ్మర ప్రచారం!

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 31:

ఆలూరు తెలుగుదేశం పార్టీ అధిష్టానం పార్టీ నుంచి సస్పెండ్ చేసినప్పటికీ ఏమాత్రం వెనక్కి తగ్గకుండా ఆలూరు జడ్పీటీసీ స్వతంత్ర అభ్యర్థిగా బెంగళూరు కిషోర్ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. పార్టీ నిర్ణయం అనంతరం స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలో కొనసాగుతున్న ఆయన మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలను కలుస్తున్నారు.

గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ఓటర్లతో మాట్లాడుతున్నారు. తన అభ్యర్థిత్వాన్ని ప్రజలకు వివరిస్తూ, ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలని తనకు కేటాయించిన బ్యాట్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి వేయించి నన్ను గెలిపించాలని కోరుతున్నారు.

గ్రామాల్లో నెలకొన్న స్థానిక సమస్యలు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకుంటూ ఓటర్లతో మమేకమవుతున్నారు.

ఎన్నికల ప్రచారంలో భాగంగా యువత, మహిళలు, రైతులు, వివిధ వర్గాల ప్రజలను కలుస్తూవారిఅభిప్రాయాలనుతెలుసుకుంటున్నారు

. తనను స్వతంత్ర అభ్యర్థిగా ఆదరించి, ఎన్నికల్లో అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

పార్టీ సస్పెన్షన్ నిర్ణయం నేపథ్యంలో బెంగళూరు కిషోర్ స్వతంత్ర అభ్యర్థిగా ప్రచారం కొనసాగించడం ఆలూరు రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. జడ్పీటీసీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా ఆయనకు ఓటర్లు భారీగా మద్దతు తెలుపుతారన్నది ఆయన ప్రచారంలోనే తెలుస్తున్నది.

ఆయన ప్రజల ముందుకు వెళ్లి ఎలాంటి అపరాధము చేయని నాకు ప్రస్తుత తెలుగుదేశం పార్టీ నాయకులు అధిష్టానం సస్పెన్షన్ చేసి నా మనసును గాయపరిచింది. అయినా ప్రజలకు సేవ చేయాలనే తపనతో మీ ముందుకు వస్తున్నాను . మీరు నన్ను ఆదరించి అక్కున చేర్చుకుంటారని భావిస్తున్నాను దయచేసి మీ బిడ్డలలో ఒక్కడిగా భావించి ఒక్క అవకాశం నాకు కల్పించి మీ సేవ చేసుకునే భాగ్యం నాకు దయచేయాలని ప్రతి ఓటర్లు కలుసుకొని తన బాధను వ్యక్తం చేస్తున్నారు. ఆయన మాటలు విన్న ప్రతి ఓటరు అతనికి జరిగిన అన్యాయాన్ని స్మరించుకుంటూ ఆయనకి అభయం ఇస్తున్నారు. మరి కొన్ని రోజులలోనే ప్రజలు ఆయనను ఎంత మాత్రం ఆదరిస్తున్నారనే విషయం బయట పడుతుందని ప్రజలే నాకు దేవుళ్ళు వారి ఆశీర్వాదం నాకెప్పుడూ ఉండాలని ఆయన మరీ మరీ ఆలూరు మండలం ఓటర్ దేవుళ్లకు శిరస్సు వంచి చేతులు జోడించి నమస్కరిస్తున్నారు.

పదవీ విరమణ అనంతరం ఆరోగ్య వంతమైన జీవితం గడుపాలి.

-ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 31:

గార్ల పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న తేజావత్ శ్యామ్ (ఎజ-2085) పదవీ విరమణ సందర్భంగా జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని ఎస్పీ కార్యాలయంలో వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ హెడ్ కానిస్టేబుల్ తేజావత్ శ్యామ్‌ను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. పోలీస్ శాఖలో విధులు నిర్వహించిన కాలంలో ఆయన అందించిన సేవలను, విధి నిర్వహణలో చూపిన అంకితభావం, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన పనితీరును ఎస్పీ అభినందించారు.

ప్రభుత్వ ఉద్యోగంలో పదవీ విరమణ అనేది ఒక బాధ్యతాయుతమైన ప్రయాణానికి ముగింపు మాత్రమేనని, జీవితంలో మరో కొత్త అధ్యాయానికి ప్రారంభమని పేర్కొన్నారు. పోలీస్ శాఖలో సుదీర్ఘకాలం ప్రజలకు, సమాజానికి సేవలందించిన ఉద్యోగులు పదవీ విరమణ అనంతరం కూడా తమ అనుభవాలను సమాజానికి ఉపయోగపడేలా కొనసాగించాలని సూచించారు.

పదవీ విరమణ తర్వాత ఉద్యోగ ఒత్తిళ్లకు దూరంగా ఉంటూ కుటుంబ సభ్యులతో ఆనందంగా సమయం గడపాలని, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. మానసిక ప్రశాంతతకు ప్రాధాన్యతనిస్తూ ఇష్టమైన కార్యక్రమాల్లో పాల్గొంటూ సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు.

తేజావత్ శ్యామ్‌కు పదవీ విరమణ అనంతర జీవితం ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.

ముధోల్ నియోజకవర్గంలోని 6 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి – కలెక్టర్ కు మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి వినతి

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 31:

ముధోల్ నియోజకవర్గంలోని బాసర, ముధోల్, తానూర్, లోకేశ్వరం, నర్సాపూర్ (జి) మండలాలతో పాటు మరో మండలాన్ని కూడా కరువు మండలాలుగా ప్రకటించాలని ముధోల్ మాజీ శాసనసభ్యులు జి. విఠల్ రెడ్డి నిర్మల్ జిల్లా కలెక్టర్ ను కోరారు.

శనివారం నిర్మల్ జిల్లా కలెక్టరేట్ లో కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ మండలాల్లోని రైతులకు పంట నష్ట పరిహారం, ఇన్ పుట్ సబ్సిడీతో పాటు ఇతర సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే తాగునీటి కొరతను దృష్టిలో ఉంచుకుని తాగునీటి కోసం బోర్లను మంజూరు చేయాలని, పశువులకు మేత సౌకర్యం కల్పించాలని కోరారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని పలు మండలాల్లో ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని, వర్షాలు సకాలంలో కురవకపోవడం వల్ల పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కరువు మండలాలుగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైతులకు న్యాయం జరిగే వరకు తన పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

రామసముద్రం ఎక్సైజ్ ఎస్సై నారాయణ స్వామి పదవీ విరమణ ఘన సన్మానం

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 31:

రామసముద్రం ఎక్సైజ్ ఎస్సై నారాయణ స్వామి పదవీ విరమణ సందర్భంగా శనివారం ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ శాఖ అధికారులు, సిబ్బంది ఆయనను దుశ్శాలువాతో సన్మానించి, పూలమాలలు వేసి ఘనంగా వీడ్కోలు పలికారు. నారాయణ స్వామి తన సర్వీసులో నిబద్ధతతో, నిజాయితీతో పని చేసి మంచి పేరు తెచ్చుకున్నారని అధికారులు కొనియాడారు. ఎక్సైజ్ శాఖలో ఆయన చేసిన సేవలు మరువలేనివని, పదవీ విరమణ తర్వాత కూడా ఆయన ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.ఆయన మాట్లాడుతూ నాస్వస్థలం కదిరి నావిద్యాబ్యాసం ఉమ్మడి అనంతపురం జిల్లాలో విద్యాబ్యాసం చేశానని, కడప, అనంతపురం, ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఎక్సైజ్ కానిస్టేబుల్ గా బాధ్యతలు తీసుకొని అంచెలు అంచెలుగా ఎస్సై గా రామసముద్రం మండలం కు వచ్చి పదవీ విరమణ చేశానని నాకు నాకు సహాయ సహకారాలు ఆదించిన నాపై అధికారులు,మండల సిబ్బంది ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్న ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ యల్లయ్య , హెడ్ కానిస్టేబుల్ జి. మహ్మద్ ఆలీ, శేఖర్, శ్రీనివాసులు, యశోద,శివ, శివప్రసాద్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకలు. జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 31:

భారతదేశ తొలి ఉప ప్రధానమంత్రి, ఉక్కుమనిషిగా పేరుగాంచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకలను మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఏబీ ఫంక్షన్స్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రజాప్రతినిధులు, డీఎస్పీలు తిరుపతిరావు, శ్రీనివాస్, విజయ్ ప్రతాప్‌తో పాటు పోలీసు అధికారులు, సిబ్బంది పుష్పాంజలి ఘటించి ఆయన దేశానికి అందించిన సేవలను స్మరించుకున్నారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, స్వాతంత్ర్యం అనంతరం దేశంలోని వందలాది సంస్థానాలను భారత యూనియన్‌లో విలీనం చేసి, అఖండ భారత నిర్మాణానికి పటిష్టమైన పునాదులు వేసిన గొప్ప నాయకుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని పేర్కొన్నారు. దేశ సమైక్యత, సమగ్రత కోసం ఆయన

ప్రదర్శించిన దూరదృష్టి, ధైర్యం, నాయకత్వ లక్షణాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. భిన్నత్వంలో ఏకత్వమే భారతదేశ ప్రత్యేకత అని, కుల, మత, ప్రాంతీయ భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో ముందుకు సాగాలని సూచించారు. దేశ ఐక్యత, సమగ్రత, అంతర్గత భద్రతను పరిరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని, ఈ విషయంలో పోలీసు శాఖ మరింత నిబద్ధతతో

పనిచేయాలని పేర్కొన్నారు.

అనంతరం జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎస్పీ పోలీసు అధికారులు, సిబ్బందితో జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ చేయించారు. దేశ ఐక్యత, సమగ్రత, భద్రతను కాపాడేందుకు అంకితభావంతో పనిచేస్తామని, ప్రజలందరిలో సోదరభావం, ఐక్యతా స్ఫూర్తిని పెంపొందించేందుకు

రఘుపతి పేటలో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం..

- మృతుల కుటుంబాలకు ఇద్దరికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 31:

కల్వకుర్తి మండలం రఘుపతిపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బాలస్వామి కుమారుడు వి.ఉదయ్ కుమార్ (24), లక్ష్మయ్య కుమారుడు వి.భరత్ కుమార్ (25) లు గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం శనివారం నాడు రఘుపతి పేటలోని మృతి చెందిన ఉదయ్ కుమార్ తండ్రి మాజీ సర్పంచ్ బాలస్వామినీ,అలాగే భరత్ కుమార్ తండ్రి లక్ష్మయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం ఒక్కొక్కరికి ఎడ్మ కిష్టారెడ్డి మెమోరియల్ ట్రస్టు ద్వారా 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు.కుటుంబ సభ్యులు చేతికొచ్చిన కొడుకు చనిపోవడంతో బోరున విలపించారు. వారికి ఎడ్మ సత్యం వెన్ను తట్టి ధైర్యాన్ని ఇచ్చారు. పెళ్లిడు కొచ్చిన పిల్లలు మృతి చెందడం బాధాకరమని ఇరువురు కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం వ్యక్తపరిచారు. మృతుల కుటుంబాలను పరామర్శించిన వారిలో జిల్లెల్ల మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య,స్థానిక వార్డు మెంబర్లు పెరుమాండ్ల రవి,అంజయ్య

గౌడ్,మాజీ ఉప సర్పంచ్ టి.నాగరాజు,మాజీ వార్డ్ మెంబర్ మసూద్ మరియు నాగేష్ గౌడ్,బచ్చయ్య మధుకరు రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి,లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.

జీవితాన్ని ప్రేమించు: నిజాన్ని స్వీకరించు -- నిమిషాన్ని ఆస్వాదించు అంగీకారమే ఆరంభం -- ఆస్వాదనతోనే సంపూర్ణం

ట్రైనెట్ న్యూస్ ప్రత్యేక కథనం:

రాత్రి భోజనం ముగించుకొని అలా సోఫా మీద కాస్త వాలగానే ఆలోచనలు మొదలయ్యాయి. "ఈ ఉద్యోగంలో సంపాదించే జీతం ఎప్పుడు పెరుగుతుందో? ఒకవేళ పెరగకపోతే ఇలాగే గడిపేయాల్సి వస్తుందేమో.. ఒకవేళ వేరే ఉద్యోగం దొరకాలంటే ఈ వయసులో సాధ్యమవుతుందా? పిల్లలని ఊరు గాని ఊరు తీసుకువచ్చా. ఉద్యోగ రీత్యా ఒకవేళ మళ్లీ వేరే ఊరికి వెళ్లాల్సి వస్తే, అక్కడ ఎలాంటి వాతావరణం ఉంటుందో, వాళ్ళకి ఎలాంటి చదువు అందుతుందో, అసలు నేను ఇల్లు కట్టుకొని స్థిరపడగలనా? ఒకవేళ ఉద్యోగం మారాల్సి వస్తే, ఊరు మారాల్సి వస్తే, ఏ ప్రాంతంలో ఇల్లు కట్టుకోగలుగుతాను?" అంటూ ఇవే ఆలోచనలు. ఆ రాత్రి సరిగ్గా నిద్ర పట్టనే లేదు. ఇది ఈ ఒక్కరోజు జరిగింది కాదు. చాలా రోజుల నుంచి ఇవే ఆలోచనలతో పనిచేసుకోనివ్వని పగళ్ళు, నిద్రలేని రాత్రులు. ఉదయం స్నానమయ్యాక అలా రైల్వే స్టేషన్ దగ్గర్లో ఉన్న ఒక టీ స్టాల్ దగ్గరికి వెళ్ళాడు. అతను ప్రతిరోజు అక్కడికి వెళ్లే వ్యక్తి కాబట్టి అతనిని చూడగానే గుర్తుపట్టి ఆ షాపు యజమాని కూతురు టీ తెచ్చి ఇచ్చింది. మీ నాన్నగారు లేరా అని అడిగాడు. అంతలోనే అటుగా వస్తున్న ఆ షాపు యజమాని "దగ్గర్లో మా కొత్త షాపు ప్రారంభించడం కోసం పనులు జరుగుతున్నాయి. అక్కడికే వెళ్లి వస్తున్నాను" అన్నాడు నవ్వుతూ.

ఆ యాజమాని ముఖంలో ఆ నవ్వుని చూసి "ఇంత సంతోషం నేను అద్దంలో చూసుకొని చాలా రోజులైంది కదా" అనుకున్నాడు. వెంటనే " మీరు ఏం చదివారు? మీకెంతమంది పిల్లలు?" అని అడిగాడు. "చదివించే స్తోమత మా తల్లిదండ్రులకు లేకపోవడం వల్ల నేను పెద్దగా ఏమీ చదువుకోలేదు. నాకు ముగ్గురు పిల్లలు. ఇప్పుడు మీకు టీ తెచ్చి ఇచ్చింది నా చిన్న కూతురు." అని ఆ యజమాని సమాధానమిచ్చాడు. "మరి మీరు ఏం చదువుకోలేదు కదా. మీ పిల్లల చదువులు, వాళ్ల పెళ్లిళ్ల గురించి మీకేం దిగులుగా లేదా? అంత సంతోషంగా ఎలా ఉండగలుగుతున్నారు?" అని అడిగాడు. దానికి ఆ షాపు యజమాని సమాధానమిస్తూ "ఎందుకండీ దిగులు. నేను ఫలానా ఊళ్లో, ఫలానా వాళ్లకు పుట్టాలని అనుకున్నానా? ఫలానా స్నేహితులు కావాలని అడిగానా? జీవితం అలా జరిగిపోతూ ఉంటుంది. మనం కాలగమనంలో వెళుతూనే ఉండాలి. నదీ ప్రవాహంలో ఎన్నో రాళ్లు అడ్డు వస్తాయి కానీ వాటి దగ్గరే ఆ ప్రవాహం ఆగిపోదు కదా. ఆ రాళ్ల పక్క నుండి మరో దారి చూసుకొని నది వెళ్లిపోతూనే ఉంటుంది. జీవితం కూడా అంతే. ఏ ఒక్క కష్టం దగ్గరో జీవితం ఆగిపోకూడదు. ఇక భవిష్యత్తు గురించి అంటారా.. అది బాగుండాలని ఆశిస్తాం కానీ ఎలా ఉంటుందో? ఏమవుతుందో? అని అనుక్షణం భయపడుతూ ఉంటే నడిచే ఈ రోజులను ప్రశాంతంగా గడపలేం కదా" అని అన్నాడు.

"నేను పుస్తకాలు మాత్రమే చదివాను. అతను జీవితాన్ని చదివాడు" అనుకుంటూ టీ తాగి అక్కడ నుంచి వెనుతిరిగాడు.

ఇక్కడ మనం గమనించాల్సింది ఏమిటంటే భవిష్యత్తు గురించి ఆలోచన మంచిదే, దానికోసం ప్రయత్నమూ మంచిదే కానీ అస్తమానం నా జీవితం ఇలా ఎందుకు ఉంది? ఏమైపోతుందో? అనుకుంటూ నిరాశలో బ్రతికేయడం సరైనది కాదు.

మన చేతిలో ఉన్న టీ కప్పు "ఏ రంగులో ఉంటే బాగుండేది? అది ఏ సైజులో ఉంటే అందంగా ఉండేది? కింద పడితే పగులుతుందా? పగిలితే మళ్ళీ అతుకుతుందా?" అనుకుంటూ ఇన్ని ఆలోచనల్లోనే ఉంటే ఆ "కప్పులో ఉన్న టీ ని ఎప్పుడు ఆస్వాదిస్తావు". జీవితం కూడా అంతే.

మూడు గంటలు రాసే ప్రశ్న పత్రంలో కూడా అన్నీ నువ్వు అనుకున్న ప్రశ్నలే రావు కదా. మనం చూసే సినిమాలో ప్రతి సన్నివేశం చివరిదాకా మనం అనుకున్నట్టుగానే ఉండదు కదా. అలా ఉంటే ఆ రెండున్నర గంటల సమయం మనకు బోర్ కొడుతుంది. మరి 60 – 70 ఏళ్ల మన జీవితం మొత్తం మనం అనుకున్నట్టుగానే జరిగిపోతూ ఉంటే మనకు మాత్రం

జీవితం చప్పగా అనిపించదా?

"మనిషి ఎంతైనా కష్టపడొచ్చు, కానీ బాధ పడకూడదు. కష్టం శరీరానికి సంబంధించినది, బాధ మనసుకి సంబంధించినది." అని నా ప్రియ మిత్రుడు రాఘవేంద్ర చెప్పిన వాక్యం ఇక్కడ గుర్తుచేసుకోవడం అవసరం.

ఎలాంటి పరిస్థితులు ఎదురైనా, ముందు దాన్ని అంగీకరించడం నేర్చుకో. "సరే అలా జరిగింది. ఇప్పుడు ఏం చేయాలి" అని ఆలోచించు. అంతేగాని "ఇలా ఎందుకు జరిగింది? నాకే ఎందుకు జరిగింది?" అంటూ నిరాశలో "ఏం జరుగుతుందో" అన్న భయంతో ఉండిపోకు. జీవితం ఎలా ఉన్నా ముందు దాన్ని అంగీకరించగలిగితే ముమ్మందు జీవితాన్ని ఆస్వాదించగలుగుతావు.

రోజు మొత్తం రాత్రే ఉంటే పగటి వెలుగులు ఎలా తెలుస్తాయి? రోజు మొత్తం పగలే ఉంటే చంద్రుడి వెన్నెల ఎలా ఆస్వాదించగలవు? కాబట్టి రోజులో పగలు, రాత్రి ఎంత ముఖ్యమో జీవితంలో కష్టం, సుఖం రెండూ ముఖ్యమే. కష్టం నిన్ను మరింత చురుకైన వ్యక్తిగా తయారు చేస్తుంది. నీ మెదడుకు మరింత పదును పెడుతుంది. నిన్ను మరింత ఉన్నత స్థానానికి ఎదిగేలా తోడ్పడుతుంది.

నువ్వు అనుకున్నది జరగనప్పుడు ఇంకొక మార్గం ఉందేమో గమనించు. నా అనుకున్న వ్యక్తులు మోసం చేస్తే "ముమ్మందు వారివల్ల మరింత పెద్ద నష్టం చవిచూసే పరిస్థితి నుండి బయటపడినందుకు" సంతోషించు. నీ కష్టానికి తగిన ప్రతిఫలం రాలేదంటే నీ శ్రమలో లేదా ఆలోచనలో ఎక్కడ సరి చేసుకోవాలో గమనించు. దారిని లేదా గమ్యాన్ని మార్చు. అంతే గానీ అక్కడే ఆగిపోకు.

సంగీతమో, నాట్యమో, పాడటమో నేర్చుకో...క్రికెట్, వాలీబాల్ లాంటి ఏదైనా ఆటలో ప్రావీణ్యం సంపాదించు. నిరాశ నిన్ను చుట్టుముడితే ఎవరో వచ్చి ఓదారుస్తారు అని ఎదురు చూడకు. ఆ సంగీతమో, నువ్వు నేర్చుకున్న ఏ ఆటలోనో నిమగ్నమై నువ్వే మళ్ళీ ప్రశాంతత పొందగలగాలి.

ఎవరూ కూడా అన్నీ నేర్చుకున్న తర్వాతనే పుట్టరు. పడుతూ లేస్తూ నేర్చుకుంటూనే ఉంటాం. జీవితంలో ఏదేమైనా సరే.. సంతోషంగా రోజులు గడపడం ప్రారంభించు..నీ చుట్టూ ఉన్న వాళ్ళతో నవ్వులు పూయించు.

ఎన్ని కోట్లు పెట్టినా మళ్లీ ఈ జీవితాన్ని కొనలేవు. అంత విలువైన ఈ జీవితాన్ని నిరాశతో, నిస్పృహ తో నింపకు.

చివరిగా ఒక్క మాట:

పంచుకున్న సంతోషాలు

పెంచుకున్న నవ్వులు తోడుగా నిలిచిన సందర్భాలు

ధైర్యంచెప్పిన క్షణాలుతట్టుకుని నిలబడిన రోజులుగెలిచిన సందర్భాలు..

ఏవైనా.. ఎంతైనా..వీలైనన్ని ఎక్కువ జ్ఞాపకాలు నింపుకోవడమే జీవితం.

M. Jaya Krishna Reddy
M.S. (Counseling & Psychotherapy)
Motivational Speaker
Cell: 9640 21 55 41

కాచం సత్యనారాయణ కుటుంబానికి మంద కృష్ణ మాదిగ పరామర్శ భిక్షమయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు

నార్కట్‌పల్లి, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 31:

తండ్రిని కోల్పోయిన తెలంగాణ ఉద్యమకారుడు కాచం సత్యనారాయణను ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ పరామర్శించారు. నార్కట్‌పల్లి మండలం అమ్మనబోలు గ్రామంలోని ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సత్యనారాయణ తండ్రి కాచం భిక్షమయ్య (86) బుధవారం తెల్లవారుజామున గుండెపోటుతో కన్నుమూశారు. ఈ విషయం తెలుసుకున్న మంద కృష్ణ మాదిగ గ్రామానికి చేరుకుని భిక్షమయ్య చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం సత్యనారాయణతో, కుటుంబ సభ్యులతో మాట్లాడి వారిని ఓదార్చారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కమిషన్ తన బాధ్యతలను నిర్వర్తించడంలో విఫలమైతుందని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు.

హైద్రాబాద్ , ట్రైనెట్ న్యూస్, అక్టోబర్,31

.ఎన్నికల కమిషన్ తన బాధ్యతలను నిర్వర్తించడంలో విఫలమైతుందని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. శనివారం ఆయన సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని బన్సీలాల్ పేట, మోండా, పద్మారావు నగర్ డివిజన్ లలో నిర్వహించిన గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు అని, అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. త్వరలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు కార్యక్రమం కొనసాగుతున్నదని చెప్పారు. వాస్తవానికి ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్ పై ఉన్నప్పటికీ దానిని విస్మరిస్తుందని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అవసరమైన మేరకు సిబ్బందిని నియమించుకొని ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించాల్సి ఉందని అన్నారు. ఎన్నికల కమిషన్ తన బాధ్యతలను పట్టించుకోని కారణంగా తమ బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తమ నాయకులు ఎంతో కష్టపడి కలెక్ట్ చేసిన ఓటరు నమోదు పత్రాలను అధికారుల వద్దకు తీసుకెళ్ళి ఇస్తే తీసుకోకుండా అనేక ఇబ్బందులు కల్పిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల కమిషన్ బాధ్యతా రాహిత్యం స్పష్టంగా కనిపిస్తుందని విమర్శించారు. ఓటరు నమోదు కార్యక్రమం కు సంబంధించి ఎక్కడ అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని అన్నారు. గత గ్రాడ్యుయేట్ ఎన్నికలలో ఓటు వేసిన వారు కూడా తిరిగి ఓటరుగా నమోదు చేసుకోవాలనడం విడ్డూరంగా ఉందన్నారు. ఇదే విషయాన్ని ఎన్నికల కమిషన్ అధికారులను ప్రశ్నిస్తే వారి వద్ద సమాధానం లేదని విమర్శించారు. సుమారు కోటి జనాభా కలిగి ఉన్న హైదరాబాద్ నగరంలో లక్షలాదిగా గ్రాడ్యుయేట్ లు ఉన్నప్పటికీ నామమాత్రంగా ఓటరుగా నవోదు ప్రక్రియ సాగుతుందని విచారం వ్యక్తం చేశారు. అర్హులైన గ్రాడ్యుయేట్ లు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు.

బన్సీలాల్ పేట డివిజన్..

గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు కార్యక్రమం లో భాగంగా బన్సీలాల్ పేట డివిజన్ లోని గాంధీ నగర్ కమిటీ హాల్ లో గ్రాడ్యుయేట్ లతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీమంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. అర్హులైన గ్రాడ్యుయేట్ లు అందరు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు గ్రాడ్యుయేట్ లు తమ ఓటరు నమోదు పత్రాలను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు అందజేశారు. అదేవిధంగా పలువురు గ్రాడ్యుయేట్ లకు ఓటరు నమోదు దరఖాస్తు పత్రాలను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అందజేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కుర్మ హేమలత, నాయకులు లక్ష్మీపతి, ప్రేమ్, అరుణ్ గౌడ్, కుమార్ యాదవ్, నాగభూషణం, వెంకట్ బాబు, అబ్బాస్, శాంతి కుమార్, జగదీష్, సీమా తదితరులు పాల్గొన్నారు.

మోండా డివిజన్..

మోండా డివిజన్ లోని బండి మెట్ లో ఏర్పాటు చేసిన గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు కార్యక్రమం లో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికీ వెళ్ళి అర్హులైన గ్రాడ్యుయేట్ లను గుర్తించి ఓటరుగా నమోదు చేయించాలనిపార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలువు గ్రాడ్యుయేట్ లు తమ ఓటరు నమోదు పత్రాలను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు అందజేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆకుల రూప, డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఆకుల హరికృష్ణ, నాయకులు తలసాని స్కైలాబ్ యాదవ్, గందే నాగులు, కొండాపురం మహేష్ యాదవ్, సత్యనారాయణ, కిషోర్, సంతోష్

తదితరులు పాల్గొన్నారు.

పద్మారావు నగర్..

పద్మారావు నగర్ లోని భోలక్ పూర్ లో గల పాటిదాన్ భవన్ లో నిర్వహించిన గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు కార్యక్రమం లో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. ముందుగా ఓటరు నమోదు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలు, బస్తీలు అనే తేడా లేకుండా ఇంటింటికీ వెళ్ళి అర్హులైన గ్రాడ్యుయేట్ లను ఓటర్లుగా నమోదు చేయించాలని కోరారు. గతంలో ఓటు వేసిన గ్రాడ్యుయేట్ లు కూడా తిరిగి ఓటరుగా నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా పలువురు గ్రాడ్యుయేట్ లు తమ ఓటరు నమోదు పత్రాలను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు అందజేశారు. కార్యక్రమంలో పద్మారావు నగర్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, మాజీ కార్పొరేటర్ ఏసూరి సావిత్రి బన్సీలాల్ పేట డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు ఏసూరి మహేష్, మహేందర్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, వెంకటరమణ, సుధాకర్ రెడ్డి, వినోద్, ముక్కా శ్రీనివాస్, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.హైద్రాబాద్ , ట్రైనెట్ న్యూస్, అక్టోబర్,31.ఎన్నికల కమిషన్ తన బాధ్యతలను నిర్వర్తించడంలో విఫలమైతుందని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. శనివారం ఆయన సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని బన్సీలాల్ పేట, మోండా, పద్మారావు నగర్ డివిజన్ లలో నిర్వహించిన గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు అని, అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. త్వరలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు కార్యక్రమం కొనసాగుతున్నదని చెప్పారు. వాస్తవానికి ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్ పై ఉన్నప్పటికీ దానిని విస్మరిస్తుందని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అవసరమైన మేరకు సిబ్బందిని నియమించుకొని ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించాల్సి ఉందని అన్నారు. ఎన్నికల కమిషన్ తన బాధ్యతలను పట్టించుకోని కారణంగా తమ బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తమ నాయకులు ఎంతో కష్టపడి కలెక్ట్ చేసిన ఓటరు నమోదు పత్రాలను అధికారుల వద్దకు తీసుకెళ్ళి ఇస్తే తీసుకోకుండా అనేక ఇబ్బందులు కల్పిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల కమిషన్ బాధ్యతా రాహిత్యం స్పష్టంగా కనిపిస్తుందని విమర్శించారు. ఓటరు నమోదు కార్యక్రమం కు సంబంధించి ఎక్కడ అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని అన్నారు. గత గ్రాడ్యుయేట్ ఎన్నికలలో ఓటు వేసిన వారు కూడా తిరిగి ఓటరుగా నమోదు చేసుకోవాలనడం విడ్డూరంగా ఉందన్నారు. ఇదే విషయాన్ని ఎన్నికల కమిషన్ అధికారులను ప్రశ్నిస్తే వారి వద్ద సమాధానం లేదని విమర్శించారు. సుమారు కోటి జనాభా కలిగి ఉన్న హైదరాబాద్ నగరంలో లక్షలాదిగా గ్రాడ్యుయేట్ లు ఉన్నప్పటికీ నామమాత్రంగా ఓటరుగా నమోదు ప్రక్రియ సాగుతుందని విచారం వ్యక్తం చేశారు. అర్హులైన గ్రాడ్యుయేట్ లు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు.

బన్సీలాల్ పేట డివిజన్..

గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు కార్యక్రమం లో భాగంగా బన్సీలాల్ పేట డివిజన్ లోని గాంధీ నగర్ కమిటీ హాల్ లో గ్రాడ్యుయేట్ లతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీమంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. అర్హులైన గ్రాడ్యుయేట్ లు అందరు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు గ్రాడ్యుయేట్ లు తమ ఓటరు నమోదు పత్రాలను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు అందజేశారు. అదేవిధంగా పలువురు గ్రాడ్యుయేట్ లకు ఓటరు నమోదు దరఖాస్తు పత్రాలను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అందజేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కుర్మ హేమలత, నాయకులు లక్ష్మీపతి, ప్రేమ్, అరుణ్ గౌడ్, కుమార్ యాదవ్, నాగభూషణం, వెంకట్ బాబు, అబ్బాస్, శాంతి కుమార్, జగదీష్, సీమా తదితరులు పాల్గొన్నారు.

మోండా డివిజన్..

మోండా డివిజన్ లోని బండి మెట్ లో ఏర్పాటు చేసిన గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు కార్యక్రమం లో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికీ వెళ్ళి అర్హులైన గ్రాడ్యుయేట్ లను గుర్తించి ఓటరుగా నమోదు చేయించాలనిపార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలువు గ్రాడ్యుయేట్ లు తమ ఓటరు నమోదు పత్రాలను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు అందజేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆకుల రూప, డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఆకుల హరికృష్ణ, నాయకులు తలసాని స్కైలాబ్ యాదవ్, గందే నాగులు, కొండాపురం మహేష్ యాదవ్, సత్యనారాయణ, కిషోర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

పద్మారావు నగర్..

పద్మారావు నగర్ లోని భోలక్ పూర్ లో గల పాటిదాన్ భవన్ లో నిర్వహించిన గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు కార్యక్రమం లో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. ముందుగా ఓటరు నమోదు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలు, బస్తీలు అనే తేడా లేకుండా ఇంటింటికీ వెళ్ళి అర్హులైన గ్రాడ్యుయేట్ లను ఓటర్లుగా నమోదు చేయించాలని కోరారు. గతంలో ఓటు వేసిన గ్రాడ్యుయేట్ లు కూడా తిరిగి ఓటరుగా నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా పలువురు గ్రాడ్యుయేట్ లు తమ ఓటరు నమోదు పత్రాలను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు అందజేశారు. కార్యక్రమంలో పద్మారావు నగర్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, మాజీ కార్పొరేటర్ ఏసూరి సావిత్రి బన్సీలాల్ పేట డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు ఏసూరి మహేష్, మహేందర్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, వెంకటరమణ, సుధాకర్ రెడ్డి, వినోద్, ముక్కా శ్రీనివాస్, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మలక్ పేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో జాయింట్ సీపీ తనిఖీ

- పలు రికార్డుల పరిశీలన.. పలు సూచనలు
- నగరంలో వాహనాల రాకపోకలు సజావుగా సాగేలా చూడాలి:
- 'ఆపరేషన్ రోప్' ను, డ్రంక్ అండ్ డ్రై వ్ తనిఖీలను మరింత కఠినతరం చేయాలి :
- నగర ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ డి. జోయల్ డేవిస్ (ఐపీఎస్) పోలీస్ అధికారులకు సూచన...

ట్రైనెట్ న్యూస్, హైదరాబాద్ అక్టోబర్ 31:

నగర ట్రాఫిక్ జాయింట్ కమి షనర్ డి. జోయల్ డేవిస్ వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం మలక్ పేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భం గా ఇన్స్ స్పెక్టర్ కె.ఆదిరెడ్డి పోలీ స్ ఉన్నతాధికారులతో కలిసి జాయింట్ కమిషనర్ కు పూల మొక్క అందజేసి స్వాగతం పలి కారు. అనంతరం డి.జోయల్ డేవిస్ (ఐపీఎస్) స్టేషన్‌లోని నామినల్ రోల్, ఆర్డర్ బుక్, డ్యూటీ చార్ట్, ఇ-కాప్స్, కో ర్టు సంబంధిత విషయాలు, డిడి కేసులు తదితర

రికార్డులను పరిశీలించారు. గత మరియు ప్రస్తుత సంవత్సరాలలో పరి ష్కరించబడిన కేసుల వివరాలను సమీ క్షించారు. నగరంలో వాహనాల రాకపోక లు సజావుగా సాగేలా చూడాలని, ము ఖ్యంగా వర్షాల సమయంలో రోడ్లపై నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టడం ద్వారా ట్రాఫిక్ జామ్ లను నివారించాలని సూచించారు. రో డ్లపై, ఫుట్ పాత్ పై ఉన్న ఆక్రమణలను తొలగించడానికి మరియు అనధికారిక పార్కింగ్ లను అరికట్టడానికి ఉద్దేశించిన 'ఆపరేషన్ రోప్' ను మరింత ఉధృతం చేయాలని స్పష్టం చేశారు. అలాగే, రాత్రి వేళల్లో రోడ్డు భద్రతఖీను పర్యవేక్షించి, డ్రం క్ అండ్ డ్రైవ్ తనిఖీలను కఠినతరం చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో అందుబా టులో ఉన్న అన్ని రికార్డులు, వాహనాల ను తనిఖీ చేశారు. ఈ తనిఖీ కార్యక్ర మంలో అదనపు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్-2) శ్రీరాములు, అసి స్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్-7) వి.చంద్రకుమార్, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అద్భుత పనితీరుతో దూసుకువెళ్తున్న 'మీ సేవా'

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 31:

తెలంగాణ ప్రజలకు డిజిటల్ ప్రభుత్వ సేవలను మరింత దగ్గర చేస్తూ మీ సేవా కేంద్రాల్లో సెప్టెంబర్-2026 నెలలో అద్భుతమైన పనితీరు నమోదైంది. వీటి ద్వారా మొత్తం 24,61,661 లావాదేవీలు విజయవంతంగా ప్రాసెస్ చేయబడ్డాయి. రాష్ట్రవ్యాప్తంగా గత ఒక్క నెలలో రూ. 585.05 కోట్ల మొత్తంతో లావాదేవీలు జరిగాయి. రాష్ట్రం మొత్తం మీద 5,276 యాక్టివ్ మీసేవ కేంద్రాల ద్వారా ప్రజలకు 393 విభిన్న రకాల సేవలు అందుబాటులో ఉండగా, కొత్తగా మరో 2 సేవలు జతచేయబడ్డాయి. ఇది పౌరులకు ప్రభుత్వ సేవలను మరింత సులభతరం చేసింది.

సుంకరి శేట్టయ్య కుటుంబాన్ని మరోసారి పరామర్శించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదాద్రి భువనగిరి, అక్టోబరు31/ట్రైనెట్ న్యూస్:

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం సీనియర్ నాయకుడు మాదాపూర్ గ్రామానికి చెందిన స్వర్గీయ సుంకరి శేట్టయ్య కుటుంబాన్ని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మరోసారి పరామర్శించారు. వీరి వెంట తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

డిజిటల్ పాలనతో ప్రభుత్వ సేవల్లో మరింత పారదర్శకత, సమర్థత

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 31:

ప్రభుత్వ పాలనలో డిజిటల్ సాంకేతికతను విస్తృతంగా వినియోగించుకుంటూ పరిపాలనా ప్రక్రియలను మరింత సరళీకృతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు. డిజిటల్ గవర్నెన్స్‌ను బలోపేతం చేయడం ద్వారా ప్రభుత్వ సేవల్లో పారదర్శకత, జవాబుదారీతనం, సమర్థత పెంపొందించవచ్చని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని ఎంసీఆర్ హెచ్ఆర్‌డీ ఇన్‌స్టిట్యూట్‌లో ఈరోజు నిర్వహించిన ఈ హెచ్ఆర్ఎంఎస్ (ఈ-హెచ్ఆర్ఎంఎస్), ఈ-శాఖ్జన్స్ (ఈ-శాఖ్జన్స్), వామిస్ (వామిస్) శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, ప్రభుత్వ శాఖల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. పరిపాలనా విధానాల్లో అనవసర జాప్యాన్ని తగ్గించి, ప్రభుత్వ ప్రక్రియలను వేగవంతం చేయడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించడంపై దృష్టి సారించాలని అన్నారు.డిజిటల్ వ్యవస్థల అమలు ద్వారా ప్రభుత్వ కార్యకలాపాల్లో పారదర్శకతను పెంచడం,

అధికారుల పనితీరులో జవాబుదారీతనాన్ని నిర్ధారించడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా, సమర్థవంతమైన సేవలను అందించే పౌర కేంద్రిత పరిపాలన దిశగా అధికారులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రభుత్వ కార్యదర్శులు, సీనియర్ పోలీసు అధికారులు, వివిధ ప్రభుత్వ శాఖల అధిపతులు (ఎచ్ఓడి) పాల్గొన్నారు. ఈ-హెచ్ఆర్ఎంఎస్, ఈ-శాఖ్జన్స్, వామిస్ వ్యవస్థల వినియోగంపై నిర్వహించిన శిక్షణ ద్వారా ప్రభుత్వ శాఖల్లో డిజిటల్ పరిపాలనను మరింత విస్తరించడంపై దృష్టి సారించారు.

బ్యాలెట్ ఎన్నికలకు సిద్ధం.. ప్రభుత్వాన్ని రద్దు చేసి రావాలి: బండి సంజయ్ సవాల్

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 31:

ఎస్ఐఆర్ (SIR) ప్రక్రియను వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆందోళనలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. దేశాన్ని విచ్ఛిన్నం చేయాలనుకునే శక్తులతో కలిసి కాంగ్రెస్ పార్టీ ధర్నాలు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. దొంగ ఓట్లు, మరణించిన వారి ఓట్లను తొలగిస్తుంటే కాంగ్రెస్‌కు ఎందుకు అభ్యంతరమని ప్రశ్నించారు. ఈవీఎంలపై ఆరోపణలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దమ్ముంటే రాష్ట్ర ప్రభుత్వాన్ని రద్దు చేసి బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలకు రావాలని సవాల్ విసిరారు. తెలంగాణలో బ్యాలెట్ ఎన్నికలకు బీజేపీ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన బండి సంజయ్.. ఎస్ఐఆర్ ప్రక్రియను ఎట్టి పరిస్థితుల్లోనూ ఆపేది లేదన్నారు. అర్హులందరికీ ఓటు హక్కు కల్పించి, అనర్హుల ఓట్లను తొలగించడమే ఈ

ప్రక్రియ ఉద్దేశమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధారాలు లేకుండా ఎన్నికల సంఘంపై ఆరోపణలు చేస్తోందని విమర్శించారు. దేశంలో త్వరలో ఎన్ఆర్సీని తీసుకొస్తామని, మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదిస్తామని, డీలిమిటేషన్ ప్రక్రియను కూడా అమలు చేస్తామని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని ఎవరూ ఏమీ చేయలేరని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నేతలు రాజకీయ ఆరోపణలు మానుకుని ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని హితవు పలికారు.

తండ్రిని కోల్పోయిన బిటెక్ విద్యార్థినికి మంత్రి కోమటిరెడ్డి ఆర్థిక సాయం

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్ అక్టోబర్ 31:

లితంద్రిని కోల్పోయి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న బీటెక్ విద్యార్థిని సాహితి చదువుకు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అండగా నిలిచారు. ఆమె కాలేజీ ఫీజు రూ.55 వేలు చెల్లించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు.కరీంనగర్ జిల్లా జమ్మికుంటకు చెందిన సాహితి ఇటీవల గుండెపోటుతో తండ్రిని కోల్పోయింది. కుటుంబ ఆర్థిక పరిస్థితి, ఆమె ఇంజినీరింగ్ చదువుకు ఎదురవుతున్న ఇబ్బందులను సీనియర్ జర్నలిస్ట్ సత్యనారాయణ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.దీనిపై వెంటనే స్పందించిన మంత్రి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా రూ.55 వేల కాలేజీ ఫీజును చెల్లించాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు ఆయన పీఏస్ నరేందర్ రెడ్డి శనివారం సచివాలయంలో విద్యార్థిని సాహితికి ఫీజు మొత్తాన్ని అందజేశారు.సాహితి భవిష్యత్తులో ఉన్నత చదువులు అభ్యసించేందుకు కూడా అండగా ఉంటానని మంత్రి హామీ ఇచ్చారు. బాగా చదువుకుని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఆర్థిక సాయం అందించడంతో పాటు భవిష్యత్తులోనూ అండగా ఉంటానని భరోసా ఇచ్చిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి సాహితి, ఆమె కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

కోర్ అర్బన్ లో నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలి -ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 31 :

కోర్ అర్బన్ ప్రాంతానికి సంబంధించి తాగునీటి సరఫరా పరిస్థితిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు శనివారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. కోర్ అర్బన్ ప్రాంతంలో గ్రీన్ ట్యాంకర్ల కార్యక్రమాన్ని నవంబర్ 1 నుంచి ప్రారంభించనున్నట్లు ఆయన వెల్లడించారు.అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడంతో పాటు, వాటి సుస్థిర నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. నిర్మాణ పనులు, ల్యాండ్‌స్కేపింగ్, శుభ్రత పనులు, ఇతర తాగునీటితో సంబంధం లేని అవసరాల కోసం అన్ని ప్రభుత్వ శాఖలు శుద్ధి చేసిన నీటిని వినియోగించాలని ఆయన ఆదేశించారు. మురుగునీటి శుద్ధి కేంద్రాల (ఎస్‌టీపీలు) ద్వారా సరఫరా చేస్తున్న శుద్ధి చేసిన నీటి నాణ్యతను నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా ఉందో లేదో అధికారులు క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని సూచించారు.శుద్ధి చేసిన నీటిని ఎంత పరిమాణంలో

రవాణా చేసి సరఫరా చేస్తున్నారో రోజువారీ వివరాలను సమర్పించాలని ఎవీజివిఎస్ మేనేజింగ్ డైరెక్టర్‌ను ఆదేశించారు.HMWSSB మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి తాగునీటి అవసరాల కోసం రూపొందించిన ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికను వివరించారు. మిషన్ భగీరథ కింద అదనంగా 40 వీ•ఆ నీటిని సరఫరా చేసే పథకాన్ని నవంబర్ 15వ తేదీ నాటికి పూర్తి చేయనున్నట్లు తెలిపారు. అలాగే, జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్లలో విలీనమైన అన్ని పట్టణ స్థానిక సంస్థలకు వచ్చే ఏడాది ఆగస్టు వరకు మిషన్ భగీరథ ద్వారా బల్క్ వాటర్ సరఫరా కొనసాగుతుందని ఆయన వెల్లడించారు.ప్రస్తుతం అమలులో ఉన్న తాగునీటి ట్యాంకర్ల సేవల తరహాలోనే, డిమాండ్ మేరకు గ్రీన్ ట్యాంకర్ల ద్వారా శుద్ధి చేసిన నీటిని కూడా వాటర్ బోర్డు సరఫరా చేయనుందని, వినియోగదారులు సులభంగా ఈ సేవలను పొందేందుకు ప్రత్యేక అప్లికేషన్ ద్వారా కూడా ఈ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకురానున్నారని తెలిపారు. నీటి పొదుపు చర్యల్లో భాగంగా, అవగాహన కార్యక్రమాలు మరియు నీటి సంరక్షణ చర్యల ద్వారా వ్యక్తులు, సంస్థలు, పరిశ్రమల స్థాయిలో నీటి వినియోగాన్ని 20 శాతం తగ్గించేందుకు చర్యలు చేపడుతున్నామని ఆయన వివరించారు. ఈ సమావేశంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్, పురపాలక శాఖ కార్యదర్శి సర్ఫరాజ్ అహ్మద్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

నవంబరు 3 , 4 తేదీల్లో ఈ లాటరీ ద్వారా ఇందిరమ్మ టవర్స్ ఇండ్ల కేటాయింపు యూట్యూబ్ లో ప్రత్యక్ష ప్రసారం హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ శ్రీ విపి గౌతం

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 31:

అల్పాదాయ వర్గాల కోసం ప్రభుత్వం నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ లో ఇండ్ల కోసం దరఖాస్తులు స్వీకరించి లబ్ధిదారుల ఎంపిక చేపట్టాల్సి ఉన్న నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన లాటరీ ప్రక్రియను నవంబర్ 3 వ తేదీన నిర్వహిస్తున్నట్లు హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ వి.పి.గౌతం తెలిపారు. అలాగే గతంలో 16 నియోజకవర్గాల్లో లాటరీ ద్వారా కేటాయించిన ఇండ్లలో వివిధ కారణాలతో కేటాయింపు రద్దు కావడంతో అందుబాటులోకి వచ్చిన ఇండ్లను కూడా లబ్ధిదారులకు కేటాయించనున్నామని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన మాప్ అప్ లాటరీ (ఎఓజు-ఇబ్లిజు శ్రీశ్రీఎఓ) ప్రక్రియను నవంబరు 4 వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రక్రియను పూర్తి పారదర్శకంగా ఆన్ లైన్ విధానంలో నిర్వహించనున్నామన్నారు. ఈ రెండిటిని ఇ-లాటరీ ద్వారా నిర్వహిస్తామని, ప్రజలందరూ ఆన్ లైన్ లో ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించవచ్చని తెలిపారు. ముషీరాబాద్, ఎల్.బి.నగర్, చంద్రాయణగుట్ట, గోషామహల్ నియోజకవర్గాల్లో ప్రతిపాదించిన ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ లో ఫ్లాట్ల కోసం ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించిన సంగతి తెలిసిందే. ఈ దరఖాస్తుల ప్రాథమిక పరిశీలన పూర్తి అయి లాటరీ ప్రక్రియ ద్వారా లబ్ధిదారుల ఎంపిక చేపట్టాల్సి ఉన్నది. ఈ ప్రక్రియను నవంబరు 3 వ తేదీన నిర్వహిస్తున్నట్లు వైస్ ఛైర్మన్ తెలిపారు. ఈ లాటరీ ప్రక్రియను హౌసింగ్ డిపార్ట్ మెంట్ కు చెందిన యూట్యూబ్ తోపాటు ఇతర సామాజిక మాధ్యమాల్లో ప్రత్యక్ష ప్రసారం చేస్తామని పేర్కొన్నారు.

4 వ తేదీన మాప్-అప్ లాటరీ

ఇందిరమ్మ ఇండ్ల పథకంలో పైలట్ ప్రాజెక్టు గా తొలి విడతగా అవుటర్ రింగ్ రోడ్ పరిధిలో ఉన్న ప్రతి నియోజకవర్గంలోనూ (కంటోన్మెంట్ మినహా) 480 ఇండ్ల నిర్మాణాలను చేపట్టిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా 16 నియోజకవర్గాల్లో వచ్చిన దరఖాస్తుల్లో అర్హులైన వారి జాబితాతో ఆయా నియోజకవర్గాల్లోనే లాటరీ నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేశారు. పలు ప్రాంతాల్లో టవర్స్ నిర్మాణ పనులు కూడా ప్రారంభమై పురోగతిలో ఉన్నాయి. అయితే క్షేత్ర స్థాయి పరిశీలనల్లో లాటరీలో ఎంపికైన వారిలో కొంత మంది ఆయా నియోజకవర్గాల్లో ప్రస్తుతం నివాసం ఉండకపోవడం, కొంత మంది తాము ప్రస్తుతం డబ్బులు చెల్లించలేమని పేర్కొనడం, ఇప్పటికే సొంత ఇల్లు ఉండటం మొదలైన కారణాలతో లాటరీలో ఇండ్లు వచ్చినప్పటికీ అనర్హులయ్యారు. ఇలా పలు కారణాలతో ఇండ్ల ఖాళీలు ఏర్పడి, కొత్తవారికి కోసం అందుబాటులోకి వచ్చాయి. ఈ ఇండ్లను ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారి జాబితా నుంచే అర్హులైన వారికి కేటాయించడానికి ఆన్ లైన్ ద్వారా నవంబరు 4 వ తేదీన ఈ -లాటరీ ప్రక్రియను నిర్వహిస్తున్నట్లు విపి గౌతం వివరించారు. చిరునామా ఆధారంగా సుమోటోగా నియోజకవర్గాల మార్పు

కాగా 16 నియోజకవర్గాల్లో కొంత మంది తాము ప్రస్తుతం నివసిస్తున్న నియోజకవర్గంలో కాకుండా, ఇతర నియోజకవర్గాల్లో ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారని, అటువంటి వారిపేర్లు గతంలో నిర్వహించిన లాటరీలో చేర్చలేదన్నారు. అయితే సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని, దరఖాస్తు దారులు సమర్పించిన చిరునామాల ఆధారంగా, గూగుల్ ద్వారా వారు ఏ నియోజకవర్గం పరిధిలోకి వస్తారన్న విషయాన్ని తెలుసుకున్నామని శ్రీ విపి గౌతం తెలిపారు. ఆ సమాచారం ఆధారంగా వారందరి పేర్లను, ఖాళీల భర్తీ కోసం నిర్వహించే లాటరీ లో సుమోటోగా చేర్చుతున్నామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇండ్లు లభించేలా చూడాలన్నది ప్రభుత్వ అభిమతమని, ఏ నియోజకవర్గంలోని వారికి ఆ నియోజకవర్గంలోనే సొంత ఇంటి వసతి కల్పించాలన్న లక్ష్యంలో భాగంగా దరఖాస్తు దారుల చిరునామాలకు జియోకోడ్స్ సేకరించి గూగుల్ మ్యాప్ లతో వారి చిరునామాలను అనుసంధానించుకుంటూ మ్యాపింగ్ చేశామన్నారు.

గతంలో దరఖాస్తుదారులు వివరాల నమోదులో పొరపాటు చేసినప్పటికీ, ప్రభుత్వ పరంగా దానికి పరిష్కారం కనుగొని అర్హులైన అందరికీ అవకాశం కల్పిస్తున్నామన్నారు. నియోజకవర్గ మార్పు కోసం దరఖాస్తుదారులు చేసుకున్న విజ్ఞప్తులను కూడా పరిష్కరించామని ఆయన వివరించారు.

పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు నైపుణ్య శిక్షణ

2047 నాటికి 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా భారత్, 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ ఎదగాలంటే 8 శాతం వృద్ధి అవసరం:

మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 31:

భారతదేశం 2047 నాటికి 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, తెలంగాణ రాష్ట్రం 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదిగి అభివృద్ధి చెందిన దేశంగా, రాష్ట్రంగా రూపాంతరం చెందాలంటే ఏటా 8 శాతం ఆర్థిక వృద్ధిని సాధించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ, గనులు మరియు భూగర్భ వనరుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. ఆర్థిక వృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణ, సుస్థిర అభివృద్ధికి సమ ప్రాధాన్యత నివ్వాలని ఆయన స్పష్టం చేశారు.

డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (డాక్టర్ ఎం.సి.ఆర్. హెచ్.ఆర్.డి.ఐ.) స్వర్ణోత్సవాల సందర్భంగా నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సు ఆర్థిక వృద్ధి, సుస్థిర అభివృద్ధి మరియు ప్రజా విధానాలు ముగింపు కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి ఆర్థికాభివృద్ధిలో మానవ వనరుల నైపుణ్యాభివృద్ధి కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి పేర్కొన్నారు. విద్యాసంస్థల నుంచి బయటకు వస్తున్న యువతకు ఉన్న నైపుణ్యాలకు, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలకు మధ్య అంతరం ఉందని, ఈ వ్యత్యాసాన్ని తొలగించాల్సిన అవసరం ఉందని అన్నారు.

విద్యాసంస్థలు తమకు అందుబాటులో ఉన్న కోర్సులు, శిక్షణకే పరిమితం కాకుండా పరిశ్రమలకు వాస్తవంగా అవసరమైన నైపుణ్యాలను యువతకు అందించాలని సూచించారు. ఇందుకోసం పరిశ్రమలు, విద్యాసంస్థల మధ్య సమన్వయం, భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థులకు ఉద్యోగావకాశాలు కల్పించే విధంగా ప్రాయోగిక పరిజ్ఞానం, సాంకేతిక నైపుణ్యాలతో కూడిన శిక్షణ

అందించాల్సిన అవసరాన్ని వివరించారు.

ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వం 65 పారిశ్రామిక శిక్షణా సంస్థలను (ఐటీఐలు) అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్లుగా ఆధునీకరిస్తున్న విషయాన్ని ప్రస్తావించారు. మరో 54 అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్ల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని, వచ్చే ఏడాది నాటికి మొత్తం 122 అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్లను అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. తద్వారా యువతకు పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన ఆధునిక సాంకేతిక శిక్షణ అందించి ఉపాధి అవకాశాలను మెరుగుపరచవచ్చని పేర్కొన్నారు.

అంతర్జాతీయఉపాధిఅవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు.ప్రపంచవ్యాప్తంగా నైపుణ్యం కలిగిన మానవవనరులకుపెరుగుతున్నడిమాండ్‌ను ప్రస్తావిస్తూ, ఇటీవల జపాన్, జర్మనీ దేశాల్లో పర్యటించిన సందర్భంగా అక్కడ ప్రతి సంవత్సరం లక్షలాది ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికీ, తగినంత మానవ వనరులు అందుబాటులో లేకపోవడం, వృద్ధాప్య జనాభా పెరుగుదల కారణంగా ఆ ఉద్యోగాలను భర్తీ చేయలేకపోతున్న పరిస్థితిని గమనించినట్లు మంత్రి తెలిపారు. ఈ పరిస్థితి భారతీయ యువతకు అంతర్జాతీయ స్థాయిలో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేందుకుగొప్ప అవకాశమని పేర్కొన్నారు. ఆయా దేశాల అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలు, సాంకేతికపరిజ్ఞానం,అర్హతలనుయువతసంపాదించుకో వాలని సూచించారు. భారతీయులు ఏ దేశానికి వెళ్లినా అక్కడి సమాజంతో సులభంగా కలిసిపోగలగడం, పరిస్థితులకు అనుగుణంగా మారగలగడం, కష్టపడి పనిచేసే స్వభావం కలిగి ఉండటం వారి ప్రత్యేకతలని పేర్కొన్నారు. ఈ లక్షణాలను సరైన నైపుణ్యాలతో జోడిస్తే అంతర్జాతీయ ఉద్యోగ విపణిలో మరింత మెరుగైన అవకాశాలను సాధించవచ్చని అన్నారు.

పెట్టుబడులను ఉపాధి కల్పనగా మలచాలని తెలుపుతూతెలంగాణలో పెట్టుబడులు, పారిశ్రామిక అభివృద్ధి అవకాశాలను ప్రస్తావిస్తూ, గత సంవత్సరం నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ ద్వారా రాష్ట్రానికి రూ.5.74 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు లభించినట్లు మంత్రి తెలిపారు. ఈ పెట్టుబడి అవకాశాలను పారిశ్రామిక విస్తరణ, ఆర్థిక కార్యకలాపాల పెంపు, యువతకు ఉపాధి కల్పనగా మలచడంలో నైపుణ్యం కలిగిన మానవ వనరులు కీలకమని పేర్కొన్నారు.

సుస్థిర ఆర్థిక వృద్ధి సాధనకు పెట్టుబడులతో పాటు మానవ వనరుల అభివృద్ధి, పరిశ్రమలు-విద్యాసంస్థల మధ్య సమన్వయం, మారుతున్న పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా నైపుణ్య శిక్షణ అందించడం అత్యంత అవసరమని మంత్రి ఉద్ఘాటించారు. ఈ ముగింపు కార్యక్రమంలో డాక్టర్ ఎం.సి.ఆర్. హెచ్.ఆర్.డి.ఐ. డైరెక్టర్ జనరల్ శాంతికుమారి, అదనపు డైరెక్టర్ జనరల్ అనిత రామచంద్రన్, ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి. మూర్తి, ఇతర ప్రముఖ విద్యావేత్తలు, పరిశోధకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

డాక్టర్ ఎం.సి.ఆర్. హెచ్.ఆర్.డి.ఐ. స్వర్ణోత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ రెండు రోజుల జాతీయ సదస్సులో దాదాపు 12 రాష్ట్రాలకు చెందిన సుమారు 200 మంది పరిశోధనా పత్రాల సమర్పకులు, విద్యావేత్తలు, విధాన నిపుణులు పాల్గొన్నారు. ఆర్థిక వృద్ధి, పర్యావరణ సుస్థిరత, ప్రజా విధానాలు, సమర్థవంతమైన పరిపాలన వంటి కీలక అంశాలపై జాతీయ స్థాయిలో చర్చలు, పరిశోధనా పత్రాల సమర్పణలు, అనుభవాల మార్పిడికి ఈ సదస్సు వేదికగా నిలిచింది.

సామాజిక భద్రతా పింఛన్లలో ఇన్‌స్టంట్ పెన్షన్..

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

హైదరాబాద్, త్రినేట్ న్యూస్, అక్టోబర్ 31:
సామాజిక భద్రతకు పెద్దపీట వేస్తూ తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. పింఛన్‌దారులైన భర్తలు మరణిస్తే వారి భార్యలకు తక్షణమే పింఛన్ మంజూరు చేసే ఇన్‌స్టంట్ పెన్షన్ సదుపాయాన్ని మరిన్ని కేటగిరీలకు విస్తరించింది. మంత్రి సీతక్క ఆదేశాల మేరకు దివ్యాంగులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, డయాలసిస్, హెచ్ఐవీ, ఫైలేరియా బాధితుల కుటుంబాలకు ఈ సదుపాయం కల్పించనున్నారు. ఇప్పటివరకు వృద్ధాప్య పింఛన్ పొందుతున్న భర్త మరణిస్తే భార్యకు మాత్రమే ఈ సదుపాయం ఉండగా, తాజాగా ఇతర సామాజిక భద్రతా పింఛన్లకు కూడా వర్తింపజేస్తూ ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. నిబంధనల ప్రకారం మరణించిన పింఛన్‌దారుడి భార్య వయస్సు 57 ఏళ్లలోపు ఉంటే వితంతు పింఛన్, 57 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ ఉంటే వృద్ధాప్య పింఛన్ మంజూరు చేస్తారు. అర్హులైన మహిళలు గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ కార్యదర్శికి, పట్టణ ప్రాంతాల్లో బిల్ కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకోవాలి. ఆధార్ కార్డు, బ్యాంకు పాస్‌బుక్, మరణించిన భర్త ఆధార్ కార్డు, మరణ ధ్రువీకరణ పత్రం సమర్పించాలి. అధికారులు పత్రాలను పరిశీలించి, చేయూత పోర్టల్‌లో వివరాలు నమోదు చేసిన అనంతరం పింఛన్ మంజూరు చేస్తారు. భర్తను కోల్పోయిన మహిళలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా తక్షణ ఆర్థిక భరోసా కల్పించడమే ఈ నిర్ణయం ప్రధాన ఉద్దేశమని ప్రభుత్వం పేర్కొంది.

ప్రాణాలకు తెగించి విద్యుత్ పునరుద్ధరణ పనులు..

సిబ్బందికి మంత్రి గొట్టిపాటి అభినందనలు

అమరావతి, త్రినేట్ న్యూస్, అక్టోబర్ 31:
అర్నబ్ తుపాను సృష్టించిన విధ్వంసంతో ఏర్పడిన విద్యుత్ అంతరాయాలను తొలగించేందుకు ప్రాణాలకు తెగించి పనిచేస్తున్న విద్యుత్ సిబ్బందిపై ఏపీ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రశంసలు కురిపించారు. వారి అంకితభావం, కార్యదీక్ష తనను ఎంతగానో కదిలించాయని ఎమోషనల్ ట్వీట్ చేశారు. పాలకొల్లు సెక్షన్ పరిధిలోని ఆగర్తిపాలెం విద్యుత్ సిబ్బంది 11 కేవీ విద్యుత్ లైన్ పునరుద్ధరణ కోసం చేస్తున్న కృషిని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. చుట్టూ జడివాన, మెడలోతు చేపల చెరువుల్లో సైతం ప్రాణాలను లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సేవలను కొనియాడారు. ఇది కేవలం విధి నిర్వహణ మాత్రమే కాదని, ప్రజల ఇళ్లలో వెలుగులు నింపేందుకు ప్రాణాలను సైతం పణంగా పెట్టే నిజమైన ప్రజాసేవ అని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో నిరంతరం శ్రమిస్తున్న ప్రతి విద్యుత్ కార్మికుడికి, అధికారుల బృందానికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని తెలిపారు. విద్యుత్ పునరుద్ధరణ పనులు పూర్తయ్యే వరకు ప్రజలు సంయమనం పాటించాలని, కష్టపడి పనిచేస్తున్న సిబ్బందికి సహకరించి అండగా నిలవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

ఓటుహక్కు పరిరక్షణ కోసం చలో ఢిల్లీని విజయవంతం

చేయాలి: మంత్రి పొంగులేటి

హైదరాబాద్, త్రినేట్ న్యూస్, అక్టోబర్ 31:
ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటుహక్కు కాపాడేందుకు నవంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నిర్వహించనున్న చలో ఢిల్లీ నిరసన ర్యాలీని విజయవంతం చేయాలని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. ఓటుహక్కు పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ గళమెత్తి ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటాలని కోరారు.
ఎస్ఐఆర్ ప్రక్రియ పేరుతో అర్హులైన కోట్లాది మంది ఓటర్ల పేర్లను తొలగించే ప్రయత్నం జరుగుతోందని, ఇది ప్రజల ఓటుహక్కుకు భంగం కలిగిస్తోందని మంత్రి ఆరోపించారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో దేశవ్యాప్త ఉద్యమం కొనసాగుతోందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఇండియా కూటమి ఆధ్వర్యంలో ఢిల్లీలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకునేందుకు ప్రజాస్వామ్యవాదులంతా ఐక్యంగా ఈ నిరసనలో పాల్గొని సంఘీభావం తెలపాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ శ్రేణులతో పాటు ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కోరారు.

బావుపేట వద్ద రోడ్డు ప్రమాదం.. క్షతగాత్రులకు మెరుగైన

వైద్యం అందించాలి: మంత్రి పొన్నం

ఢిల్లీ, త్రినేట్ న్యూస్, అక్టోబర్ 31:
జిల్లా కొత్తపల్లి మండలం బావుపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. ప్రమాదానికి సంబంధించిన వివరాలను అధికారులతో మాట్లాడి తెలుసుకున్నారు. సిరిసిల్ల ఆర్టీసీ డిపోకు చెందిన బస్సును కంటైనర్ లారీ ఢీకొట్టడంతో డ్రైవర్‌తో పాటు పలువురు ప్రయాణికులు గాయపడటం బాధాకరమని మంత్రి పేర్కొన్నారు. క్షతగాత్రులకు కరీంనగర్ ఆసుపత్రిలో మెరుగైన, నాణ్యమైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్, ఆర్టీసీ ఎండీ, పోలీస్ కమిషనర్‌ను ఆదేశించారు.
బాధితులఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. క్షతగాత్రులకు వైద్య సేవల విషయంలో నిర్లక్ష్యం వహించకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు.

దేశ ఐక్యతను కాపాడుతూ వికసిత్ భారత్ నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలి

సర్దార్ పటేల్ దూరదృష్టి, దృఢసంకల్పం స్ఫూర్తిదాయకం: లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా

న్యూఢిల్లీ, త్రినేట్ న్యూస్, అక్టోబర్ 31:
దేశ ఐక్యత, సమగ్రతను పరిరక్షిస్తూ అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణంలో యువత క్రియాశీల పాత్ర పోషించాలని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా పిలుపునిచ్చారు. భారత ఉక్కు మనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ జీవితం, ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకుని తమ ప్రతిభ, సృజనాత్మకత, సమష్టి కృషిని దేశ సేవకు అంకితం చేయాలని సూచించారు. పటేల్ జయంతి సందర్భంగా శనివారం సంవిధాన్ సదన్‌లోని సెంట్రల్ హాల్‌లో ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి జేపీ నడ్డా, పార్లమెంటరీ వ్యవహారాలు, మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి కిరెన్ రిజిజు, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్, ఎంపీలు నితిన్ నబీన్, సోనియా గాంధీ తదితరులు పాల్గొని పటేల్‌కు నివాళులర్పించారు. మాజీ పార్లమెంట్ సభ్యులు, లోక్‌సభ సెక్రటరీ జనరల్ ఉత్పల్‌కుమార్ సింగ్, రాజ్యసభ సెక్రటరీ జనరల్ పీసీ మోదీ, ఉభయ సభల సచివాలయాల ఉన్నతాధికారులు కూడా పుష్పాంజలి సమర్పించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలలు, కళాశాలల నుంచి హాజరైన విద్యార్థులతో ఓం బిర్లా మాట్లాడుతూ.. ఆధునిక భారత జాతీయ ఐక్యతకు రూపశిల్పిగా నిలిచిన పటేల్ జీవితం దృఢసంకల్పం, అసాధారణ కార్యనిర్వహణ సామర్థ్యం, దూరదృష్టి, నిర్ణయాత్మక నాయకత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు. స్వాతంత్ర్యానంతరం ఎన్నో ప్రతికూల పరిస్థితులు ఎదురైనా వందలాది సంస్థానాలను భారత యూనియన్‌లో విలీనం చేయడంలో ఆయన చారిత్రక పాత్ర పోషించారని గుర్తుచేశారు. నేడు దేశం ఐక్యంగా నిలవడానికి పటేల్ నాయకత్వం, దూరదృష్టి బలమైన పునాదులు వేశాయని అన్నారు. చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించడం, అవసరమైనప్పుడు కఠిన నిర్ణయాలు తీసుకోవడం, ఉమ్మడి జాతీయ లక్ష్యసాధనకు అందరినీ కలుపుకొని ముందుకు సాగడం ఆయన నాయకత్వ ప్రత్యేకతలని వివరించారు. విద్యార్థుల ఆలోచనా విధానం, ఆత్మవిశ్వాసం, నిర్ణయ సామర్థ్యం, ఆవిష్కరణల పట్ల ఆసక్తిని స్పీకర్ ప్రశంసించారు. దేశంలోని వివిధ ప్రాంతాల యువత వ్యక్తం చేస్తున్న భిన్నాభిప్రాయాలు, దృక్పథాలు భారత ప్రజాస్వామ్య బలానికి ప్రతీకలని చెప్పారు. సంస్కృతులు, భాషలు, రాజకీయ విధానాలు, అభిప్రాయాలు వేరైనా దేశ ఐక్యత, విశాల జాతీయ ప్రయోజనాల పట్ల నిబద్ధత అందరిలోనూ ఉమ్మడిగా ఉండాలని స్పష్టం చేశారు.
భారత జాతీయ ప్రస్థానంలో సంవిధాన్ సదన్‌కు విశిష్ట స్థానం ఉందని ఓం బిర్లా పేర్కొన్నారు. స్వాతంత్ర్య పోరాటం, రాజ్యాంగ రూపకల్పనకు సాక్షిగా నిలిచిన ఈ చారిత్రక ప్రాంగణం దేశ ఆర్థిక, సామాజిక అభివృద్ధికి సంబంధించిన అనేక కీలక చర్చలు, నిర్ణయాలకు వేదికైందని తెలిపారు. ఇక్కడ పొందిన స్ఫూర్తి, ఆలోచనలతో యువత వికసిత్ భారత్ లక్ష్యసాధనకు అర్థవంతమైన తోడ్పాటు అందిస్తుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.
మహనీయులు తమ త్యాగాలతో స్వాతంత్ర్యాన్ని సాధించి నవభారత నిర్మాణానికి పునాదులు వేశారని, దేశాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే బాధ్యత ఇప్పుడు యువతపై ఉందని అన్నారు. విజ్ఞానశాస్త్రం, సాంకేతిక పరిజ్ఞానం, విస్తృతమైన జ్ఞానం, వనరులు, ఆత్మవిశ్వాసం, ఆవిష్కరణ సామర్థ్యాలతో నేటి యువతకు వివిధ రంగాల్లో అపార అవకాశాలు ఉన్నాయని వివరించారు. తమ సృజనాత్మకత, ఆధ్యాత్మిక చింతన, శాస్త్రీయ దృక్పథం, సాంకేతిక నైపుణ్యాలను దేశ సేవకు వినియోగించాలని సూచించారు. ఏ రంగంలో పనిచేసినా జాతీయ ప్రయోజనాలకే అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.
పటేల్ దూరదృష్టి, కృషి, దృఢసంకల్పం, ఆత్మవిశ్వాసాన్ని యువత అలవరచుకోవాలని స్పీకర్ పిలుపునిచ్చారు. ఈ లక్షణాలతో భారత్ ప్రపంచానికి దిశానిర్దేశం చేసే శక్తిగా ఎదగడంతోపాటు అంతర్జాతీయ సవాళ్లకు పరిష్కారాలు అందించగలదని ఆశాభావం వ్యక్తం చేశారు.
అంతకుముందు 'ఎక్స్' వేదికగా పటేల్‌కు ఓం బిర్లా నివాళులర్పించారు. స్వాతంత్ర్య పోరాటంలోనూ, స్వతంత్ర భారత నిర్మాణంలోనూ ఆయన సేవలు అసమానమైనవని పేర్కొన్నారు. దేశ తొలి ఉపప్రధాని, హోంమంత్రిగా సంస్థానాల విలీనంలో నిర్ణయాత్మక పాత్ర పోషించి సమైక్య, శక్తిమంతమైన భారతదేశానికి పునాదులను బలోపేతం చేశారని కొనియాడారు. వైవిధ్యాన్ని బలంగా, జాతీయ ఐక్యతను గుర్తింపుగా కలిగిన స్వావలంబన దేశాన్ని పటేల్ ఆకాంక్షించారని తెలిపారు. జాతీయ ఐక్యతా దినోత్సవం దేశ సమైక్యత, సమగ్రత, భద్రతను కాపాడాల్సిన సమష్టి బాధ్యతను గుర్తుచేస్తుందని పేర్కొంటూ.. సామరస్యపూర్వక, బలమైన, అభివృద్ధి చెందిన భారత నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

42 ఏళ్ల విశిష్ట సేవలకు వీడ్కోలు

భారత వాయుసేన చీఫ్ ఏపీ సింగ్ పదవీ విరమణ

న్యూఢిల్లీ, త్రినేట్ న్యూస్, అక్టోబర్ 31:
దేశానికి 42 ఏళ్లపాటు విశిష్ట సేవలందించిన భారత వాయుసేన అధిపతి, ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ పీవీఎస్ఎం, ఏవీఎస్ఎం శనివారం పదవీ విరమణ చేశారు. నిష్ణాతుడైన యుద్ధ విమాన పైలట్‌గా, ప్రయోగాత్మక పరీక్షా పైలట్‌గా వాయుసేన కార్యాచరణ సామర్థ్యం, యుద్ధ సన్నద్ధత, ఆధునికీకరణకు ఆయన విశేష కృషి చేశారు.
వాయుసేన అధిపతిగా ఏపీ సింగ్ పదవీకాలం నిర్ణయాత్మక నాయకత్వానికి, నిరంతర కార్యాచరణ సన్నద్ధతకు ప్రతీకగా నిలిచిందని భారత వాయుసేన పేర్కొంది. ముఖ్యంగా 'ఆపరేషన్ సిందూర్' సమయంలో ఆయన నాయకత్వంలో వాయుసేన తన పోరాట సామర్థ్యం, కచ్చితత్వం, జాతీయ లక్ష్యాల సాధన పట్ల దృఢసంకల్పాన్ని ప్రదర్శించిందని తెలిపింది. విభిన్న కార్యాచరణ పరిస్థితుల్లో సమర్థంగా, నిర్ణయాత్మకంగా స్పందించే సామర్థ్యాన్ని ఆయన నాయకత్వం మరింత బలోపేతం చేసిందని వెల్లడించింది. కార్యాచరణ నాయకత్వంతోపాటు అన్ని స్థాయిల వాయుసేన సిబ్బందితో ఏపీ సింగ్ ఏర్పరచుకున్న ఆత్మీయ అనుబంధం ప్రత్యేక గుర్తింపును తెచ్చింది. వాయుసేనకు అసలైన బలం సిబ్బందేనన్న విశ్వాసంతో క్షేత్రస్థాయిలో వారితో తరచూ మమేకమయ్యారు. యువ అధికారులు, వాయుసేన సిబ్బంది, క్యాడెట్లతో సంభాషిస్తూ వృత్తి నైపుణ్యం, జవాబుదారీతనం, చొరవ, సేవ పట్ల గర్వభావం ప్రాధాన్యాన్ని వివరించేవారు. యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ భావితరాల వాయు యోధులు, నాయకులను తీర్చిదిద్దేందుకు కృషి చేశారు. సాంకేతికంగా బలోపేతమైన, భవిష్యత్ అవసరాలకు సిద్ధంగా ఉండే వాయుసేన నిర్మాణంపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. స్వదేశీకరణ, ఆవిష్కరణలు, అభివృద్ధి చెందుతున్న నూతన సాంకేతికతల అనుసంధానానికి ప్రాధాన్యమిచ్చారు. సమర్థమైన, విశ్వసనీయమైన, యుద్ధానికి సర్వసన్నద్ధమైన దళంగా వాయుసేనను తీర్చిదిద్దాలన్న సంకల్పానికి ఆయన దూరదృష్టి, మార్గదర్శకత్వం మరింత బలాన్ని చేకూర్చాయని వాయుసేన పేర్కొంది. పదవీ విరమణ సందర్భంగా ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్, ఆయన సతీమణి సరితా సింగ్‌కు భారత వాయుసేన శుభాకాంక్షలు తెలిపింది. ఆయన నాయకత్వం, కార్యాచరణలో దృఢసంకల్పం, సిబ్బందితోకొనసాగించిన అనుబంధం రాబోయే తరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని వెల్లడించింది.

స్వచ్ఛ ఢిల్లీకి సమష్టి కార్యాచరణ

క్షేత్రస్థాయి సిబ్బంది నుంచి ఉన్నతాధికారుల వరకు ఉమ్మడి చర్చలు

న్యూఢిల్లీ, త్రినేట్ న్యూస్, అక్టోబర్ 31:
దేశ రాజధానిని మరింత పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా, నివాసయోగ్యంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో భాగస్వామ్య కార్యశాల నిర్వహించారు. మంత్రిత్వ శాఖలోని రాజధాని అభివృద్ధి విభాగం, స్వచ్ఛ భారత్ మిషన్--అర్బన్ సంయుక్తంగా 'స్వచ్ఛ ఢిల్లీ కోసం ఉమ్మడి కార్యాచరణ ప్రణాళిక' అంశంపై ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశాయి. కార్యశాలలో రాజధాని అభివృద్ధి విభాగం కార్యదర్శి డి.థారా, న్యూఢిల్లీ మున్సిపల్ కౌన్సిల్ (ఎన్‌డీఎంసీ), ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ (ఎంసీడీ), ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ (డీడీఏ), మంత్రిత్వ శాఖఉన్నతాధికారులతోపాటు పారిశుధ్య ఇన్‌స్పెక్టర్లు, సూపర్‌వైజర్లు, స్థానిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. తొలిసారిగా ఉన్నతాధికారుల నుంచి క్షేత్రస్థాయి సిబ్బంది వరకు ఒకే వేదికపైకి వచ్చి పారిశుధ్య సమస్యలు, ఆచరణ సాధ్యమైన పరిష్కారాలపై చర్చించారు.
నిత్యం ప్రజలకు ప్రత్యక్షంగా సేవలందించే పారిశుధ్య సిబ్బంది తమ విధుల్లో ఎదురవుతున్న సమస్యలను వివరించారు. ఢిల్లీ పరిశుభ్రతకు ఆటంకంగా ఉన్న ప్రధాన సవాళ్లను గుర్తించేందుకు పాల్గొన్న వారితో ఆన్‌లైన్ డిజిటల్ పోల్ నిర్వహించారు. నిర్వహణలో లోపాలు, పౌరుల ప్రవర్తన, సేవలందించడంలో సమస్యలు, మెరుగుదలకు ఉన్న అవకాశాలపై క్షేత్రస్థాయి అభిప్రాయాలను సేకరించారు.
స్వచ్ఛ ఢిల్లీకి ఉమ్మడి ప్రణాళిక రూపొందించే లక్ష్యంతో పది కీలక ప్రశ్నల ఆధారంగా విస్తృత చర్చ నిర్వహించారు. భారీగా నిధులు, శ్రమ వెచ్చిస్తున్నప్పటికీ నగరంలో పరిశుభ్రత ఆశించిన స్థాయిలో కనిపించకపోవడానికి కారణాలను సమీక్షించారు. ఇంటింటి చెత్త సేకరణను మరింత సమర్థంగా, తరచుగా నిర్వహించడం ద్వారా బహిరంగ చెత్తబుట్టల అవసరాన్ని తగ్గించే మార్గాలపై చర్చించారు. పదేపదే చెత్త పేరుకుపోతున్న ప్రాంతాల్లో శాశ్వత పరిష్కారాలు, బహిరంగంగా చెత్త వేయడాన్ని అరికట్టడం, జలవనరుల్లోకి వ్యర్థాలు చేరకుండా నివారించడం వంటి అంశాలకు ప్రాధాన్యమిచ్చారు. ప్రజా మరుగుదొడ్లు రోజంతా పరిశుభ్రంగా, సురక్షితంగా, వినియోగానికి అనువుగా ఉండేలా చర్యలు తీసుకోవడం, పౌరుల ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మెరుగుపరచడంపైనా సమాలోచనలు జరిపారు. విజయవంతమైన విధానాలను పంచుకోవడంతోపాటు ప్రత్యేక చర్యలు అవసరమైన పరిస్థితులను ఫొటోలు, సంఘటనల ఆధారంగా సమీక్షించారు. ఈ సందర్భంగా డి.థారా మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో పారిశుధ్య సిబ్బంది అత్యంత కీలకమని పేర్కొన్నారు. వైద్యులు వ్యాధిని గుర్తించిన తర్వాత చికిత్స అందిస్తే, పారిశుధ్య సిబ్బంది పరిశుభ్రతను కాపాడటం ద్వారా వ్యాధులు రాకుండా ముందస్తుగానే సేవలందిస్తున్నారని అన్నారు. సమాజానికి ఆరోగ్యాన్ని అందించే వారి కృషి ప్రజల జీవన నాణ్యతను మెరుగుపరుస్తోందని ప్రశంసించారు. ఢిల్లీలో పరిశుభ్రత ప్రమాణాలను పెంచేందుకు నిరంతరం శ్రమిస్తున్న ఇన్‌స్పెక్టర్లు, సూపర్‌వైజర్లను అభినందించారు.
పట్టణ పారిశుధ్యానికి విశిష్ట సేవలందించిన ఇన్‌స్పెక్టర్లు, సూపర్‌వైజర్లను కార్యక్రమంలో సత్కరించారు. ప్రారంభంలో బ్రహ్మకుమారీస్‌కు చెందిన ఆధ్యాత్మిక వక్త బీకే హుస్సేన్ ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. ప్రజల అవసరాలకు ప్రాధాన్యమిస్తూ, స్పష్టమైన ఫలితాలు సాధించే ఆచరణాత్మక చర్యలను సమష్టిగా అమలు చేయాలన్న సంకల్పంతో కార్యశాల ముగిసింది.

రామాయణం పార్ట్ III సంపుటి ఆవిష్కరణ



హైదారాబాద్, చిక్కడపల్లి, ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 31:
శ్రీ త్యాగరాయ గానసభ లోని సంగీత నాట్య కళావేదిక పై త్యాగరాయ గానసభ సౌజన్యం తో జయంతి ప్రచురణల సంస్థ నిర్వహణలో జరుగుతున్న సాహితీ సప్తకం లో భాగంగా ఆర్ వి ఫౌండేషన్ చైర్మెన్ బి విజయ కుమార్ రచించిన రామాయణ .....పార్ట్ III సంపుటి ఆవిష్కరణ సభ జరిగింది ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర బి సి స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ మామిడి హారి కృష్ణ సంపుటిని ఆవిష్కరించి మాట్లాడారు రామాయణ కాలం నాటి పరిస్థితులను నేటి పరిస్థితులను సమన్వయం చేసుకుంటూ రామ రాజ్యంలో నైతిక విలువలు ధార్మిక భావన. లోతుగా అధ్యయనం చేసి విజయ కుమార్ రామాయణ మూడో భాగం అందించారని వివరించారు చాలా జాగ్రతగా వివాదాలకు తావు లేకుండా బ్యాలెన్స్ చేసుకుంటూ కథనం మేధో మధనం లా రాసారు అని అభినందించారు అధ్యాత్మిక వేత్త ఆచార్య కాకునూరి సూర్యనారాయణ మూర్తి మాట్లాడుతూ రాముడిని పూజించటం కంటే ఆయన ధర్మ మార్గం లో నడవటం మిన్న అని చెప్పారు విజయ కుమార్ తన రామాయణ కథ లో ఇదే సందేశం తెలిపారు అని చెప్పారు ప్రముఖ కవి స బ్బనీ లక్ష్మీ నారాయణ అధ్యక్షత వహించిన వేదిక పై ప్రముఖ బాల సాహిత్య రచయిత చొక్కాపూ రమణ సాత్యకి గౌస్ మొహియుద్దీన్ తదితరులు పాల్గొనగా సంస్థ ప్రచురణ కర్త కృష్ణ స్వాగతం పలికారు

ఎలెక్ట్రానిక్ రంగాన్ని దేశ అభివృద్ధికి భాగం చేసిన ఎ ఎస్ రావు

హైదారాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 31:
హైదరాబాద్ నగరం లో ఎలెక్ట్రానిక్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ను ప్రారంభించి దేశ అభివృద్ధిలో ఎలెక్ట్రానిక్ రంగాన్ని భాగం చేసిన ఎ ఎస్ రావు గా ఖ్యాతి గాంచిన అయ్యగారి సాంబశివ రావు సేవలు సదా స్మరణీయం అని ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె వి రమణ అన్నారు రవీంద్ర భారతి లోని పైడి జయరాజ్ థియేటర్ లో కిన్నెర ఆర్ట్స్ థియేటర్స్ డాక్టర్ ఏ ఎస్ రావు విజ్ఞాన వేదిక సంయుక్త నిర్వహణలో ప్రఖ్యాత ఎలెక్ట్రానిక్ ఇంజనీర్ పద్మ భూషణ్ లేదా గ్రహీత ఎ ఎస్ రావు వర్ధంతి సభ జరిగింది ముఖ్య అతిథిగా డాక్టర్ రమణ మాట్లాడుతూ నిరాడంబర జీవితం గడిపిన ఏ ఎస్ రావు దేశం గర్వించే శాస్త్ర వేత్త అన్నారు ఆయన జీవిత కథ డాక్యుమెంటరీ నీ ప్రతి విద్యా సంస్థ లో ప్రదర్శన చేస్తే విద్యార్థులు స్పూర్తి పొందుతారనీ అన్నారు వినయ కుమార్ మాంచి కార్యక్రమానికి సహకరించినందుకు ధన్య వాదాలు తెలిపారు వేదిక పై సుందరయ్య విజ్ఞాన కేంద్రం కార్యదర్శి

వినయ కుమార్ మిథనీ సి యం డి డాక్టర్ యెస్ వి నారాయణ మూర్తి విజ్ఞాన వేదిక అధ్యక్షుడు యాదగిరి కార్యదర్శి పి బి చారి సినీ నటుడు సుబ్బరాయ శర్మ తదితరులు పాల్గొనగా కిన్నెర రఘురాం స్వాగతం పలికారు తొలుత ఏ ఎస్ రావు జీవిత చరిత్ర ఆధారంగా తీసిన డాక్యుమెంటరీ ప్రదర్శించారు

తిమ్మాపూర్‌లో ఘనంగా పోచమ్మ తల్లి విగ్రహాప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

యాదాద్రి భువనగిరి, అక్టోబరు31/ట్రైనెట్ న్యూస్:
యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం తిమ్మాపూర్ గ్రామంలో నిర్వహించిన పోచమ్మ తల్లి విగ్రహాప్రతిష్ట కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. అనంతరం గ్రామస్తులు, భక్తులతో కలిసి ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలో భక్తి భావం వెల్లివిరిసింది.

వేదాలు భారతీయ సంస్కృతికి ప్రాణం: గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా

యాదగిరిగుట్టలో 26వ తెలంగాణ వేద విద్వన్మహాసభల్లో గవర్నర్ సందేశం

-వేద పరిరక్షణలో గురు-శిష్య పరంపర సేవలు అమూల్యం
-వేద విద్యార్థులు, పండితులకు గవర్నర్ అభినందనలు

యాదాద్రి భువనగిరి, అక్టోబరు31/ట్రైనెట్ న్యూస్:
వేద జ్ఞానమే భారతీయ నాగరికత, సంస్కృతులకు మూలాధారమని, వేదాలు కేవలం ఆధ్యాత్మిక చింతనకే పరిమితం కాకుండా ప్రకృతి పరిరక్షణ, మానవ జీవనం, నైతిక విలువలు, సామాజిక సామరస్యానికి మార్గదర్శకాలని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అన్నారు.యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, తిరుమల తిరుపతి దేవస్థానం సౌజన్యంతో నిర్వహించిన 26వ తెలంగాణ వేద విద్వన్మహాసభల్లో శనివారం గవర్నర్ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, తరతరాలుగా వేదాలను పరిరక్షిస్తూ వస్తున్న గురు–శిష్య పరంపర భారతీయ సంస్కృతిలో అత్యంత విశిష్టమైనదని కొనియాడారు. ఆచార్యులు తమ నిరంతర సాధన, అంకితభావంతో వేదాల శుద్ధ ఉచ్చారణ, స్వర, పాఠ సంప్రదాయాలను పరిరక్షిస్తూ వస్తున్నారని పేర్కొన్నారు. ఈ మహాసభల్లో భాగంగా నిర్వహిస్తున్న వేద పరీక్షల్లో పాల్గొంటున్న 500 మందికి పైగా విద్యార్థులకు గవర్నర్ శుభాకాంక్షలు తెలిపారు. వారి కృషి, క్రమశిక్షణ భారతీయ సాంస్కృతిక వారసత్వం ఉజ్వల భవిష్యత్తుకు నిదర్శనమని అన్నారు. జయపత్రాలు అందుకున్న 10 మంది వేద విద్వాంసులను ప్రత్యేకంగా అభినందించారు. యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రం వేద అధ్యయనం, ఆధ్యాత్మిక సాధన, సాంస్కృతిక చైతన్యానికి ప్రముఖ కేంద్రంగా ఎదిగేందుకు అపార అవకాశాలు

ఉన్నాయని గవర్నర్ పేర్కొన్నారు. ప్రాచీన భారతీయ జ్ఞాన సంపదకు, ఆధునిక విజ్ఞానానికి మధ్య సార్థకమైన అనుసంధానం అవసరమని అన్నారు. వేద విద్యా సంస్థలు, విద్వత్ సభలు, గురుకులాలకు మరింత ప్రోత్సాహం అందించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ గవర్నర్ శివప్రతాప్ శుక్లా ఈ వేద పాఠశాలకు రావడం వేద విద్యార్థులకు ఒక నిదర్శనం అని విద్యార్థులందరూ గవర్నర్ ను నిదర్శనంగా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. సుదీర్ఘంగా చాలా సంవత్సరాలు మన వేద సంస్కృతిని అహర్నిశలు ప్రతి సందర్భం, ప్రతి సమయంలో ముందుకు తీసుకెళ్తూ గత 20 సంవత్సరాల నుంచి వేదాన్ని గురించి, వేదానికి ఉన్న మహాత్యం గురించి, వేదం చదువుకోవాలనే ఒక పెద్ద సంకల్పంతో ముందుకు నడిపిస్తున్న ప్రముఖులు సాయినాథ్ శర్మ ఆశీస్సులు అందరికీ ఉండాలన్నారు. వేద విద్వన్మహా సభలు నిర్వహిస్తున్న తరుణంలో వేద సభలకు సంబంధించిన పరీక్షలు వ్రాస్తున విద్యార్థుల సంఖ్య మెరుగుపర్చాలన్నారు. ఈ వేద విద్యను పెంపొందించడానికి మన పిల్లల్లో ఒకళ్ళని వేద విద్యను నేర్చుకోవాలని వారిని ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు కూడా హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. చాలామంది వేద విద్యకు సంబంధించిన విద్యార్థులతో పెద్ద ఎత్తున ముందుకు తీసుకెళ్లాలని, ఈ ప్రాంగణంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడానికి తాను ప్రోత్సహం చేస్తానని తెలిపారు. ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ వేదాన్ని పఠిస్తూ తెలంగాణ సాంప్రదాయంతో భారతదేశ సంస్కృతికి మూలం వేద విద్య అని అన్నారు.వేద విద్య జ్ఞానాన్ని పెంపొందిస్తూ శక్తి ఏకాగ్రత పెంపొందిస్తుందన్నారు. ఋగ్వేదం, సామవేదం,వివిధ వేదాలలో పరీక్షలో ప్రతిభ కనబరచిన వేద విద్యార్థులకు గవర్నర్ శాలువ, మెమెంటో లతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐ.టి మంత్రి డి. శ్రీధర్ బాబు, ప్రభుత్వ చీఫ్ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, జనార్ధనా సరస్వతి స్వామి సంస్కృతి ట్రస్ట్ చైర్మన్ సాయినాథ్ శర్మ, గవర్నర్ స్పెషల్ సిఎస్ దాన కిషోర్, ధార్మిక సలహాదారు ఆర్. గోవింద్ హరి, దేవాదాయ శాఖ కమిషనర్ ఎం. హనుమంతరావు, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అక్షాంష్ యాదవ్,దేవస్థానం కార్యనిర్వహణాధికారి ,జె. భవానీ శంకర్, పూజ్య ఆచార్యులు, వేద పండితులు, భక్తులు పాల్గొన్నారు.

నవంబర్ 8న శ్రీవారి ఆలయంలో దీపావళి ఆస్థానం

తిరుమల, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 31:
తిరుమల శ్రీవారి ఆలయంలో దీపావళి పండుగ సందర్భంగా నవంబర్ 8వ తేదీన దీపావళి ఆస్థానాన్ని టీటీడీ శాస్త్రోక్తంగా నిర్వహించనుంది. దీపావళి నాడు ఉదయం 7 నుండి 9 గంటల వరకు బంగారు వాకిలి ముందు గల ఘంటా మండపంలో దీపావళి ఆస్థానం జరుగుతుంది.
ఆస్థానంలోభాగంగాశ్రీమలయప్పస్వామి దేవేరులతో కలిసి ఘంటా మండపంలో ఏర్పాటుచేసిన సర్వభూపాల వాహనంలో గరుడాళ్వార్‌కు అభిముఖంగా వేంచేపు చేస్తారు. సేనాధిపతి అయిన శ్రీ విష్వక్సేనులవారిని కూడా స్వామివారి ఎడమ పక్కన మరొక పీఠంపై దక్షిణ అభిముఖంగా వేంచేపు చేస్తారు. ఆ తరువాత స్వామివారికి ప్రత్యేక

పూజ, హారతి, ప్రసాద నివేదనలను అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. దీంతో దీపావళి ఆస్థానం పూర్తవుతుంది.
కాగా సాయంత్రం 5 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు సహస్ర దీపాలంకరణ సేవలో పాల్గొని, ఆలయ నాలుగు మాడ వీధులలో విహరించి భక్తులను కటాక్షించనున్నారు.ఆర్జిత సేవలు రద్దుదీపావళి ఆస్థానం కారణంగా నవంబర్ 8న కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం సేవలను టీటీడీ రద్దు చేసింది. తోమాల, అర్చన సేవలను ఏకాంతంగా నిర్వహిస్తారు.

బంగాళాఖాత భద్రతకు బిమ్స్‌టెక్ తొలి సముద్ర విన్యాసాలు

ఏడు సభ్యదేశాల సమన్వయం.. నవంబర్ 3 వరకు నిర్వహణ

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 31:
బంగాళాఖాతంలో సముద్ర భద్రత, ప్రాంతీయ స్థిరత్వం, సహకారాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో తొలి బిమ్స్‌టెక్ సముద్ర భద్రతా విన్యాసాలు జరుగుతున్నాయి. అక్టోబర్ 30న ప్రారంభమైన ఈ విన్యాసాలు నవంబర్ 3 వరకు కొనసాగనున్నాయి. బంగ్లాదేశ్, భూటాన్, భారత్, మయన్మార్, నేపాల్, శ్రీలంక, థాయ్‌లాండ్ దేశాలను భాగస్వామ్యం చేస్తున్న ఈ కార్యక్రమం.. సభ్యదేశాల మధ్య సముద్ర సహకారాన్ని ముందుకు తీసుకెళ్లడంలో కీలక మైలురాయిగా నిలుస్తోంది.
‘సమృద్ధి, సవాళ్లను తట్టుకునే సామర్థ్యం, బహిరంగత కలిగిన బిమ్స్‌టెక్’ ఇతివృత్తంతో జరిగిన ఆరో బిమ్స్‌టెక్ శిఖరాగ్ర సదస్సు నిర్ణయాలకు అనుగుణంగా ఈ విన్యాసాలను నిర్వహిస్తున్నారు. ఉమ్మడి లక్ష్యాలను కార్యాచరణగా మార్చేందుకు, పరస్పర సముద్ర ప్రయోజనాలున్న రంగాల్లో సహకారాన్ని విస్తరించేందుకు ఇవి ఆచరణాత్మక వేదికగా ఉపయోగపడనున్నాయి. సభ్యదేశాల మధ్య కార్యాచరణ సంబంధాలను మెరుగుపరుస్తూ ప్రాంతీయ భద్రతా వ్యవస్థలను పటిష్ఠం చేయడం ప్రధాన ఉద్దేశంగా ఉంది.
దక్షిణాసియా, ఆగ్నేయాసియాలను అనుసంధానించే బంగాళాఖాతం వాణిజ్యం, రవాణా అనుసంధానం, ఇంధన భద్రత, ఆర్థిక వృద్ధికి అత్యంత కీలకమైన సముద్ర ప్రాంతం. ఈ నేపథ్యంలో సభ్యదేశాలు

కలిసి పనిచేసే సామర్థ్యాన్ని పెంచడం, సముద్ర ప్రాంతాల్లో పరిస్థితులపై అవగాహనను మెరుగుపరచడం, సమన్వయ వ్యవస్థలను బలోపేతం చేయడం, ఉత్తమ విధానాలను పరస్పరం పంచుకోవడం ఈ విన్యాసాల లక్ష్యాలు.
అండమాన్ నికోబార్ దీవుల వ్యూహాత్మక ప్రాధాన్యాన్ని కూడా ఈ కార్యక్రమం చాటుతోంది. భారత తొలి సమీకృత త్రివిధ దళాల కమాండ్ అయిన అండమాన్ నికోబార్ కమాండ్ బంగాళాఖాత సముద్ర భద్రతలో కీలక పాత్ర పోషిస్తోంది. ప్రధాన సముద్ర రవాణా మార్గాలకు సమీపంలో ఉండటంతోపాటు సముద్ర నిఘా, మానవతా సహాయం, విపత్తు సహాయక చర్యలు, గాలింపు--రక్షణ కార్యకలాపాలు, ప్రాంతీయ సహకారంలో ఈ కమాండ్‌కు ఉన్న సామర్థ్యాలు ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకున్నాయి.
‘ఉమ్మడి సముద్రాలు.. ఉమ్మడి భద్రత.. ఉమ్మడి సమృద్ధి’ స్ఫూర్తితో జరుగుతున్న ఈ తొలి విన్యాసాలు శాంతి, స్థిరత్వం, సుస్థిర అభివృద్ధి కోసం బిమ్స్‌టెక్ దేశాల సంఘీభావాన్ని ప్రతిబింబిస్తున్నాయి. సురక్షితమైన, బహిరంగమైన, అందరికీ భాగస్వామ్యం కలిగిన సముద్ర వాతావరణానికి సభ్యదేశాలు తమ నిబద్ధతను పునరుద్ఘాటిస్తున్నాయి.

Edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA.
www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136